02-06Pg1exHMNWJQEBPRCKLT.qxd:02-06Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 8:06 AM Page 1

JEE-ADVANCED 2026
ఓపెన్ కేటగిరీ టాప్ 20లో 7
నారాయణ సాధించిన ర్యాంకులు
అంటే టాప్ 20లో 35% ఫలితాలు
నారాయణవే

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

JEE ADV - 2026
ఓపెన్ కేటగిరీ టాప్ 25లో నారాయణ సాధించిన ర్యాంకులు 10
అంటే టాప్ 25లో 40% ఫలితాలు నారాయణవే
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-6-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 122 పేజీలు: 8+8 వెల: 6.50

47 YEARS OF EXCELLENCE

SRAMAYEVA JAYATHE

NARAYANA®
EDUCATIONAL INSTITUTIONS

JEE ADV. 2026

అన్ని కేటగిరీలలో ఆలిండియా 100 లోపు నారాయణ సాధించిన ర్యాంకులు

1 S R V S S LAKSHMI Roll: 265013007 Prep

2 T SAI VINEEL Roll: 266138122

2 RAGULA ABHINAV SAI Roll: 266131013 Prep

4 VELDURTHI HARSHITH Roll: 266053091

4 PALDE MANJUNATH Roll: 266179005 Prep

4 DAPPU THANVI SRI. Roll: 266145575 Prep

5 KUCHI SANDEEP Roll: 266121063

6 B JAYAKRISHNA SRINIVAS Roll No: 261033130 nPrep

6 ISHAN GUPTA Roll: 262059043

6 B NAVEEN NAICK Roll: 266053362 Prep

6 KALLURI JOSHIKA Roll: 266052008

7 PREETAM MAILARE Roll: 261062456

7 G VENKATA SATHWIK Roll: 266060020 Prep

7 MARKAPUDI ANVESH Roll: 266011001 Prep

9 GUNDEBOINA YOGI Roll: 266131058 Prep

9 NAGAKETHANA REDDY.T Roll: 266131060

10 GUGULOTH VEERANNA Roll: 266137207 Prep

AIR 11, AIR 11, AIR 12, AIR 13, AIR 13, AIR 14, AIR 14, AIR 14, AIR 15, AIR 16, AIR 17, AIR 17, AIR 18, AIR 19, AIR 20, AIR 20, AIR 20, AIR 22, AIR 22, AIR 23, AIR 24, AIR 25, AIR 25, AIR 25, AIR 26, AIR 26, AIR 27, AIR 27, AIR 29, AIR 29, AIR 29, AIR 30, AIR 32, AIR 32, AIR 32, AIR 34, AIR 35, AIR 35, AIR 35, AIR 35, AIR 36, AIR 37, AIR 37, AIR 39, AIR 40, AIR 41, AIR 42, AIR 42, AIR 44, AIR 44, AIR 45, AIR 45, AIR 47, AIR 47, AIR 48, AIR 48, AIR 48, AIR 48, AIR 49, AIR 51, AIR 51, AIR 52, AIR 53, AIR 54, AIR 56, AIR 56, AIR 56, AIR 57, AIR 57, AIR 58, AIR 58, AIR 59, AIR 59, AIR 59, AIR 60, AIR 61, AIR 62, AIR 62, AIR 63, AIR 63, AIR 63, AIR 64, AIR 66, AIR 67, AIR 67, AIR 68, AIR 69, AIR 69, AIR 70, AIR 71, AIR 71, AIR 71, AIR 72, AIR 73, AIR 73, AIR 73, AIR 74, AIR 75, AIR 77, AIR 78, AIR 79, AIR 80, AIR 81, AIR 82, AIR 82, AIR 83, AIR 84, AIR 85, AIR 86, AIR 86, AIR 87, AIR 88, AIR 88, AIR 89, AIR 89, AIR 90, AIR 91, AIR 92, AIR 93, AIR 94, AIR 94, AIR 95, AIR 95, AIR 96, AIR 98, AIR 98, AIR 99, AIR 99, AIR 100

And Many More....

IIT-JEE LONG TERM CLASSES COMMENCE : 10-06-2026
ADMISSIONS OPEN FOR INTER 2026-28

అన్ని కేటగిరీలలో ఆల్ ఇండియా టాప్ 10 ర్యాంకులు	అన్ని కేటగిరీలలో ఆల్ ఇండియా టాప్ 50 ర్యాంకులు	అన్ని కేటగిరీలలో ఆల్ ఇండియా టాప్ 100 ర్యాంకులు	TOTAL SELECTIONS
8	71	149	4501

#YourDreamsAreOurDreams

Toll Free: 1800 102 3344 | www.narayanagroup.com

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

As per the information received at the time of publication

2-6Pg3exHMNWJQEG.qxd:2-6Pg3exHMNWJQEG.qxd 1/1/02 8:14 AM Page 1

మాటల్లో
గత వారం పైనల్లో పైసలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-6-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 122 పేజీలు: 8+8 వెల: 6.50

పరస్పర దాడులతో వేడెక్కిన పశ్చిమాసియా

ప్రముఖ గాయని సుమన్ కల్యాణ్‌పూర్ కన్నుమూత

5లో

విశాఖ రైల్వే జోన్ ఆరంభం

సోమవారం ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ వద్ద ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రం మంత్రి రామ్మోహన్ నాయుడు, తదితరులు

12 యేళ్ల సుదీర్ఘ పోరాటానికి ఫలితం

ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌లో ఘనంగా దక్షిణ కోస్తా రైల్వేజోన్ ప్రారంభోత్సవం

భావోద్వేగానికి గురైన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

కేక్ కట్ చేసి కేంద్రమంత్రిని సత్కరించిన ఎమ్మెల్యే గౌతు శిరీష

ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), జూన్ 1 ప్రభాతవార్త: విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. సోమవారం ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌లో అత్యంత వైభవంగా నిర్వహించిన రైల్వేజోన్ ప్రారంభోత్సవ అధికారిక కార్యక్రమంలో కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు అత్యంత భావోద్వేగంతో మాట్లాడుతూ విశాఖ రైల్వే జోన్ సాధన కోసం గత 12 సంవత్సరాలుగా తాను సాగించిన సుదీర్ఘ పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. గతంలో పార్లమెంట్‌లో ఈ అంశంపై అనేకసార్లు గళమెత్తానని, ఇదే ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌లో ప్రజాప్రతినిధిగా దీక్షలు కూడా చేపట్టానని పేర్కొన్నారు. 'అనాడు ఒక సామాన్య ప్రజాప్రతినిధిగా ప్రజల పక్షాన నిలబడి పోరాడాను. ఈరోజు కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తరుణంలోనే ఆ కల సాకారం కావడం, నా చేతుల మీదుగానే ఈ జోన్ ప్రారంభం కావడం నా జీవితంలో ఎప్పటికీ మరువలేని మహత్తర ఘట్టం' అని హర్షం వ్యక్తం చేశారు. సోమవారం నుండి విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ అధికారిక పరిపాలన ప్రారంభమైందని కేంద్ర మంత్రి వెల్లడించారు. నూతన జోన్ ఏర్పాటుతో ఈ ప్రాంత రైల్వే సమస్యలకు స్థానికంగానే త్వరితగతిన పరిష్కారాలు లభిస్తాయని, పరిపాలన మరింత సులభతరం అవుతుందని చెప్పారు. గతంలో స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు కూడా ఉత్తరాంధ్రకు రైల్వేజోన్ సాధించడమే లక్ష్యంగా విశేష కృషి చేశారని, వారి ఆశయాలను ఈరోజు నెరవేర్చగలిగామని సగర్వంగా ప్రకటించారు. దాదాపు పుష్కర కాలంగా ఈ పవిత్ర ఆకాంక్షను భుజాలపై మోస్తూ, చివరకు అనుకున్నది సాధించామని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా రూ.3,300 కోట్ల భారీ వ్యయంతో 50కి పైగా రైల్వే ఓవర్ బ్రిడ్జిలు మంజూరయ్యాయని వివరించారు. ఇందులో ఇచ్ఛాపురం ప్రాంతానికి కూడా ఒక కీలకమైన ఆర్‌ఓబీ మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇచ్ఛాపురం పట్టణ ప్రజలను దశాబ్దాలుగా వేధిస్తున్న వంతెన సమస్యకు ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలోనే పూర్తిస్థాయి ముగింపు పలుకుతామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. పట్టణ ప్రగతికి, ప్రజల రవాణా సౌకర్యాలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా శాశ్వత పరిష్కారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అలాగే, నూతనంగాసాధించిన పూరి- అమ్మ >>4

సోమవారం చామవరం గ్రామ ప్రజావేదిక సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం చంద్రబాబు

ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా 'సంజీవని'

రీజియన్లుగా విభజించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం

విధ్వంసమే గొడ్డలి పార్టీ విధానం

తుని పర్యటనలో సిఎం చంద్రబాబు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో/తుని,జూన్1, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విధ్వంసమే గొడ్డలిపార్టీ విధానమని, రాష్ట్రంలో అధికారం కోల్పోయిన కడుపుమంట తోటే వైసిపి కుట్రలకు పాల్పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కాకినాడ జిల్లా తుని మండలం చామవరం గ్రామంలో ఏర్పాటు చేసిన పేదల సేవలో ప్రజావేదిక, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలలో విద్వేషాలు రెచ్చగొట్టి విభేదాలు సృష్టించేందుకు వైసిపి నేతలు ప్రయత్నిస్తున్నారన్నారు. వాటిని ప్రజలు గమనించి ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలన్నారు. ఈసందర్భంగా చంద్రబాబు నాయుడు కొన్ని సంఘటనలపై సుదీర్ఘంగా ప్రస్తావించారు. రాయలసీమ కడపకు చెందిన ఓ పాస్టర్ ఏజెన్సీ ప్రాంతమైన పాడేరుకు వెళ్లి అతనిపై అతనే దాడి చేయించుకుని మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర చేయగా పోలీసులు, ప్రభుత్వం ఆ కుట్రను భగ్నం చేశారన్నారు. గొడ్డలి పార్టీ గత ఎన్నికలలో కోడి కత్తి, గులకరాయి వంటి కుట్రలతో ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నించిందన్నారు. నంద్యాలలో వైయస్ విగ్రహాన్ని వైసీపీ కార్యకర్తలే ధ్వంసంచేసి ఆ నెపాన్ని టిడిపిపై నెట్టే ప్రయత్నం చేస్తే ప్రభుత్వం 20 నిమిషాల్లో కుట్రని భగ్నం చేసి దోషులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మెగా డీఎస్సీ హామీని నెరవేర్చే క్రమంలో వైసిపి అడ్డంకులు సృష్టించేందుకు 241 కేసులు వేసింద >>4

విశాఖలో ఎయిర్‌ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు చేయండి

సోమవారం ముంబయిలో ఎయిర్ ట్రంక్ సిఇఒ రాబిన్ ఖుదాతో భేటీ అయిన మంత్రి నారా లోకేష్

సంస్థ సిఇఒ రాబిన్ ఖుదాతో మంత్రి లోకేష్ భేటీ

కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు ఎపికే ఎక్కువ: మంత్రి

విజయవాడ,జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి: ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో డేటా సెంటర్లను నిర్వహిస్తున్న ప్రఖ్యాత హైపర్ స్కేల్ డేటా సంస్థ ఎయిర్ ట్రంక్ సీఈవో రాబిన్ ఖుదాతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముంబాయిలో సమావేశమయ్యారు. ఆసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్, ఆస్ట్రేలియా, జపాన్, మలేషియా, హాంకాంగ్, సింగపూర్ లలో ఎయిర్ ట్రంక్ భారీ డేటా సెంటర్లను నిర్మించి నిర్వహిస్తోంది. ఈ భేటీలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ...ఏఐ, డేటా హైపర్‌స్కేల్ హబ్‌గా వైజాగ్ ఆవిర్భవిస్తోంది. గూగుల్ ఏఐ హబ్, రిలయన్స్ ఏఐ డేటా సెంటర్, అదానీకనెక్స్ ఇతర ప్రధాన ప్రాజెక్టులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయి. డేటా సెంటర్ల ఏర్పాటుకు అన్నివిధాలా అనుకూలతలు కలిగిన విశాఖపట్నం డేటా సెంటర్ హబ్ గా వేగంగా అభి వృద్ధి చెందుతోంది. విశాఖ నగరంలో 6 గిగావాట్ల డేటా >>4

జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో తెలుగు హవా

శుభమ్ కుమార్

ఆరోహి దేశ్‌పాండే

ఎం.నాగ సహర్ష

5వ ర్యాంక్: కె.సందీప్, 9వ ర్యాంక్: ఎం.నాగ సహర్ష

330 మార్కులతో బీహార్ విద్యార్థి శుభమ్ కుమార్ టాపర్

మహిళల్లో ఆరోహి దేశ్‌పాండే (280) టాపర్

హైదరాబాద్, ప్రభాతవార్త, జూన్ 1: దేశంలోని ఐఐటీల్లోని బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) అడ్వాన్స్‌డ్-2026లో బీహార్‌కి చెందిన శుభమ్ కుమార్ 330 మార్కులతో టాపర్‌గా నిలిచాడు. మహిళల విభాగంలో ఆరోహి దేశ్‌పాండే 280 మార్కులతో టాపర్‌గా నిలిచింది. తెలుగు విద్యార్థులు ఇద్దరు టాప్-10లో చోటు దక్కించుకున్నారు. 318 మార్కులతో కుచి సందీప్ ఆలిండియా 5వ ర్యాంక్‌ను సొంతం చేసుకోగా, 312 మార్కులతో మెడిశెట్టి నాగ సహర్ష 9వ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. మంగళవారం నుంచి జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ (జోసా) కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 ఫలితాలను ఐఐటీ రూర్కీ ఆదివారం అర్ధరాత్రి విడుదల చేసింది. అధికారిక షెడ్యూల్ ప్రకారం సోమవారం ఉదయం 10 గంటలకు ఫలితాలు ప్రకటించాల్సి ఉన్నప్పటికీ, ముందుగానే ఆదివారం అర్ధరాత్రే ప్రకటించింది. అభ్యర్థులు తమ ఫలితాలను జేఈఈ అడ్వాన్స్‌డ్ అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని ఐఐటీ రూర్కీ ప్రకటించింది.

జేఈఈ అడ్వాన్స్‌డ్- 2026లో బిహార్‌కు చెందిన శుభమ్ కుమార్ 360 మార్కులకుగాను 330 మార్కులు సాధించి జాతీయస్థాయిలో మొదటి ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. కబీర్ చిల్లర్ ఆల్ ఇండియా 2వ ర్యాంక్‌ను సాధించగా, జతిన్ చాహర్ మూడో స్థానంలో నిలిచారు. తెలుగు రాష్ట్రాల నుంచి విశాఖపట్నానికి చెందిన కుచి సందీప్ ఆల్ ఇండియా 5వ ర్యాంకు సాధించాడు. జేఈఈ అడ్వాన్స్‌డ్-2026కు 1,87,389 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వారిలో 1,79,694 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 56,880 మంది అర్హత సాధించగా అందులో 10,107 మంది బాలికలు, 46,773 మంది బాలురున్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో అర్హత సాధించిన వారు దేశంలోని 23 ఐఐటీల్లో బీటెక్ కోర్సుల కోసం పోటీ పడనున్నారు.

మంగళవారం నుంచి జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ (జోసా) కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభించనుంది. విడతల వారీగా కౌన్సెలింగ్‌ను కొనసాగిస్తూ జులై నాటికి కౌన్సెలింగ్ ప్రక్రియను పూర్తి చేయనుంది. 2025-26 విద్యా సంవత్సరంలో 23 ఐఐటీల్లో 18,160 ఐఐటీ సీట్లు అందుబాటులో ఉండగా ఈ ఏడాది అదనంగా మరో 300 సీట్లు పెరిగే అవకాశమున్నట్టు తెలుస్తోంది.

గురుకుల, సొసైటీ పాఠశాల ఉద్యోగుల రిటైర్మెంట్ పెంపు

విజయవాడ, జూన్1, ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో15 వేల మంది ఉద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల, సొసైటీ పాఠశాల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62 ఏళ్లకు పెంచేందుకు రంగం సిద్ధమైంది. అందుకు సంబంధించిన ఫైల్స్ పై సీఎం చంద్రబాబు సంతకం చేసారు. త్వరలోనే క్యాబినెట్‌కు పంపే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వేలాది మంది ఉద్యోగులకి ఊరట లభించిందని ఆయా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తోపాటు అధికారులకు ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి లోకేష్ రష్యాలో పర్యటన 4లో

'సుప్రీం'కు మరో ఐదుగురు జడ్జిలు

కేంద్రం ఆమోదం, 37కు పెరిగిన న్యాయమూర్తుల సంఖ్య

న్యూఢిల్లీ, జూన్ 1: సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదుగురు న్యాయమూర్తులను కేంద్ర ప్రభుత్వం నియమించింది. దీంతో అపెక్స్ కోర్టులో పనిచేస్తున్న న్యాయమూర్తుల సంఖ్య 37కు చేరగా, ఇటీవల మంజూరైన న్యాయమూర్తుల సంఖ్యను విస్తరించిన తర్వాత కేవలం ఒక ఖాళీ మాత్రమే మిగిలింది. న్యాయ మంత్రిత్వ శాఖ జారీ చేసిన వేర్వేరు నోటిఫికేషన్లలో, సీనియర్ న్యాయవాది వెంకిట సుబ్రమణి మోహన, బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రశేఖర్, పంజాబ్-హర్యానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ షీల్ నాగు, మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ సచ్‌దేవా, జమ్మూ కాశ్మీర్-లడఖ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుణ్ పల్లిల నియామకాలను కేంద్రం ఆమోదించింది. నియమితులైన వారు ప్రమాణ స్వీకారం చేసి, సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా లాంఛనంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ నియామకాలు అమల్లోకి వస్తాయి. ప్రమాణ స్వీకార కార్యక్రమం జూన్ 2న జరిగే అవకాశం ఉంది. మే 27న సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సు మేరకు ఈ నియామకాలు జరిగాయి. కేంద్రం నాలుగు రోజుల్లోనే ఐదు పేర్లనూ ఆమో దించింది. గత నెలలో జారీ చేసిన >>4

మయన్మార్‌లో శాంతి చర్చలకు భారత్ సంపూర్ణ మద్దతు

అధ్యక్షుడు యూ మిన్ ఆంగ్‌తో ప్రధాని మోడీ ద్వైపాక్షిక చర్చలు

వాణిజ్యం, పెట్టుబడులు, సరిహద్దు భద్రత నిర్వహణలో సమాకారం

న్యూఢిల్లీ, జూన్ 1: వాణిజ్యం, పెట్టుబడులు, అనుసంధానం, అభివృద్ధి భాగస్వామ్యం, సామర్థ్య పెంపు, భద్రత, సరిహద్దుల నిర్వహణ వంటి రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, సహకరించుకునేందుకు భారత్, మయన్మార్ దేశాలు నిర్ణయించాయి. సోమారం న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మయన్మార్ అధ్యక్షుడు యూ మిన్ ఆంగ్ హ్లాయింగ్ విస్తృత చర్చలు జరిపారు. భారత్- మయన్మార్ ద్వైపాక్షి క సంబంధాలను మరింత బలో పేతం లక్ష్యంగా సమాలోచనలు సాగాయి. ఇరుపొరుగు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబం >>4

పన్నులు ఎగ్గొడితే కొరడా

పరిశ్రమలు పన్నులు చెల్లించకపోతే ఎలా?

రాజకీయ ఒత్తిళ్లు ఉన్నా సక్రమంగా చెల్లించాలి

ఆంధ్రా పేపర్‌మిల్స్ రూ.19 కోట్ల బకాయిలు: డి.సిఎం పవన్

సోమవారం పంచాయతీరాజ్ అధికారులతో సమీక్షిస్తున్న డి.సిఎం పవన్ కల్యాణ్

విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి: పరిశ్రమలు, పంచాయతీలకు పన్ను చెల్లించకపోవడంపై పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లాభాలు సంపాదించే పరిశ్రమలు పన్నులు చెల్లించకపోతే ఎలాగని అధికారులను ప్రశ్నించారు. గ్రామాల్లో వనరులు వాడుకుంటూ పన్నులు కట్టకపోవడమేంటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆంధ్రా పేపర్ మిల్స్ రూ.19 కోట్లు బకాయిలు పెట్టిందని గుర్తు చేశారు. విద్యాసంస్థలు కూడా భారీగా పన్ను బకాయిలున్నాయన్నారు. రాష్ట్రంలో పంచాయతీ పన్నులు వసూలైతే రూ.5,400 కోట్లకుపైగా వస్తాయని వివరించారు. పంచా యతీ రాజ్‌శాఖ అధికారులతో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీల పన్నుల వసూళ్లపై అధికారులతో సమీక్షించారు. పరిశ్రమలు, ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి పన్ను వసూ ళ్లు ఎందుకు సరిగా ఉండటం లేదని అధికారులను అడిగారు. రాజధాని నుంచి ఉన్నతాధికారులతో కలిసి పవన్ నిర్వహించిన సమీక్షలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల అధికారులు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. తమ ప్రాంతాల్లో పన్ను వసూళ్ల వివరాలను పంచుకున్నారు. పన్నులు చెల్లించని కారణంగా ఫిల్టర్ బెడ్ల మరమ్మతులకు కూడా ఇబ్బందులు తలెత్తాయన్నారు. పేదలు, కులవృత్తులవారు, చిరుద్యోగులు కూడా పన్నులు చెల్లిస్తున్నారన్నారు. పరిశ్రమలు, విద్యాసంస్థలు పన్నులు కట్టని విషయం ప్రజలకు తెలియదన్నారు. రాజకీయ ఒత్తిళ్లు ఉన్నా పన్నుల విషయంలో ముందుకెళ్లాలని అధికారులకు పవన్ ఆదేశాలు జారీ చేశారు. దీనిపై సీఎంతో పాటు మంత్రివర్గంతోనూ మాట్లాడతానని పవన్ అధికారులతో చెప్పారు. పల్స్ సర్వే తరహాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పన్నుల వసూళ్ల కార్యాచరణ చేపట్టాలని అధికార యంత్రాంగానికి ఈ సందర్భంగా పవన్ దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది ప్రకటించిన జాతీయ పంచాయతీ అవార్డుల్లో ఏపీ అత్యుత్తమ పనితీరు కనబరిచిందన్నారు. మొత్తం ఆరు అవార్డులు సాధించిన కర్ణాటక రాష్ట్రం >>4

భారీ వర్ష సూచన

పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

విజయవాడ జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీ ప్రజలకు భారత వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. రాగల రెండు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. అంతేకాదు విశ్వాఖపట్నం , అనకాపల్లి, ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల పల్నాడు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లోఅలర్ట్ జారీ చేసింది. గత కొన్ని రోజులుగా భా నుడి భగభగలతో అల్లాడిపోతున్న జను లకు ఈ వర్షాల కారణంగా ఉపవశమనం లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్ర తలు గణనీయంగా తగ్గుముఖం పడతాయని ఐఎండీ అంచనా వేసింది. అయితే దక్షిణ కోస్తా తీర ప్రాంతాల్లో ఈదురు గాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని అధికారులు >>4

2-6pg7exHMNWJQEG.qxd:2-6pg7exHMNWJQEG.qxd 1/1/02 8:16 AM Page 1

అమెరికా బేస్‌లపై ఇరాన్ తీవ్రస్థాయి దాడులు

న్యూఢిల్లీ,జూన్ 1: అమెరికా, ఇరాన్ మధ్య జరిగిన వార్‌లో తీవ్ర నష్టం జరిగింది. అమెరికాకు చెందిన సుమారు 20 సైనిక కేంద్రాలను ఇరాన్ ధ్వంసం చేసినట్లు తెలిసింది. శాటిలైట్ ఇమేజ్‌ల ఆధారంగా ఓ అంతర్జాతీయ మీడియా సంస్థ ఈ అంచనా వేసింది. అనుకున్న దాని కన్నా ఎక్కువ స్థాయిలో దాడులు జరిగాయని, అమెరికాకు భారీగానే నష్టం జరిగినట్లు ఆ ఇమేజ్‌ల ద్వారా అభిప్రాయపడ్డారు. పశ్చిమాసియాలో ఉన్న 8 దేశాలను ఇరాన్ టార్గెట్ చేసింది. ఆ దాడులు వల్ల అమెరికాకు చెందిన ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్, రీఫ్యూయెలింగ్ ఎయిర్‌క్రాఫ్ట్, రాడార్లు ధ్వంసం అయ్యాయి. అయితే ఇరాన్ షేర్ చేస్తున్న ప్లానెట్ సంస్థ శాటిలైట్ ఇమేజ్‌లపై అమెరికా నిషేధం విధించింది. ఇతర అంతర్జాతీయ ప్రొవైడర్ల ద్వారా శాటిలైట్ పిక్స్ తీసుకున్న ఆ మీడియా సంస్థ ప్లానెట్ కంపెనీకి చెందిన పాత ఇమేజ్‌లతో పోల్చింది. సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, కువైట్, ఇరాక్, జోర్డాన్, బహ్రెయిన్, ఒమన్ దేశాల్లో ఉన్న అమెరికా కేంద్రాలను ఇరాన్ టార్గెట్ చేసింది. కొన్ని సంస్థల అంచనా ప్రకారం సుమారు 28 అమెరికా బేస్‌లు ధ్వంసం అయినట్లు తెలుస్తోంది. ఖరీదైన హార్డ్‌వేర్ డ్యామేజ్ కూడా జరిగింది. యూఏఈలోని అల్ రువాయిస్, అల్ సదర్‌తో పాటు జోర్డాన్‌లో ఉన్న మువాఫక్ సాల్టి ఎయిర్‌బేస్‌ను డ్యామేజ్ చేశారు. అమెరికా ప్రస్తుతం 8 థాడ్ బ్యాటరీలను ఆపరేట్ చేస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా కొన్ని ప్రదేశాల్లో వాటిని మోహరించింది. ఆ బ్యాటరీలను ఆపరేట్ చేయాలంటే కనీసం 100 మంది కావాల్సిందే. వాటి ఇంటర్‌సెప్టార్ ఖరీదు రౌండ్‌కు 12.7 మిలియన్ల డాలర్లు. సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్‌బేస్‌లో ఉన్న అమెరికా రీఫుయలింగ్, నిఘా విమానాలపై కూడా ఇరాన్ దాడి చేసింది. శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా దీన్ని స్పష్టంగా అంచనా వేశారు. సుమారు 700 మిలియన్ల డాలర్ల ఖరీదైన ఈ3 సెంట్రీ నిఘా ప్లేన్‌ను కూడా పేల్చినట్లు గుర్తించారు. కువైట్‌లో ఉన్న అలీ అల్ సలీమ్ ఎయిర్‌బేస్‌తో పాటు క్యాంప్ అరిఫ్‌జాన్‌లో ఉన్న బేస్‌ను కూడా ఇరాన్ టార్గెట్ చేసింది. సైట్ వద్ద ఫ్యూయల్ స్టోరేజ్ బంకర్లు, ఎయిర్‌క్రాఫ్ట్ హ్యాంగర్లు, ట్రూప్ అకామిడేషన్ ప్రాంతాలు ధ్వంసం అయినట్లు మలార్ శాటిలైట్ చిత్రాల ద్వారా గుర్తించారు.

ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ రాజీనామా

సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీకి లేఖ సమర్పించినట్లు సమాచారం

టెహ్రాన్, జూన్ 1: ఇరాన్‌లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ తన పదవికి అధికారికంగా రాజీనామా చేస్తూ.. దేశ సుప్రీం లీడర్ అయాతొల్లా మొజ్తబా ఖమేనీకి లేఖ సమర్పించడం అంతర్జాతీయంగా పెను సంచలనం సృష్టిస్తోంది. దేశంలో సైన్యం ʻనిశ్శబ్ద తిరుగుబాటుకు పాల్పడిందని, ఎన్నికైన పౌర ప్రభుత్వాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి అధికారాలన్నింటినీ లాగేసుకుందని పేర్కొంటూ పెజెష్కియాన్ తన రాజీనామా లేఖలో బాంబు పేల్చారు. వివిధ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం ఇరాన్ ప్రభుత్వంలో కొన్ని నెలలుగా కొనసాగుతున్న అంతర్గత పోరు ఈ నిర్ణయంతో క్లైమాక్స్‌కు చేరింది. దేశంలోని కీలకమైన, వ్యూహాత్మక నిర్ణయాలన్నింటి నుంచి తనను, తన మంత్రివర్గాన్ని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కమాండర్లు పూర్తిగా పక్కనబెట్టారని అధ్యక్షుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఏర్పడిన ఈ అధికార శూన్యతను ఆసరాగా చేసుకుని, ఐఆర్‌జీసీలోని కఠినతరమైన హార్డ్‌లైనర్ గ్రూపులు దేశ పరిపాలనను తమ గుప్పిట్లోకి తీసుకున్నాయని ఆయన ఆరోపించారు. **సైన్యం చర్యలపై తీవ్ర అసంతృప్తి :** ఇటీవల పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో జరిగిన ఉద్రిక్తతలు, యూఏఈ పై జరిగిన డ్రోన్, క్షిపణి దాడుల వెనుక ఐఆర్‌జీసీ మిలిటరీ నాయకత్వమే ఉందని పెజెష్కియాన్ లేఖలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వానికి కనీస సమాచారం కూడా లేకుండా సైన్యం ఇష్టారాజ్యంగా జరిపిన ఈ దాడులను ఆయన కేవలం ఒక పిచ్చిచర్యగా అభివర్ణించారు. బాధ్యతారాహిత్యమైన ఇటువంటి చర్యల వల్ల దేశం కోలుకోలేని పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇలాంటి అసాధారణ పరిస్థితుల్లో, రాజ్యాంగం నాకు కల్పించిన కనీస బాధ్యతలను కూడా నేను నెరవేర్చలేకపోతున్నాను. అందుకే ఈ పీఠంపై కొనసాగడం అర్థరహితమని రాజీనామా లేఖలో పెజెష్కియాన్ పేర్కొన్నారు. తన అధికారాలను సైన్యం క్రమంగా లాగేసుకోవడాన్ని నిరసిస్తూ పదవి నుంచి తప్పుకునే ముందే అధ్యక్షుడు పెజెష్కియాన్ ఈ విధంగా తిరుగుబాటు జెండా ఎగరేశారు. అమెరికా ఇరాన్ మధ్య శాంతి చర్చలు ఒక కొలిక్కి వస్తున్న తరుణంలో, ఇరాన్ దేశాధినేతే తిరుగుబాటు ఊహాగానాలను నిజం చేస్తూ తప్పుకోవడం గమనార్హం. ప్రస్తుతం ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ ఈ రాజీనామాను ఆమోదిస్తారా లేదా అనేది ఉత్కంఠగా మారింది.

నీట్ రీఎగ్జామ్ ఓఎంఆర్ పద్ధతిలోనే.. ఎన్‌టిఏకు 'సుప్రీం' ఆదేశం

న్యూఢిల్లీ, జూన్ 1: రాబోయే నీట్ యూజీ 2026 రీ-ఎగ్జామ్‌ను కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సిబిటి) విధానంలో నిర్వహించాలని అధికారులను ఆదేశించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. దీంతో జూన్ 21న జరగాల్సిన రీ-ఎగ్జామ్‌ను ప్రస్తుతం ఉన్న పెన్ అండ్ పేపర్ (ఓఎంఆర్) విధానంలో నిర్వహించడానికి మార్గం సుగమమైంది. జస్టిస్ పి.ఎస్. నరసింహా, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం తక్షణ ఉపశమనం కల్పించడానికి నిరాకరించి, విచారణ జులైకి వాయిదా వేసింది. విచారణ సందర్భంగా, పిటిషనర్ తరఫు న్యాయవాది, రాజ్యసభ ఎంపి సుధాకర్ సింగ్, తాము కేవలం సిబిటి విధానంలో పునఃపరీక్ష నిర్వహించాలనే డిమాండ్‌ను మాత్రమే ముందుకు తెస్తున్నామని కోర్టుకు తెలియజేశారు. ఇలాంటి పిటిషన్లు గతంలో కూడా కొట్టివేయబడ్డాయని ధర్మాసనంగుర్తుచేసింది. పునఃపరీక్షకు సన్నాహాలు ఇప్పటికే జరుగుతున్న సమయంలో పరీక్షా విధానాన్ని మార్చడంలో ఉన్న ఆచరణాత్మక ఇబ్బందులు ఉన్నాయని పేర్కొంది. అసలు పరీక్ష రద్దుకావడం, కొత్తగా పరీక్ష నిర్వహించాల్సిన అవసరం ఏర్పడటంతో అధికారులు గణనీయమైన ఒత్తిడిలో పనిచేస్తున్నారని కూడా కోర్టు ఎత్తి చూపింది. దీంతో, నీట్ యుజి 2026 పునఃపరీక్ష జూన్ 21న సాంప్రదాయ ఆఫ్‌లైన్ పద్ధతిలో కొనసాగుతుంది. పరీక్షా సంస్కరణలకు సంబంధించిన విస్తృత అంశాలు, సిబిటికి మారే అవకాశం వంటి విషయాలను జులైలో విచారణ జరిగినప్పుడు పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది.

హైదరాబాద్ రాయదుర్గంలో ఒక్క ఎకరం రూ.204కోట్లు టిజిఐఐసి వేలంలో మరో వెయ్యి కోట్ల ఆదాయం

హైదరాబాద్ (గచ్చిబౌలి), జూన్ 1 ప్రభాతవార్త: రాయదుర్గం భూములు ప్రభుత్వానికి భారీగా ఆధాయాన్ని సమకూరుస్తున్నాయి. గత గురువారం నిర్వహించిన వేలంలో ఒక ఎకరా 237 కోట్ల రూపాయల భారీ ధర పలికి రికార్డు సృష్టించగా, సోమవారం మరోసారి నిర్వహించిన వేలంలో ఒక ఎకరా 204కోట్లు పలికింది. శేరిలింగంపల్లి మండలం రాయదుర్గం సర్వే నెంబరు 83 నాలెడ్జ్ సిటీలోని ప్లాట్ నెంబరు 4ను టిజిఐఐసి సోమవారం ఈ వేలం నిర్వహించింది. మొత్తం 5ఎకరాల 9 గుంటల భూమిని వేలం వేయగా, ఈ వేలంలో ఒక ఎకరా 204కోట్ల రూపాయల ధర పలికింది. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి దాదాపు 1వెయ్యి కోట్ల ఆదాయం సమకూరింది. గత గురువారం ఇదే సర్వే నెంబరులోని 6 ఎకరాల 29 గుంటల భూమికి వేలం నిర్వహించగా ఒక ఎకరా 237 కోట్ల భారీ ధర పలికి రికార్డులు సృష్టించింది. గురువారం నిర్వహించిన వేలం ద్దారా ప్రభుత్వానికి 1490కోట్ల ఆధాయం సమకూరగా, తాజాగా సోమవారం నిర్వహించిన వేలంతో మరో 1వెయ్యి కోట్ల ఆదాయం వచ్చింది. దీంతో రాయదుర్గం భూముల వేలం ద్వారా ప్రభుత్వానికి దాదాపు 2500కోట్ల ఆదాయం సమకూరింది. ప్రభుత్వం 2వేల కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేయగా, అధికారుల అంచనాలను తలకిందులు చేస్తూ 2500కోట్ల ఆదాయం రావడం విశేషం.

ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా 'సంజీవని'

>> దన్నారు. వాటిని చేదించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందన్నారు. పవిత్ర ఆధ్యాత్మిక కేంద్రం తిరుమలలో మద్యం బాటిల్ ని వారే వేసి అపవిత్రం జరిగిందంటూ అలజడి సృష్టించేందుకు ప్రయత్నించారన్నారు. వైసిపి రాక్షసులు, దుర్మార్గులతో యుద్ధం చేస్తూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన యజ్ఞం సాగిస్తుందన్నారు. వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని గుర్తిపెట్టుకోవాలని ఘాటుగా హెచ్చరించారు.

రాష్ట్ర ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ఖసంజీవనిఖ పథకాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ గా మార్చేందుకు వచ్చే ఆగస్టు 15వ తేదీ నుండి ఖ సంజీవనిఖ పేరుతో ఆరోగ్య పథకాన్ని ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పేదల్లో జీవన ప్రమాణాలు మెరుగుపరిచి, రాష్ట్రంలో పేదరికం రూపుమాపేందుకు పి 4 విధానం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. సమాజంలో ఆర్థికంగా అభివృద్ధి సాధించిన వ్యక్తులు పేదలను దత్తత తీసుకునివారికి ఆర్థికంగా విద్యాపరంగా చేయూతని అందించడం ద్వారా భవిష్యత్తులో బంగారు కుటుంబాలు ఉన్నత స్థితికి చేరుకోగలుగుతారన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్రం ముందుకు సాగుతుందన్నారు. శ్రీకాకుళం నుండి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వరకు విశాఖ కేంద్రంగా ఒక రీజియన్ గా, ప్రకాశం జిల్లా వరకు అమరావతి కేంద్రంగా, తిరుపతి కేంద్రంగా రాయలసీమ జిల్లాలను రీజియన్ గా ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో ఈ మూడు రీజియన్లలో సమపాళ్లలో అభివృద్ధి జరిగే విధంగా కృషి చేస్తానన్నారు. కాకినాడ జిల్లాలో కోస్టల్ ఏరియాను పోర్టులు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తున్నామన్నారు. అదేవిధంగా పర్యాటకపరంగా కూడా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. జూన్, జూలై మాసాలలో విద్యార్థులకు తల్లికి వందనం నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. భారతదేశంలో వృద్ధులు వికలాంగులకు అత్యధిక పింఛలను అందించే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. 2027లో వచ్చే గోదావరి పుష్కరాల కన్నా ముందే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి జాతికి అంకితం ఇవ్వడం జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోని అభివృద్ధి సాధించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. అనంతరం ప్రజా వేదికలో పి 4 లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారికి భరోసా కల్పించారు. అనంతరం చామ వరం గ్రామంలో లబ్ధిదారులకు వారి యొక్క ఇళ్లకు వెళ్లి పింఛన్ లు అందించి , వారికి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ,ఎంపీలు తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్, సానా సతీష్ బాబు, తుని నియోజకవర్గ ఎమ్మెల్యే యనమల దివ్య తదితరులు పాల్గొన్నారు.

భారత్ సంపూర్ణ మద్దతు

>> ధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి అంగీకరించారు. ఈ సమావేశంలో, సమాఖ్య పాలన, ఆర్థిక వృద్ధి అనుభవాలను పంచుకోవడంతో సహా, మయన్మార్‌లో శాంతి, సంప్రదింపులకు మద్దతు ఇచ్చేందుకు భారతదేశ సంసిద్ధతను ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. సుదీర్ఘ చారిత్రక, ప్రజల మధ్య సంబంధాలకు శాంతి, పురోగతి, శ్రేయస్సు కోసం భారత్- మయన్మార్ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి, అలాగే వాణిజ్యం, పెట్టుబడులు, అనుసంధానం, అభివృద్ధి భాగస్వామ్యం, సామర్థ్య నిర్మాణం, భద్రత, సరిహద్దుల నిర్వహణ వంటి రంగాలలో మరింత సహకరించుకోవడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి" అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. భారతదేశం మయన్మార్‌కు విశ్వసనీయ పొరుగు దేశంగా, నమ్మకమైన భాగస్వామిగా, సంక్షోభ సమయాల్లో దృఢమైన ప్రథమ స్పందనదారుగా నిలుస్తుందని ప్రధాని తెలియజేశారు. సమాఖ్య పాలన, ఆర్థిక వృద్ధి అనుభవాలను పంచుకోవడంతో సహా, మయన్మార్‌లో శాంతి, సంప్రదింపులకు మద్దతు ఇవ్వడానికి భారతదేశం సిద్ధంగా ఉందని ప్రధాని పునరుద్ఘాటించారు. "భారతదేశం నైబర్‌హుడ్ ఫస్ట్, యాక్ట్ ఈస్ట్, మహాసాగర్ విధానాల సంగమ స్థానంలో మయన్మార్ ఉంది. అధ్యక్షుడు యూ మిన్ ఆంగ్ హ్లైంగ్ అధికారిక భారత పర్యటన ఇరు దేశాల మధ్య బహుముఖ సంబంధాలను మరింత బలోపేతం చేసి, గాఢతరం చేస్తుందని భావిస్తున్నాము" అని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

పన్నులు ఎగ్గొడితే కొరడా

>> దేశంలోనే తొలి స్థానంలో నిలిచింది. ఐదు అవార్డులు సాధించిన ఆంధ్రప్రదేశ్ రెండో స్థానాన్ని దక్కించుకుందన్నారు. ఒడిశా రాష్ట్రం కూడా ఐదు అవార్డులతో ఏపీతో పాటు సంయుక్తంగా రెండో స్థానాన్ని పంచుకుందన్నరు. మరింత కృషి చేస్తే మెదటి స్ధానంలోకి వస్తామన్నారు. ఇక దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ పురస్కార్ కింద దేశవ్యాప్తంగా మొత్తం 34 గ్రామ పంచాయతీలకు కేంద్రం ర్యాంకులు ఇచ్చింది. వీటికి రూ. 25 లక్షల నుంచి కోటి రూపాయల వరకు నగదు బహుమతులు అందుతాయి. అలాగే, నానాజీ దేశ్‌ముఖ్ పురస్కార్ కింద దేశవ్యాప్తంగా 8 బ్లాక్ పంచాయతీలను ఎంపిక చేసి, రూ.50 లక్షల నుంచి రూ.5 కోట్ల వరకు నగదు ఇవ్వనున్నారు. ఈ జాతీయ అవార్డుల ప్రదాన కార్యక్రమాన్ని వచ్చే నెల (జూన్) 3వ తేదీన దేశ రాజధాని దిల్లీలో అట్టహాసంగా నిర్వహించనున్నారు. అవార్డులు సాధించిన పల్లెల సర్పంచులు, అధికారులు ఆ వేదికపై ఈ పురస్కారాలను అందుకోనున్నారు.

చెట్టినాడ్ సిమెంట్స్ పన్ను వసూళ్లలో అవకతవకలపై తక్షణ చర్యలు: సమావేశంలో పవన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ పంచాయతీలు బాగుపడాలి.. నాలుగు గ్రేడ్లకు డిఫరెంట్ స్లాబ్స్ తో టాక్సులు నిర్ధారించండి. విద్యాసంస్థలకు కూడా గ్రేడ్లు నిర్ణయించండి.. కరెంటు వాడేసుకుని బిల్లు కట్టమంటే కోర్టుకి ఎలా వెళ్తారు.. ఉచితంగా విద్యను అందిస్తూ ఇన్సెంటివ్స్ ఇవ్వమంటే అర్థం ఉంటుంది.. లక్షలకి లక్షలు ఫీజులు తీసుకుని పన్ను కట్టకుండా ఉంటే ఎలా? ప్రజలకి ఏం సమాధానం చెబుతాం. వారిని వదిలేసి మమ్మల్ని పీడిస్తున్నారని ప్రజలు అంటే ప్రభుత్వానికి చెడ్డపేరు. గత 30 ఏళ్లలో పంచాయతీల ఆస్తులు ఎన్ని అన్యాక్రాంతం అయ్యాయనే అంశంపై కూడా సమగ్ర నివేదిక ఇవ్వండి. పన్ను చెల్లింపుల వ్యవహారంలో మినహాయింపులు ఇవ్వాల్సి ఉంటే వాటిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. పన్నుల వసూళ్లలో అవకతవకలు సహించం. తాళ్లపాలెం, చెట్టినాడ్ సిమెంట్స్ నుంచి పన్ను వసూలు చేయని పంచాయతీ కార్యదర్శిపై తక్షణం చర్యలు తీసుకోవాలి. పన్ను చెల్లింపుల్లో అవకతవకల్ని ఉపేక్షించవద్దు. పెద్ద పెద్ద పరిశ్రమల నుంచి పన్నులు వసూలు కాని జాబితా సిద్ధం చేసి, ఎందుకు వసూలు కావడం లేదు అనే వివరాలు సమర్పించండి పంచాయతీల్లో సొంత ఆదాయ వనరులు పెంచుకోవాలి. అందుకోసం కలప ఇచ్చే మొక్కలు ప్రతి పంచాయతీలో 2 వేలు నాటాలి. దీని కోసం పంచాయతీరాజ్, అటవీశాఖల మధ్య పరస్పర ఒప్పందం కుదిరింది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు త్వరలో పంచాయతీలకు చేరతాయి.

భారీ వర్ష సూచన

>> హెచ్చరించారు. వాతావరణం అనుకూలంగా లేనందున రాబోయే రెండు రోజుల పాటు దక్షిణ కోస్తా తీరంలోని మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లరాదని అధికారులు స్పష్టం చేశారు. ఇదే సమయంలో నైరుతి రుతుపవనాల రాకపై కూడా ఐఎండీ కీలక అప్‌డేట్ ఇచ్చింది. మరో 48 గంటల్లోపు ఈ రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉందని, తద్వారా దేశంలోకి వర్షాకాలం అధికారికంగా ప్రవేశిస్తుందని పేర్కొంది

హైదరాబాద్‌లో నేడు తలపెట్టిన డిసిఎం పవన్ సభకు తెలంగాణ పోలీసులు అనుమతి నిరాకరణ

విజయవాడ, జూన్ 1,ప్రభాతవార్తప్రతినిధి: హైదరాబాద్‌లో ఈనెల 2న ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తలపెట్టిన తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ జనసేన సాధక్ సమ్మేళనం సభకు పోలీసులు అనుమతి నిరాకరించారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు, శాంతిభద్రతల దృష్ట్యా అనుమతి నిరాకరిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో తెలంగాణ జనసేన నేతలు కోర్టును ఆశ్రయించారు. సభ కాదు సమావేశం: జనసేన నేత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తాము సభ పెట్టట్లేదని, సమావేశం నిర్వహించుకుంటున్నామని చెప్పారు. కన్వెన్షన్ సెంటర్లలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఈ సమావేశంపై పోలీసులకు సమాచారం ఇస్తే సరిపోతుందని అనుమతి ఎందుకు తీసుకోవాలని ప్రశ్నించారు. సరైన కారణాలు చెప్పకుండా పోలీసులు అనుమతి నిరాకరించారని, సమావేశం అనుమతి కోసం కోర్టును ఆశ్రయించామని చెప్పారు. హైదరాబాద్‌లో నవ నిర్మాణ సభ పెట్టాలన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయంపై తెలంగాణ రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ అభ్యంతరం తెలిపారు. తొలుత తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పిన తర్వాతే పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ పెట్టుకోవాలని స్పష్టం చేశారు. తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం దెబ్బతీసేలా మాట్లాడిన పవన్ కళ్యాణ్ బీజేపీ అజెండా మోస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజే ఎందుకు సభ పెడుతున్నారో చెప్పాలని పొన్నం డిమాండ్ చేశారు.

నేడు ఎమ్మెల్యేలతో సిఎం చంద్రబాబు కీలక భేటీ

విజయవాడ,జూన్ 1, ప్రభాతవార్తప్రతినిధి: టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు కీలక బేటీని మంగళవారం నిర్వహించనున్నారు,.ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎమ్మెల్యేలకు పలు సూచనలు సీఎం చంద్రబాబుచేయనున్నారు. ఓటరు వెరిఫికేషన్ సమయంలో ఎలా వ్యవహరించాలో ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు.

వారం - వర్జ్యం

02-06-2026, మంగళవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
అధిక జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, రోహిణి కార్తె
విదియ రా.7.01
మూల రా.10.06
వర్జ్యం : రా.8.18-రా.10.06
దు.ము.ఉ.8.10-ఉ.9.02,2) రా.11.50-రా.12.42
శుభసమయం : ఉ.10.00-10.30
రాహుకాలం - మ.3.00-4.30

వార్తాఫలం

మేషం : మీరు లాభము వస్తుందని చేపట్టిన వ్యాపారములో నష్టములను చవి చూడవలసి వస్తుంది. స్పెక్యులేషన్‌కు దూరంగా వుండండి.

వృషభం: మీ వృత్తి యందు చేసిన పొరపాటుకు సంజాయిషీలను చెప్పుకోవలసి రావచ్చును. ఆరోగ్యం విషయం జాగ్రత్త.

మిథునం: గోష్ఠులకు, చర్చలకు, పరిష్కారములకు, సంప్రదింపులకు అత్యంత లాభదాయకం. శుభ ఆహ్వానాలు అందుతాయి.

కర్కాటకం: గృహోపకరణములకు, శారీరక సౌఖ్యమునకు కొన్ని విలువైన వస్తువులను ఏర్పరచుకుంటారు. వాహనసౌలభ్యం.

సింహం: ఆలోచనలను ప్రక్కనపెట్టి, మీ దైనందిన కార్యక్రమముల మీదనే దృష్టిని సారిస్తారు. విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

కన్య : ఆధ్యాత్మిక కార్యక్రమములకు, శుభకార్యములకు, ధనమును బాగా ఖర్చు చేస్తారు. పుణ్యక్షేత్రాలు సందర్శనం.

తుల : నూతన వ్యవహారము లుండగలవు. కొత్త వ్యక్తులను కలుస్తారు. కొత్త ప్రదేశములకు సందర్శిస్తారు.

వృశ్చికం: దైవ సంబంధిత విషయములు సంతృప్తికరంగా ఆచరిస్తారు. ఉద్యోగము వంటి ముఖ్యమైన విషయాలు కలిసి వస్తాయి.

ధనుస్సు: ముఖ్యమైన వ్యవహారాలకు సంబంధించి నిర్ణయాత్మక చర్చలు జరుగుట, సుదీర్ఘమైన లేఖలు వస్తాయి.

మకరం: మిమ్ములను వ్యతిరేకించు - స్త్రీలు ఆకస్మికముగా మీకు అనుకూలముగా మారుట అమిత ఆశ్చర్యము కలిగిస్తుంది. వాహనసౌఖ్యం.

కుంభం: కొత్త వ్యాపార, విద్యా సంబంధిత మైన విషయములకు గృహ కార్యక్రమాలు ప్రారంభించుటకు అనుకూలం.

మీనం : ప్రజా సంబంధముల వృద్ధిని ఒక ఉద్దేశ్యములో ప్రారంభిస్తే అది వేరొక మలుపు తిరుగుతుంది. వస్త్ర లాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

మంత్రి లోకేష్‌కు గణేష్ ప్రతిమను బహూకరిస్తున్న మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్

మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో మంత్రి లోకేష్ భేటీ

విజయవాడ,జూన్1, ప్రభాతవార్తప్రతినిధి: మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. అనంతరం సీఎం ఫడ్నవీస్‌ను మంగళగిరి చేనేత శాలువాతో లోకేశ్ సత్కరించారు. శ్రీవారి ప్రతిమను ఫడ్నవీస్‌కు మంత్రి లోకేశ్ అందజేశారు. సీఎం ఫడ్నవీస్ సైతం గణేశ్ ప్రతిమను లోకేశ్‌కు బహూకరించారు. ఏపీకి పెట్టుబడులు, విద్యాశాఖలో సంస్కరణలపై ఫడ్నవీస్‌కు లోకేశ్ వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై ఫడ్నవీస్‌కు లోకేశ్ వివరించారు. స్కిల్ డెవలప్‌మెంట్ విధానాలను మంత్రి లోకేశ్ తెలియజేశారు. మహారాష్ట్ర ఐటీ, విద్యా శాఖలో విధానాలను లోకేశ్ ఫడ్నవీస్‌ను అడిగి తెలుసుకున్నారు.

విశాఖ రైల్వే జోన్ ఆరంభం

>> దాబాద్ రైలు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, భవిష్యత్తులో ఈ రైలు సేవలు నేరుగా ఇచ్చాపురం నుంచే ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటానని తన ఆకాంక్షను వెల్లడించారు.

రూ.400 కోట్లతో ప్రధాన కార్యాలయ నిర్మాణం : విశాఖపట్నంలో 54 ఎకరాల విశాలమైన విస్తీర్ణంలో సుమారు రూ.400 కోట్ల అంచనా వ్యయంతో దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయ నిర్మాణ పనులు ఇప్పటికే శరవేగంగా ప్రారంభమయ్యాయని కేంద్రమంత్రి సమాచారం అందించారు. ఈ చారిత్రాత్మక పండుగ తరుణంలో తెలుగు ప్రజలకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా శ్రీకాకుళంజిల్లా ప్రజానీకానికి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల అయిన రైల్వే జోన్‌ను మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఇందుకు నిరంతరం సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి జిల్లా ప్రజల తరపున కేంద్ర మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. ఇచ్ఛాపురం సరిహద్దు ప్రాంతమైన ఏ.ఎస్.పేట సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద సౌత్ కోస్ట్ రైల్వే జోన్ బోర్డును ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్కడే మొక్కలు నాటారు. అనంతరం ఇచ్ఛాపురం మున్సిపాలిటీ 22వ వార్డులో లబ్ధిదారులకు సామాజిక భద్రతా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులు, వికలాంగులు, ఇతర లబ్ధిదారులతో మంత్రి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. బహిరంగ సభలో మాట్లాడి అనంతరం రైలులో ఇచ్ఛాపురం నుంచి పలాస బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, జిల్లా ఉన్నతాధికారులు, రైల్వే శాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

కర్ణాటక నుంచి వైఎస్ షర్మిలకు రాజ్యసభ టిక్కెట్

విజయవాడ, జూన్ 1, ప్రభాతవార్తప్రతినిధి: కర్ణాటక నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను నిలిపేందుకు ఆ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు కర్ణాటక పార్టీ వర్గాలకు సమాచారం అందించినట్లు ఏపీ పీసీసీ బాధ్యులు చెబుతున్నారు. కర్ణాటక నూతన సీఎం డీకె శివకుమార్ ప్రమాణ స్వీకారం అనంతరం రాజ్యసభ సభ్యుల అభ్యర్ధులను ఏఐసిసి ప్రకటిస్తుందంటున్నారు.

'సుప్రీం'కు మరో ఐదుగురు జడ్జిలు

>> ఒక ఆర్డినెన్స్ ద్వారా, భారత ప్రధాన న్యాయమూర్తితో సహా సుప్రీంకోర్టు మంజూరైన న్యాయమూర్తుల సంఖ్యను 34 నుండి 38కి కేంద్ర ప్రభుత్వం పెంచిన కొద్ది కాలానికే ఈ ఐదుగురు న్యాయమూర్తుల పదోన్నతి లభించింది. ఈ తాజా నియామకాలతో, సుప్రీంకోర్టు ఇప్పుడు 37 మంది న్యాయమూర్తులతో పనిచేస్తోంది. దీంతో ఇంకా ఒకే ఒక్క స్థానం భర్తీ చేయాల్సి ఉంది. నియమితులైన వారిలో, వెంకిట సుబ్రమణి మోహన నేరుగా సుప్రీం కోర్టు బెంచ్‌కు పదోన్నతి పొందిన కొద్దిమంది సీనియర్ న్యాయవాదులలో ఒకరిగా నిలిచారు. నియమితులైన మిగిలిన నలుగురు దేశవ్యాప్తంగా వివిధ హైకోర్టులలో ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేస్తున్నారు.

విశాఖలో ఎయిర్‌ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు చేయండి

>> సెంటర్లను ఏర్పాటుచేయాలన్నది మా లక్ష్యం అన్నారు. మల్టీగిగావాట్ ఏఐ మోలిక సదుపాయాలు, సంపూర్ణ ఎకోసిస్టమ్ అభివృద్ధిపై మేం దృష్టిసారించాం. ఎయిర్ ట్రంక్ ఫ్యూచర్ క్యాంపస్ ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో మరే ఇతర ప్రాంతాల్లో లేని కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు మావద్ద అందుబాటులో ఉన్నాయి. డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ కోసం రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు కూడా సిద్ధమవుతున్నాయి. ఏపీలో ఎయిర్ ట్రంక్ పెట్టుబడులు పెట్టాల్సిందిగా మంత్రి లోకేష్ కోరారు. ఎయిర్‌ట్రంక్‌తో సంబంధాలను పునరుద్ధరణ, భారతదేశంలో తదుపరి దశ విస్తరణ, హైపర్ స్కేల్ మోలిక సదుపాయాలు, ఆంధ్రప్రదేశ్‌ను ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా నిలిపే అంశంపై మంత్రి లోకేష్ చర్చించారు. రాబిన్ ఖుదా స్పందిస్తూ ఎయిర్‌ట్రంక్ ఇండియా ప్రణాళికలు, మినా క్లౌడ్ ఇన్‌ఫ్రాను స్వాధీనం చేసుకున్న తర్వాత దాని ఏకీకరణ, భారతదేశంలో ప్రణాళికాబద్ధమైన పెట్టుబడులు, విస్తరణ రోడ్‌మ్యాప్, కీలక కస్టమర్ సేవలు, హైపర్‌స్కేలర్ అవసరాలపై చర్చిం చారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

నేటి నుంచి రష్యాలో లోకేష్ పర్యటన

విజయవాడ, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ నెల 2 మంగళవారం నుంచి రష్యాలో పర్యటించనున్నారు. ఈ నెల 7వ తేదీ వరకు ఈ పర్యటన సాగనుంది. సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ ఫోరమ్ (ఎస్‌పిఐఇఎఫ్) సదస్సులో పాల్గొనాలని మంత్రి లోకేష్‌కు ఆహ్వానం అందింది. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల నుంచి పారిశ్రామికవేత్తలు, ఆర్థిక నిపుణులు ఈ సదస్సుకు హాజరవుతారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి లోకేష్ పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ముఖ్యంగా ఐటి, విద్య, ఇతర కీలక రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆయన చర్చలు జరపనున్నారు. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి పెద్దయెత్తున పెట్టుబడులొస్తాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

మద్యం ముడుపుల కేసు.. సిట్ విచారణకు కెఎన్ఆర్

విజయవాడ జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: మద్యం ముడుపుల కేసులో ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ పీఏ కేఎన్ఆర్‌ను సిట్ అధికారుల విచారణ చేస్తున్నారు. సిట్ ఆదేశాల మేరకు కేఎన్ఆర్ ఇవాళ విచారణకు హాజరయ్యారు. విజయవాడ సిట్ కార్యాలయంలో కేఎన్ఆర్‌ను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఇటీవలే 2రోజులపాటు ఆయన్ను ప్రశ్నించిన అధికారులు. బినామీల వివరాలను రాబట్టారు.

వైకాపా అధికారప్రతినిధి శివశంకర్‌రెడ్డిని కేఎన్ఆర్ బినామీగా గుర్తించారు. ప్రస్తుతం కేఎన్ఆర్ ఆస్తులపై వివరాలను రాబడుతున్నట్లు తెలుస్తోంది.

2-6Pg5exHMNWJQE.qxd OK:2-6Pg5exHMNWJQE.qxd 1/1/02 8:21 AM Page 1

పరస్పర దాడులతో వేడెక్కిన పశ్చిమాసియా

అమెరికా, ఇరాన్ దాడులతో మళ్లీ ఉద్రిక్తత

టెహ్రాన్, వాషింగ్టన్,జూన్ 1: మధ్యప్రాచ్యంలో కాల్పుల విరమణ పొడిగింపు కోసం దౌత్య ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. అమెరికా, ఇరాన్ బలగాలు గత వారాంతంలో డ్రోన్లు, క్షిపణులతో పరస్పరం దాడులు చేసుకున్నాయి. ఇరాన్ దూకుడుకు ప్రతిగా ఆత్మరక్షణ దాడులు జరిపామని అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ప్రకటించగా, ఇది తమపై జరిగిన దాడికి ప్రతీకార చర్యేనని ఇరాన్ స్పష్టం చేసింది. అంతర్జాతీయ జలాల్లో నిఘా పెట్టిన తమ ఎమ్‌క్యూ1 డ్రోన్‌ను ఇరాన్ కూల్చివేసిందని అమెరికా ఆరోపించింది. దీనికి ప్రతిగా, అమెరికా ఫైటర్ జెట్లు దక్షిణ ఇరాన్‌లోని గోరుక్ ప్రాంతం, క్విష్మ్ ద్వీపంలోని ఇరాన్ రాడార్ వ్యవస్థలు, డ్రోన్ కంట్రోల్ కేంద్రాలపై బాంబుల వర్షం కురిపించినట్లు సెంట్‌కామ్ తెలిపింది. ఈ ఆపరేషన్‌లో ఇరాన్‌కు చెందిన రెండు సూసైడ్ డ్రోన్లను కూడా ధ్వంసం చేశామని, తమ సైనికులకు ఎలాంటి గాయాలు కాలేదని వెల్లడించింది. అమెరికా దాడులకు ప్రతీకారంగా, సరిక్ ద్వీపంపై దాడిలో పాల్గొన్న ఒక అమెరికా వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని క్షిపణులతో దాడి చేసినట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ తెలిపింది. మరోవైపు, తమ గగనతలంలోకి ప్రవేశించిన కొన్ని క్షిపణులను గాల్లోనే విజయవంతంగా నాశనం చేసినట్లు కువైట్ సైన్యం ప్రకటించింది. ఈ దాడుల ప్రభావంతో అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 2 శాతం పెరిగి 93.05 డాలర్లకు చేరింది. గత దాడుల్లో ధ్వంసమైన భూగర్భ క్షిపణి టన్నెళ్లను ఇరాన్ వేగంగా పునరుద్ధరిస్తోందని అమెరికా మీడియా కథనాలుప్రచురించాయి. శాటిలైట్ చిత్రాల ఆధారంగా, దెబ్బతిన్న 69 టన్నెల్ ప్రవేశ మార్గాల్లో ఇప్పటికే 50 మార్గాలను ఇరాన్ తిరిగి వినియోగంలోకి తెచ్చినట్లు పేర్కొంది. ఈ పరిణామాలు గల్ఫ్ రీజియన్‌లో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి.

విమానంలో 'బాంబ్' బ్లూటూత్ హైడ్రామా..

- అమెరికా విమానం యూటర్న్ - న్యూజెర్సీలో ఎమర్జెన్సీ ల్యాండింగ్

వాషింగ్టన్, జూన్ 1: అమెరికాలో ఒక ప్రయాణికుడు తన బ్లూటూత్ పరికరానికి సరదాగా పెట్టిన పేరు పెనుకలకలం సృష్టించింది. 'బాంబ్' అనే పేరుతో సిగ్నల్ కనిపించడంతో, స్పెయిన్‌కు బయలుదేరిన యునైటెడ్ ఎయిర్‌లైన్స్ విమానం అట్లాంటిక్ మహాసముద్రం మీది నుంచి వెనక్కి తిరిగివచ్చి, అమెరికాలోనే ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ విమానం 150 మంది ప్రయాణికులతో న్యూజెర్సీలోని నెవార్క్ నుంచి స్పెయిన్‌కు బయలుదేరింది. విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటి తర్వాత, సిబ్బంది 'బాంబ్' అనే పేరుతో ఉన్న ఓ బ్లూటూత్ డివైజ్‌ను గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది, ప్రయాణికులందరూ తమ బ్లూటూత్ కనెక్షన్లను ఆపేయాలని పదేపదే అనౌన్స్ చేశారు. అయినా కొన్ని డివైజ్‌లు యాక్టివ్‌గా కనిపించాయి. ఇందులో 'బాంబ్' పేరుతో ఉన్న డివైజ్ కూడా ఉంది. దీంతో పైలట్లు జనరల్ ఎమర్జెన్సీ ప్రకటించి, విమానాన్ని వెనక్కి మళ్లించారు. తిరిగి నెవార్క్‌లో సురక్షితంగా ల్యాండ్ అయిన తర్వాత, పోర్ట్ అథారిటీ పోలీసులు విమానాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఒక టీనేజీ ప్రయాణికుడు తన బ్లూటూత్ పరికరానికి ఆ పేరు పెట్టినట్లు విచారణలో గుర్తించారు. విమానాన్ని, ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎలాంటి ప్రమాదకర వస్తువులు లేవని నిర్ధారించుకున్నారు. ఈ ఘటన కారణంగా విమానం తొమ్మిది గంటలకుపైగా ఆలస్యంగా స్పెయిన్‌కు చేరుకుంది. భద్రతాపరమైన ఆందోళన కారణంగానే విమానాన్ని వెనక్కి మళ్లించామని యునైటెడ్ ఎయిర్‌లైన్స్ ఒక ప్రకటనలో తెలిపింది.

మా ఆక్రమణలోనూ భారత్ భూభాగాలు

నేపాల్ ప్రధాని బాలేన్‌షా సంచలన వ్యాఖ్యలు

రెండు దేశాలు చర్చించి పరిష్కరించుకోవాలని సలహా

ఖాట్మండు, జూన్ 1: భారత్‌నేపాల్ మధ్య నలుగుతున్న సరిహద్దు వివాదం మళ్లీ రాజుకుంది. భారత్ తమ భూభాగాలను ఆక్రమించిందని ఆరోపిస్తున్న నేపాల్ తాము కూడా భారత భూభాగాలను కొన్నిచోట్ల ఆక్రమించామని ఆ దేశ ప్రధాని బాలెన్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలతో నేపాల్ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేగగా, గంటల వ్యవధిలోనే ప్రభుత్వం వివరణ ఇచ్చి నష్టనివారణ చర్యలు చేపట్టింది. ఈ ఏడాది ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా పార్లమెంటులో ప్రసంగించిన 35 ఏళ్ల బాలెన్ షా, సరిహద్దు వివాదంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని అయ్యాక నాకు తెలిసిన ఓ వాస్తవం మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తుంది. భారత్ మాత్రమే కాదు, నేపాల్ కూడా చాలా చోట్ల భారత భూభాగాన్ని ఆక్రమించింది. ఇప్పుడు రెండు దేశాలు స్నేహితుల్లా కూర్చొని, వాస్తవాలను అధ్యయనం చేసి సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు. ఇందుకోసం చరిత్రకారులు, సర్వేయర్లు, నిపుణుల సహాయం తీసుకోవాలని సూచించారు. ఈ విషయాన్ని చైనా, యూకే దృష్టికి కూడా తీసుకెళ్లామని ఆయన తెలిపారు. ప్రధాని వ్యాఖ్యలతో నేపాల్ పార్లమెంటులో వెంటనే గందరగోళం చెలరేగింది. సొంత దేశమే భారత భూభాగాన్ని ఆక్రమించిందని ప్రధాని ఎలా అంటారని ప్రతిపక్ష నేపాలి కాంగ్రెస్, నేపాలి కమ్యూనిస్ట్ పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ప్రధాని తన వ్యాఖ్యలకు ఆధారాలు చూపాలని లేదా వాటిని రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మాజీ విదేశాంగ మంత్రి ప్రదీప్ గ్యావలీ సైతం ప్రధాని క్షమాపణ చెప్పాలని కోరారు. మరోవైపు నేపాల్ మాజీ దౌత్యాధికారులు, సరిహద్దు నిపుణులు కూడా ప్రధాని వ్యాఖ్యలను తప్పుబట్టారు. నేపాల్ ఎన్నడూ భారత భూభాగాన్ని ఆక్రమించలేదని సరిహద్దు నిపుణుడు బుద్ధి నారాయణ్ శ్రేష్ఠ స్పష్టం చేశారు. కొన్ని ప్రాంతాల్లో సరిహద్దు స్తంభాలు లేకపోవడంతో ఇరువైపుల రైతులు పరస్పరం భూములను వాడుకుంటున్నారని, దీనిని ఆక్రమణ అనలేమని అన్నారు. ప్రధానికి ఈ విషయంపై పూర్తి సమాచారం లేదని, భారత్ కూడా ఈ అంశాన్ని అధికారికంగా ఎప్పుడూ లేవనెత్తలేదని మాజీ రాయబారులు అభిప్రాయపడ్డారు. వివాదం తీవ్రమవుతుండటంతో నేపాల్ విదేశాంగ శాఖ వెంటనే రంగంలోకి దిగింది. ప్రధాని వ్యాఖ్యలు నోమ్యాన్స్ ల్యాండ్, సరిహద్దుల్లో పరస్పర భూ వినియోగం గురించేనని, అధికారిక ఆక్రమణల గురించి కాదని స్పష్టం చేసింది. సరిహద్దు స్తంభాల నిర్మాణం, దస్గ (నిర్వహణ కోసం

సరిహద్దు వెంబడి ఉండే స్ట్రిప్) ప్రాంతాలపై సాంకేతిక బృందాలు పనిచేస్తున్నాయని తెలిపింది. లిపులేఖ్, లింపియాధురా, కాలాపానీ ప్రాంతాలపై ఇరు దేశాల మధ్య వివాదం దశాబ్దాలుగా కొనసాగుతోంది. 1816 నాటి సుగౌలీ ఒప్పందం ప్రకారం ఈ ప్రాంతాలు తమవేనని నేపాల్ వాదిస్తుండగా, అవి ఉత్తరాఖండ్‌లో భాగమని భారత్ స్పష్టం చేస్తోంది. 2021లో అప్పటి ఓలీ ప్రభుత్వం ఈ మూడు ప్రాంతాలను తమ భూభాగంలో చూపుతూ కొత్త మ్యాప్‌ను విడుదల చేయగా, భారత్ దానిని ఏకపక్ష చర్యగా పేర్కొంటూ తీవ్రంగా ఖండించింది. ఇటీవల కైలాస మానస సరోవర యాత్ర లిపులేఖ్ మీదుగా జరగడాన్ని కూడా నేపాల్ వ్యతిరేకించింది. ఈ నేపథ్యంలో ప్రధాని బాలెన్ షా వ్యాఖ్యలు మరోసారి చర్చను రాజేశాయి.

ప్రముఖ గాయని సుమన్ కళ్యాణ్‌పూర్ కన్నుమూత

హిందీ, బెంగాలీ సహా 850 పైగా పాటలు పాడిన సింగర్

ముంబయి, జూన్ 1: చలనచిత్ర సంగీతయుగంలో తన మధుర స్వరంతో కొన్ని తరాలను ఉర్రూతలూగించిన ప్రముఖ నేపథ్య గాయని సుమన్ కళ్యాణ్‌పూర్ (89) కన్నుమూశారు. కొంతకాలంగా వయో సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఆదివారం సాయంత్రం ముంబైలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. నెల రోజులుగా అనారోగ్యంతో ఉన్న సుమన్ కళ్యాణ్‌పూర్ ముంబైలోని లోఖండ్‌వాలాలో ఉన్న తన నివాసంలో ఆదివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో మరణించారు. నేటి (సోమవారం) మధ్యాహ్నం ముంబైలోని శాంటాక్రూజ్‌లో ఆమె అంత్యక్రియలు జరిగాయి. 1937 జనవరి 28న అప్పటి అవిభక్త భారతదేశంలోని ఢాకాలో జన్మించిన సుమన్ కళ్యాణ్‌పూర్ (అసలు పేరు సుమన్ హెమ్మడి) 1950ల ప్రారంభంలో తన సంగీత ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1954లో విడుదలైన మంగు, శుక్రాచి చాందిని చిత్రాలతో ఆమె గాయనిగా అరంగేట్రం చేశారు. హిందీ, మరాఠీ, బెంగాలీ, గుజరాతీ సహా పలు భాషల్లో కలిపి 700 నుంచి 850కి పైగా పాటలు పాడారు. ఆమె గొంతు మాధుర్యం దిగ్గజ గాయని లతా మంగేష్కర్‌ను పోలి ఉండటంతో ఆమెను అభిమానంగా మరో లత అని పిలుచుకునేవారు. నా నా కర్తే ప్యార్ తుమ్హీ సే, ఆజ్ కల్ తేరే మేరే ప్యార్ కే, నా తుమ్ హమే జానో వంటి ఎన్నో అజరామరమైన గీతాలకు ఆమె ప్రాణం పోశారు. మహమ్మద్ రఫీతో కలిసి ఆమె దాదాపు 140 యుగళ గీతాలను ఆలపించారు. సంగీత రంగానికి ఆమె చేసిన సేవలకు గాను భారత ప్రభుత్వం 2023లో ఆమెను పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించింది. ఆమెకు కుమారుడు చారుల్ కళ్యాణ్‌పూర్ ఉన్నారు. సుమన్ కళ్యాణ్‌పూర్ మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆమె మరణ వార్త అత్యంత హృదయ విదారకమని ఎన్సీపీ నేత శరద్ పవార్ పేర్కొన్నారు. మహారాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కూడా ఆమె మధుర స్వరానికి నివాళులర్పించారు.

మోసపూరితంగా అమెరికా న్యాయవ్యవస్థ : ట్రంప్

వాషింగ్టన్, జూన్ 1: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఆ దేశ న్యాయ వ్యవస్థపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తన ఆర్థిక విధానాలు, పరిపాలన నిర్ణయాలకు వ్యతిరేకంగా వరుసగా వస్తున్న కోర్టు తీర్పుల పట్ల అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కెన్నెడీ సెంటర్‌కు సంబంధించిన వివాదం.. టారిఫ్‌లపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మన రాజకీయ వ్యవస్థ ఎంత అవినీతిమయంగా మారిందో.. కోర్టుల వ్యవస్థా అంతే దారుణంగా మోసపూరితంగా తయారైంది' అని వ్యాఖ్యానించారు. దేశ ప్రజలకు ఈ విషయాలు స్పష్టంగా తెలుసని, అందుకే తాను భారీ మెజారిటీతో అధ్యక్షుడిగా ఎన్నికయ్యానని పేర్కొన్నారు. దేశ ప్రయోజనాల కోసం తాను చివరివరకు పోరాడతానని స్పష్టం చేశారు. శనివారం తన సొంత సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో ఈ వివరాలను ట్రంప్ పోస్టు చేశారు. కన్నెడీ సెంటర్ వ్యవహారంలో యుఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి క్రిస్టోఫర్ కూపర్ ఇచ్చిన తీర్పును ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా నియమించిన న్యాయమూర్తి కూపర్.. కెన్నెడీ సెంటర్ పేరుతో చేపట్టాలని భావించిన కొన్ని మార్పులను తాత్కాలికంగా నిలిపివేశారు. అలాగే వేసవిలో విస్తృత స్థాయిలో మరమ్మతులు, నిర్మాణ పనుల కోసం సాంస్కృతిక కేంద్రాన్ని మూసివేయాలన్న ప్రతిపాదనను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

35 మందితో సిఎం సువేందు కేబినెట్ విస్తరణ

కోల్‌కత్తా,జూన్ 1: పశ్చిమ బెంగాల్‌లో అధికారం చేపట్టిన సువేందు అధికారి ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం తాజాగా మంత్రివర్గ విస్తరణ చేపట్టింది. 35 మంది బీజేపీ ఎమ్మెల్యేలు సోమవారం మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని లోక్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ ఆర్‌ఎన్ రవి మంత్రులతో ప్రమాణం చేయించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 164(1ఏ) ప్రకారం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంలో 44 మంది మంత్రులకు అవకాశం ఉంది. తాజాగా 35 మందికి చోటు దక్కడంతో, సీఎంతో కలిసి మొత్తం 41 మంది మంత్రివర్గంలో ఉన్నారు. దీంతో మరోసారి మంత్రివర్గ విస్తరణ చేపట్టే అవకాశం ఉంది. ఇంకో ముగ్గురికి చోటుంది. గత నెల 9న సువేందు అధికారి సీఎంగా ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనతోపాటు దిలీప్ ఘోష్, అగ్నిమిత్ర పాల్, నిశిత్ ప్రణామిక్, అశోక్ కీర్తనియా, క్షుదిరామ్ టూడు మంత్రులుగా ప్రమాణం చేశారు. సోమవారం ప్రమాణ స్వీకారంచేసిన వారిలో దీపక్ బర్మాన్, తపాస్ రాయ్, శంకర్ ఘోష్, మనోజ్ కుమార్ ఒరావోన్, గౌరీ శంకర్ ఘోష్, స్వపన్ దాస్ గుప్తా, కళ్యాణ్ చక్రవర్తి, అరుప్ కుమార్ దాస్, దూద్ కుమార్ మోండల్, శరద్వాత్ ముఖర్జీ, జగన్నాథ్ చట్టోపాధ్యాయ్, అర్జున్ సింగ్ తదితరులున్నారు.

జమ్ముకాశ్మీర్‌లో నేడు ప్రత్యేక మాసంగా రికార్డు!

ఉగ్ర హింసలో ఒక్క మరణం కూడా నమోదుకాని నెల!

శ్రీనగర్, జూన్ 1: జమ్ముకశ్మీర్ భద్రతా చరిత్రలో ఒక చారిత్రక రోజు నమోదైంది. గడిచిన మూడు దశాబ్దాలకుపైగా కాలంలో తొలిసారిగా, ఉగ్రవాద సంబంధిత హింసలో ఒక్క మరణం కూడా నమోదు కాకుండా ఒక నెల గడిచింది. జమ్ముకశ్మీర్‌లో భద్రతా పరిస్థితి గణనీయంగా మెరుగుపడిందనడానికి ఇది నిదర్శనంగా నిలుస్తోంది. సౌత్ ఏషియా టెర్రరిజం పోర్టల్ వంటి స్వతంత్ర ట్రాకర్లతోపాటు అధికారిక గణాంకాలు కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించాయి. జాతీయ మీడియా సంస్థల నివేదికల ప్రకారం.. ఈ ఏడాది తొలి ఐదు నెలల్లో కేవలం 12 ఉగ్రవాద సంబంధిత మరణాలు మాత్రమే సంభవించాయి. అందులో 10 మంది ఉగ్రవాదులు, ఒక భద్రతా సిబ్బంది ఉన్నారు. ఈ కాలంలో ఒక్క సామాన్యుడు కూడా ప్రాణాలు కోల్పోలేదు. గతంతో పోలిస్తే ఇది చాలా మెరుగైన పరిస్థితి. ఇక ఈ మే నెలలో ఎలాంటి ఉగ్రవాద సంబంధ మరణం చోటుచేసుకోలేదు. ఉదాహరణకు 2001 మే నెలలో దాదాపు 300 మంది, 2025 మే నెలలో 43 మంది ప్రాణాలు కోల్పోయారు. భద్రతా బలగాలు నిరంతరాయంగా చేపడుతున్న కౌంటర్‌టెర్రరిజం ఆపరేషన్లు, నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయడం, ఉగ్రవాదులకు స్థానిక మద్దతు తగ్గడం వంటి కారణాలవల్లే ఈ మార్పు సాధ్యమైందని అధికారులు విశ్లేషిస్తున్నారు. ఉగ్ర మరణాలులేని నెలగా 2026 మే నిలవడం సానుకూల సంకేతమన్నారు.

45 లీటర్ల కెపాసిటీ కారు ట్యాంకులో 52 లీటర్లకు బిల్లు!

లక్నో, జూన్ 1: పెట్రోల్ బంకుల్లో జరుగున్న మోసాన్ని ఒక వ్యక్తి బయటపెట్టాడు. 45 లీటర్ల సామర్థ్యం ఉన్న కారు ట్యాంకులో 52 లీటర్లకుపైగా పెట్రోల్ నింపినట్లు బంకు సిబ్బంది బిల్లు ఇచ్చినట్లు ఆరోపించాడు. దీంతో అధికారులు రంగంలోకి దిగారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది. చరణ్ సింగ్ ఇటీవలే కొత్త కారును కొనుగోలు చేశాడు. అతడు పెట్రోల్ బంకు వద్దకు వెళ్లాడు. ట్యాంక్‌లో సుమారు ఐదు లీటర్ల పెట్రోల్ మిగిలి ఉన్నట్లు ఫ్యూయల్ ఇండికేటర్ చూపించింది. తన కారులో ట్యాంక్ ఫుల్‌గా పెట్రోల్ నింపమని బంకు సిబ్బందిని చరణ్ సింగ్ కోరాడు. ఆ కారు ట్యాంక్ పూర్తి సామర్థ్యం 45 లీటర్లు. అందులో 5 లీటర్ల పెట్రోల్ ఉన్నది. అయినప్పటికీ 52 లీటర్ల పెట్రోల్ నింపినట్లు బంకు సిబ్బంది బిల్లు ఇచ్చాడు. ఇది చూసి కారు యజమాని చరణ్ సింగ్ షాక్ అయ్యాడు. దీని గురించి బంకు సిబ్బందిని నిలదీశాడు. మరోవైపు తొలుత కారు ట్యాంకులో 41 లీటర్ల పెట్రోల్‌ను బంకు సిబ్బంది నింపినట్లు చరణ్ సింగ్ గ్రహించాడు. ఆ తర్వాత మీటర్ రీడింగ్‌ను మార్పు చేసి అదనంగా 11 లీటర్లు నింపినట్లు బిల్లులో చూపినట్లు ఆరోపించాడు. ఈ మోసాన్ని బయటపెట్టేందుకు కారు తయారీ సంస్థ ప్రతినిధిని అక్కడకు పిలిపించాడు. ఆ కారు కంపెనీ ప్రతినిధి ఆ పెట్రోల్ బంకు వద్దకు చేరుకున్నాడు. కారు ట్యాంక్‌లో 45 లీటర్ల కంటే ఎక్కువ పెట్రోల్ పట్టదని అధికారికంగా ధృవీకరించాడు. దీంతో చరణ్ సింగ్ ఆ పెట్రోల్ బంకుపై అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో మోసపూరిత చిప్‌లు, డిస్పెన్సింగ్ యంత్రాల తనిఖీ కోసం జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది.

తమిళనాడులో అన్నామలై వేరుకుంపటి!

చెన్నై, జూన్ 1: తమిళనాడు రాజకీయాల్లో ఆసక్తికర ప్రకంపనలు చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు అన్నామలై సొంతంగా పార్టీ పెట్టబోతున్నారనే ఊహాగానాలు జోరుగా వినిపిస్తున్నాయి. కోయంబత్తూరు వ్యాప్తంగా ఆయన మద్దతుదారులు భారీగా ఏర్పాటు చేసిన పోస్టర్లు, అన్నామలై వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు దీనికి బలం చేకూరుస్తున్నాయి. దీనితో పాటు బీజేపీ కీలక సమావేశాలకు ఆయన దూరంగా ఉండటం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కోయంబత్తూరులో ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర కేంద్ర కమిటీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాలకు అన్నామలై హాజరు కాకుండా విదేశాలకు వెళ్లారు. సరిగ్గా ఇదే సమయంలో నగర మంతటా ఆయన పోస్టర్లు వెలిశాయి. భయం లేని మనసులకు హద్దులు లేవు అనే సందేశంతో ఉన్న ఈ పోస్టర్లు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అలాగే ఆయన అభిమాన సంఘం అన్నామలై అన్బు కూట్టం రాష్ట్రవ్యాప్తంగా కొత్త సభ్యులను, కార్యకర్తలను చేర్చుకునే పనిని ముమ్మరం చేసింది. ఇటీవల కేంద్ర విద్యాశాఖ తీసుకున్న త్రిభాషా సూత్రం నిర్ణయాన్ని అన్నామలై బహిరంగంగా వ్యతిరేకించారు. సీబీఎస్ఈ 9వ తరగతి విద్యార్థులకు ఈ ఏడాది నుంచే మూడు భాషలను తప్పనిసరి చేస్తూ కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం తమిళనాడు విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి తెస్తుందని, పాత నిర్ణయం ప్రకారం 2029-30 నుంచి మాత్రమే దీన్ని అమలు చేయాలని ఢిల్లీ పెద్దలకు అల్టిమేటం ఇచ్చారు. ఈ లాంగ్వేజ్ పాలసీ వివాదమే ఆయన పార్టీ మారడానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. అన్నామలై 2021 నుంచి 2025 వరకు తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. ద్రవిడ ఐకాన్స్ అయిన సి.ఎన్. అన్నాదురై, జయలలితలపై ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు మిత్రపక్షమైన ఏఐఏడీఎంకేతో తీవ్ర విభేదాలకు దారితీశాయి. అన్నామలై వైఖరి నచ్చని ఆ పార్టీఅతణ్ని పదవి నుంచి తీసేయాలని పట్టుబట్టడంతో బీజేపీ అధిష్ఠానం అధ్యక్ష పదవి నుంచి తప్పించింది. అసంతృప్తితో ఉన్న అన్నామలై ఇప్పుడు సొంత పంథాను ఎంచుకున్నట్లు తెలుస్తోంది.

తమిళనాడులో ఘోర ప్రమాదం

బైక్‌లను ఢీకొట్టిన కారు.. ముగ్గురు మృతి!



చెన్నై, జూన్ 01: తమిళనాడు రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని ముగ్గురు దుర్మరణం చెందారు. పోలీసులవివరాల ప్రకారం చెన్నై బెంగళూరు జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 48)పై వెల్లూరు మండలం అబ్దుల్లాపురం గ్రామం సమీపంలో రెండు బైకులు రాంగ్ రూట్‌లో వస్తున్నాయి. అదే మార్గంలో వస్తున్న కారు ఈ రెండు ద్విచక్రవాహనాలను బలంగా ఢీ కొట్టింది. ఈ క్రమంలో కారు అదుపుతప్పి గుంతలోకి దూసుకెళ్లి ఒక చెట్టును ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైకులపై ప్రయాణిస్తున్న వారిలో ముగ్గురు మృతి చెందారు. మృతులను కె. అనబళగన్ (68), ఆర్. సుబ్రమణి (72), ఎస్. అరుణ్‌కుమార్ (22) గా పోలీసులు గుర్తించారు. వీరంతా వెల్లూరు ప్రాంతానికి చెందిన వారు. కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు సురక్షితంగా బయటపడ్డారు. కారు డ్రైవర్ చెన్నై సమీపంలోని రెడ్ హిల్స్‌కు చెందిన ఎస్. కార్తిగా పోలీసులు గుర్తించారు. అతడు తన కుటుంబ సభ్యులతో కలిసి వేరే ప్రాంతానికి వెళ్తున్న క్రమంలో అకస్మాత్తుగా ఎదురుగా బైకులు రావడంతో కారు నియంత్రణ కోల్పోయింది. ఈ ఘటన సోమవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో జరిగింది.

గాయపడిన వారిని రక్షించిన స్థానికులు వెల్లూరులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రిలో చేర్పించారు. సమాచారం అందుకున్న వెల్లూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

టైం వస్తుంది.. తడాఖా చూపిస్తా

రాష్ట్ర బిజెపి సర్కార్‌కు మాజీ సిఎం మమత వార్నింగ్

కోల్‌కత్తా, జూన్ 1: మీరు ఇపుడు నాతో ఆడుకున్నారు సమయం వచ్చినప్పుడు నేను ఇంకా పెద్ద ఆట ఆడతానంటూ బీజేపీకి మాజీ సీఎం టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ వార్నింగ్ ఇచ్చారు. కోల్‌కతాలో నిరసన చేపట్టనున్నట్లు ప్రకటించారు. జూన్ 2న కోల్‌కతాలోని రాణి రాస్‌మోని రోడ్డులో ఒక రోజు పాటు మమత ధర్నా చేపట్టనున్నారు. డబ్బు, అధికారంతో టీఎంసీని విచ్ఛిన్నం చేయలేరని మమత పేర్కొన్నారు. వర్చువల్‌గా పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులను ఉద్దేశించి మమత మాట్లాడారు. టీఎంసీ పార్టీని చీల్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. టీఎంసీ ఎమ్మెల్యేలను పార్టీ సమావేశాలకు హాజరుకాకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని వారిని బెదిరిస్తున్నారని ధ్వజమెత్తారు. టీఎంసీని విచ్ఛిన్నం చేస్తామని ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారు. ఈరోజు మీకు మంచి సమయం అందుకే మీరు ఇలా చేస్తున్నారు. నా సమావేశానికి రావద్దని ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారు. సమావేశానికి రాకముందు పోలీసులు ఫోన్‌లో బెదిరించారని నా పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు నిన్న ఫిర్యాదు చేశారని తెలిపారు. నేను సమావేశానికి వెళ్లినప్పుడల్లా నా అనుమతిని రద్దు చేస్తున్నారు. సామాన్య ప్రజలను రక్షించడం పోలీసుల పని. పోలీసులను చూస్తే నాకు సిగ్గుగా ఉంది. రక్షించడమే వారి పని. కానీ వాళ్లు ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారు. నా భద్రతను కూడా ఉపసంహరించుకున్నారు. మీరు నాతో ఒక ఆట ఆడారు. నేను దీనికంటే పెద్ద ఆట ఆడతాను. దయచేసి కొంచెం ఆగండని అన్నారు. మీరు మా పార్టీని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. గతంలో చాలా మంది బీజేపీ నాయకులు నాతో సంప్రదింపులు జరిపారు, నేను వారికి సహాయం చేశాను. కానీ ఇప్పుడు మీరేం చేస్తున్నారు. టీఎంసీ మరింత బలపడుతుంది. పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా నిలబడటం లేదని గొప్ప గొప్ప ఆరోపణలు చేస్తున్నవారు ఈ రోజు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారు.

సంక్షిప్తంగా..

పశ్చిమాసియాలో శాంతిస్థాపనకు భారత్ కృషి కీలకం: రూవెన్ అజర్

న్యూఢిల్లీ,జూన్ 1: భౌగోళిక ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి భద్రతలను నెలకొల్పడానికి భారతదేశం అత్యంత కీలకమైన పాత్ర పోషించాల్సి ఉందని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజర్ అభిప్రాయపడ్డారు. వేగంగా ఎదుగుతున్న ఆర్థిక శక్తిగా, బలమైన వాణిజ్య భాగస్వామిగా భారత్ ఈ ప్రాంత ముఖచిత్రాన్ని మార్చేయగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచంలోని అన్ని ప్రధాన వాణిజ్య కూటములతో భారత్ చారిత్రాత్మక ఒప్పందాలను కుదుర్చుకుందని రూవెన్ అజర్ గుర్తుచేశారు.

గవర్నర్ కాన్వాయ్‌కి అడ్డుగా నిరసన

బెంగళూరు, జూన్ 1: వీఐపీల పర్యటనల సందర్భంగా సామాన్య ప్రజలు ఎదుర్కొనే ట్రాఫిక్ కష్టాలకు బెంగళూరులో జరిగిన ఓ ఘటన అద్దం పడుతోంది. కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ కాన్వాయ్ కోసం ట్రాఫిక్‌ను నిలిపివేయడంతో, గర్భవతి అయిన తన భార్య వాహనం అందులో చిక్కుకుపోయిందని ఆరోపిస్తూ ఓ వ్యక్తి నడ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆదివారం మధ్యాహ్నం ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులోని ఇస్రో జంక్షన్ వద్ద గవర్నర్ కాన్వాయ్ వెళ్లేందుకు పోలీసులు ట్రాఫిక్‌ను నిలిపివేశారు. ఆ మార్గంలో ఇప్పటికే అండర్‌పాస్ నిర్మాణ పనులు జరుగుతుండటంతో రోడ్డు ఇరుకుగా మారింది. ఈ క్రమంలో సుమారు 30 నిమిషాల పాటు వాహనాలను ఆపేయడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.

కొంకణ్ రైల్వే కార్పొరేషన్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

ఉద్యోగ ప్రకటన

KRCLలో వివిధ ఉద్యోగానికి కాంట్రాక్ట్ ప్రాతిపదికపై వాక్-ఇన్-ఇంటర్వ్యూ ద్వారా కొంకణ్ రైల్వే కార్పొరేషన్ లిమిటెడ్ ప్రకటన ప్రచురిస్తోంది. వివరాలు ఈ క్రింది విధంగా:

క్ర సం	ప్రకటన సం. మరియు తేది	ఉద్యోగం యొక్క పేరు	UR	EWS	OBC	SC	ST	మొత్తం సం.లు	వాక్-ఇన్-ఇంటర్వ్యూ యొక్క తేదీ
1	CO/P-R/7C/2026 తేది 14/05/2026	జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్/మెకానికల్	7	1	2	1	0	11	08/06/2026
		క్వాలిటీ ఇన్‌స్పెక్టర్	8	1	3	2	1	15	
		టెక్నీషియన్ (వెల్డర్)	8	1	4	2	1	16	09/06/2026
		టెక్నీషియన్ (EOT ఆపరేటర్)	8	1	4	2	1	16	
		టెక్నీషియన్ (ఫిట్టర్)	11	2	5	3	1	22	10/06/2026
		వెహికల్ డ్రైవర్	3	0	1	0	0	4	
		లిఫ్టర్/ఫోర్క్‌లిఫ్ట్ ఆపరేటర్	8	1	3	1	1	14	11/06/2026
		హైడ్రా ఆపరేటర్	2	0	0	0	0	2	
		ఆఫీస్ బాయ్/హెల్పర్/ఖలాసీ	15	3	8	4	2	32	12/06/2026
2	CO/P-R/9C/2026 తేది 25/05/2026	అసిస్టెంట్ ఫైనాన్షియల్ అడ్వైజర్	1	0	0	0	0	1	29/06/2026
		అసిస్టెంట్ మెటీరియల్స్ మేనేజర్	1	0	0	0	0	1	
		సెక్షన్ ఆఫీసర్	2	0	0	0	0	2	
		డిపో మెటీరియల్స్ సూపరింటెండెంట్	3	0	0	0	0	3	30/06/2026
		పర్సనల్ ఇన్‌స్పెక్టర్	2	0	0	0	0	2	
3	CO/P-R/8C/2026 తేది 19/05/2026	అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్	0	0	1	0	0	1	17/06/2026
		సెక్షన్ ఆఫీసర్	2	1	1	0	0	4	18/06/2026
		అకౌంట్ అసిస్టెంట్	2	1	1	0	0	4	19/06/2026

అభ్యర్థులు KRCL యొక్క వెబ్‌సైట్ www.konkanrailway.com పై లింక్ → రిక్రూట్‌మెంట్ → కరెంట్ నోటిఫికేషన్ వద్ద ప్రకటన యొక్క వివరాలు, అర్హతా ప్రమాణం వగైరా చూడవచ్చును మరియు ఆ ప్రకారం దరఖాస్తు చేయవచ్చును.

చీఫ్ పర్సనల్ ఆఫీసర్

2-6Pg6exHMNWJQEL.qxd:2-6Pg6exHMNWJQEL.qxd 1/1/02 7:37 AM Page 1

పల్నాడు జిల్లాలో 21 వేల పిఎం సూర్యఘర్ కనెక్షన్లు

● కూటమి సంక్షేమం చూసి ఓర్వలేకే వైసిపి తప్పుడు ప్రచారం ● త్వరలోనే విద్యుత్ శాఖలో ఎఇ పోస్టులను భర్తీ చేస్తాం: మంత్రి గొట్టిపాటి రవికుమార్

గుంటూరు, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేశామని పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి వైసీపీ నాయకులు ఓర్వలేక మెగాడీఎస్సీలో అక్రమాలు జరిగాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి విమర్శించారు. అధికారంలో ఉన్న సమయంలో డీఎస్సీ ద్వారా ఒక్క పోస్టును కూడా భర్తీ చేయని వైసీపీకి, కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పోలీసు శాఖలో ఉద్యోగాల భర్తీ చేపట్టామని, త్వరలోనే ఏఈ పోస్టుల భర్తీ ప్రక్రియ కూడా ప్రారంభిస్తామని తెలిపారు. తాము చేయలేని పనులను కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందనే అసహనంతో వైసీపీ నేతలు ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. సోమవారం నాడు పల్నాడు జిల్లా నకరేకల్లు మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కండ్లగుంట గ్రామంలో శాఖా గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోటేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. పల్నాడు జిల్లాలో ఇప్పటికే రూ.400 కోట్ల వ్యయంతో 21 వేల పీఎం సూర్యఘర్ కనెక్షన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా కోటి సూర్యఘర్ కనెక్షన్ల లక్ష్యాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుండగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో ఆంధ్రప్రదేశ్‌కు 20 లక్షల కనెక్షన్లు కేటాయించబడినట్లు మంత్రి వెల్లడించారు. ఈ 20 లక్షల కనెక్షన్లు పూర్తయితే రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: పేదల సంక్షేమం, సామాజిక భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. సోమవారం పల్నాడు జిల్లా నకిరేకల్లు మండలం కండ్లగుంట గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సామాజిక పింఛన్లను స్వయంగా అందజేశారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఇతర అర్హులైన లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 5,606 స్పౌజ్ పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసిందని వెల్లడించారు. ప్రతి నెలా 63 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు ఒకటో తేదీనే పింఛన్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు అండగా నిలుస్తూ సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సామాజిక పింఛన్ల కోసం కూటమి ప్రభుత్వం ఏటా సుమారు రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తోందని మంత్రి తెలిపారు.

అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా?

● జగన్‌కు మంత్రి అచ్చెన్నాయుడు సవాల్

సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), జూన్ 1 ప్రభాతవార్త: వైకాపా హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా స్తంభించిపోయింది. దమ్ముంటే, చేతనైతే వాస్తవాలపై మా కూటమి ప్రభుత్వంతో బహిరంగ చర్చకు రావాలని మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. సోమవారం సంతబొమ్మాళి మండలంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి అనంతరం జరిగిన సభలో వైకాపా అరాచకాలపై నిప్పులు చెరిగారు. మాజీ ముఖ్య మంత్రి జగన్ అబద్ధాల ప్రచారాలతో, కుట్రలతో రాజకీయ మనుగడ సాగించాలని తాపత్రయపడుతున్నారని, అయితే ఆయన మాటలను ప్రజలు ఇక ఎంతమాత్రం నమ్మరని స్పష్టం చేశారు. ఐదేళ్ల జగన్ పాలన కేవలం అవినీతి, అరాచకాలు, అసత్యాలకే కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందని మండిపడ్డారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, 2019 నుంచి 2024 వరకు వైకాపా పాలనలో జరిగిన పనులపై బహిరంగ చర్చకు రావాలని జగన్ మోహన్ రెడ్డికి మంత్రి సవాల్ విసిరారు. వాస్తవాలను ప్రజల ముందుంచేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వైకాపా నేతలు కూడా ముందుకు రావాలని కోరారు.

ఉత్తరాంధ్రకు అన్ని రంగాల్లో ద్రోహం: ఉత్తరాంధ్ర ఆశయాలను, ఆకాంక్షలను వైకాపా ప్రభుత్వం పూర్తిగా అడ్డుకుందని అచ్చెన్నాయుడు ఆరోపించారు. నిరుద్యోగులను ముంచిన డీఎస్సీ వివాదం నుంచి, ప్రాంతీయ ప్రయోజనాలకు కీలకమైన రైల్వే జోన్ వరకు ప్రతి విషయంలోనూ జగన్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని విమర్శించారు. రాష్ట్రాన్ని కేవలం అప్పుల కుప్పగా మార్చడం మినహా, వైకాపా సాధించిందేమీ లేదన్నారు. అలాగే ఉత్తరాంధ్ర ప్రజలు దశాబ్దాల ఆకాంక్ష అయిన విశాఖపట్నం రైల్వే జోన్ విషయంలో కూడా వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించిందని మంత్రి ధ్వజమెత్తారు. అవసరమైన భూముల కేటాయింపులోనూ చిత్తశుద్ధి చూపకుండా కాలయాపన చేస్తూ ప్రాజెక్టు పురోగతిని అడ్డుకుందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి అవకాశాలను రాజకీయ ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టిన ప్రభుత్వం వైకాపా మాత్రమేనని విమర్శించారు. ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన వైకాపా భవిష్యత్తులో మరింత రాజకీయ ఒంటరితనాన్ని ఎదుర్కొంటుందని అన్నారు. వీటన్నిటిపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ మంత్రి జగన్‌కు సవాల్ విసిరారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ప్రజలు ఇచ్చిన తీర్పు కు అనుగుణంగా మసలుకోవాలని మంత్రి అచ్చెనాయుడు వైకాపా నాయకులకు మంత్రి హెచ్చరించారు.

డిఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలు అత్యంత పారదర్శకంగా నిర్వహించాం

● రాష్ట్ర క్రీడల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్

సచివాలయం, జూన్ 1 ప్రభాతవార్త: డిఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామక ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా నిర్వహించినట్లు రాష్ట్ర క్రీడల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ తెలిపారు. డిఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాల్లో ప్రతి దశను సాంకేతిక ఆధారిత ఆన్‌లైన్ విధానంలో నిర్వహించామని, అభ్యర్థులు దరఖాస్తు సమర్పణ నుంచి పోస్టు ఎంపిక వరకు ఎటువంటి వ్యక్తిగత సంప్రదింపులు లేకుండానే ప్రక్రియ పూర్తయిందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో శాప్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ భరణితో కలసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ డిఎస్సీ ద్వారా మొత్తం 16,347 పోస్టులను నోటిఫై చేయగా, అందులో 3శాతం క్రీడా కోటా కింది 421పోస్టులను కేటాయించినట్లు తెలిపారు. ఈ నియామక ప్రక్రియలో 3,600మంది అభ్యర్థులు మొత్తం 5,326 దరఖాస్తులు సమర్పించగా తుది ఎంపికలో 382పోస్టులు మాత్రమే భర్తీ అయ్యాయని, ఇంకా 39పోస్టులు ఖాళీగా మిగిలిపోయాయని వెల్లడించారు. అన్ని పోస్తులు భర్తీ కాకపోవడమే ఎంపికలు పూర్తిగా అర్హత, ప్రాధాన్యత, ప్రభుత్వ నిబంధనల ఆధారంగానే నిర్వహించబడినట్లు స్పష్టం చేస్తుందన్నారు. డిఎస్సీ స్పోర్ట్స్ కోటా ఎంపికల మొత్తం ప్రక్రిను ఎటువంటి రాజకీయ జోక్యం మధ్యవర్తుల ప్రమేయం, బాహ్య ప్రభావం లేకుండా పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించినట్లు ఆయన పునరుద్ఘాటించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, రాష్ట్ర క్రీడా విధానం, క్రీడా ధృవపత్రాలు, ప్రాధాన్యత క్రమం, అర్హతలు వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరమే 382మంది అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసినట్లు స్పష్టంచేశారు.

7నుంచి యోగా కార్యక్రమాలు

● రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి

సచివాలయం, జూన్ 1 ప్రభాతవార్త: అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడులను రాష్ట్రంలో "యోగాంధ్ర-2026" పేరుతో ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. యోగా ఫర్ హెల్తీ ఏజింగ్ అనే విశిష్ట నినాదంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) వేడుకల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు జరుపుతున్నామని తెలిపారు. యోగాను ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం చేయడమే లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు జరుపుతున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి మంది (రైతులు, మహిళా స్వయం సహాయక బృందాలు, గిరిజనులు, వివిధ సాంస్కృతిక కళాకారులు, యువజన సంఘాల సభ్యులు, ఆటో లారీ అసోసియేషన్ల సభ్యులు విద్యార్థిని విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు) పౌరులను యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తామన్నారు. ఉచితంగా యోగాసనాలు వీడియోలు: ఇంటింటికీ యోగాను చేరువ చేసే కార్యక్రమాల్లో భాగంగా డాక్టర్ మంతెన సత్యనారాయణరాజు 4కేటగిరిల్లో రూపొందించిన వీడియోలను ఉచితంగా వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని కల్పించారు. వివిధ ఆసనాలపై 90,రోగ నివారణ ప్రత్యేక ఆసనాల వీడియోలు-21, రోజువారీ సాధన కోసం 7 (ఆసనాలు-ప్రాణాయామం సెట్), యోగాపై సందేహాలను (షార్ట్ వీడియోలు) 50ప్రశ్నల రూపంలో నివృత్తి చేసేలా వీడియోలను రూపొందించారు. వాట్సాప్ నెంబర్ 8142404888ద్వారా హాయ్ అని టైపు చేస్తే వెంటనే క్యూఆర్ కోడ్ వస్తుంది. దీన్ని స్కాన్ చేస్తే గూగుల్ డ్రైవ్ లింక్ వస్తుంది. దాని ద్వారా వీడియోలను ఎప్పుడైనా డౌన్ లోడ్ చేసుకోవచ్చని డాక్టర్ మంతెన సత్యనారాయణ తెలిపారు.

రాజ్యసభ సీట్ల కోసం సీమ నేతల్లో ఆశలు

● రాయలసీమ నుంచి ఒకరికైనా పెద్దల సభ సీటు దక్కేనా? ● ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి గుండుమల తిప్పేస్వామి, ప్రభాకర్ చౌదరి ఆశలు ● కడప జిల్లా నుంచి రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి రేస్‌లో

అనంతపురం, జూన్ 1 ప్రభాతవార్త బ్యూరో: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఖాళీపడే నాలుగు రాజ్య సభ సీట్లకు పలువురు అభ్యర్థుల నుంచి తెలుగుదేశం పార్టీలో డిమాండ్ ఎక్కువగా ఉంది. టిడిపీ సీనియర్ నాయకులు దతంలో టికెట్టు దక్కని నేతలు, పారిశ్రామిక వేత్తలు ఎవరు దారిలో వారు ప్రయత్నిస్తున్నారు. ప్రధానంగా ఈ దఫా కొత్తవారికి అవకాశం ఇవ్వకుండా పార్టీ కోసం పని చేసిన సీనియర్లకు రాజ్యసభ సీట్లు ఇవ్వాలన్న ఆలోచనలో పార్టీ అధిష్టాన వర్గం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో టిడిపి అధిష్టాన వర్గం త్వరలో ప్రకటించే నాలుగు రాజ్య సభ స్థానాల అభ్యర్థుల్లో ఒక్కరికైనా రాయలసీమ ప్రాంత నాయకులకు దక్కుతుందా లేదా అన్నది టిడిపి వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాజ్య సభ స్థానం కోసం ప్రస్తుతం రాయలసీమ నుంచి రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి (కడప), గుండుమల తిప్పేస్వామి (మడకశిర), వైకుంఠం ప్రభాకర్ చౌదరి (అనంతపురం అర్బన్) ఆశావహుల్లో ప్రముఖంగా ఉన్నారు. వీరిలో కొందరు పార్టీ ముఖ్య నేతలను కలిసి తాము పార్టీకి చేసిన సేవలను గుర్తించి రాజ్యసభ స్థానం ఇవ్వాలని అడిగి పార్టీ అధినేతలపై ఆశలు పెట్టుకున్నవారు ఉన్నారు. కొందరు తమను తమ పార్టీ గుర్తించడం లేదని నిరాశ వ్యక్తం చేసి, పార్టీ అధినేత దృష్టికి గతంలో తాము చేసిన సేవలను తీసుకెళ్లిన వారు ఉన్నారు. త్వరలో టిడిపి జాతీయ అధ్యక్షులు ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, నాలుగు రాజ్య సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉండటంతో పలువురు సీమ నాయకులు పార్టీ అధిష్టాన వర్గంపై గంపెడు ఆశతో ఉన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పార్టీలో కీలకంగా పని చేసి ఎలాంటి గుర్తింపు దక్కని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ప్రస్తుతం రాజ్యసభ సీటును ఆశిస్తున్నారు. మడకశిర ప్రాంతానికి చెందిన గుండుమల తిప్పేస్వామి గతంలో జిల్లా పరిషత్ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా తదితర పదవుల్లో ఉండి, మడకశిర ప్రాంతంలో టిడిపి బలోపేతం కోసం గట్టి ప్రయత్నం చేశారు. గతంలో హిందూపురం ఎంపి టికెట్టు కూడా ఆశించారు. గత శాసనసభ ఎన్నికల్లో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు విజయం కోసం గుండుమల తిప్పేస్వామి తనదైన శైలిలో ప్రయత్నం చేసి తక్కువ సమయంలోనే గట్టి ప్రచారం చేసి మడకశిర కూడా టిడిపి ఖాతాలో వచ్చే విధంగా చేశారు. చంద్రబాబునాయుడు అరెస్టు సమయంలో కూడా వైసిపి ప్రభుత్వ చర్యలను గతంలో ఎండగడుతూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పరిస్థితుల్లో పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా రాజ్య సభ సీటు ఇవ్వాలని మడకశిర ప్రాంతానికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆశిస్తున్నారు. అదే విధంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్‌గా, కర్నూలె జిల్లా టిడిపి పరిశీలకులుగా పని చేసి వైకుంఠం ప్రభాకర్ చౌదరి కూడా రాజ్య సభ సీటును ఆశిస్తున్నారు. అనంతపురం మున్సిపల్ చైర్మన్‌గా పని చేసిన సమయంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నారు. గత ఎన్నికల్లో అనంతపురం అర్బన్ సీటును ప్రభాకర్ చౌదరికి ఇవ్వకుండా ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు పార్టీ అధిష్టానం కేటాయించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మధ్య అంతర్గత విబేదాలు తారా స్థాయికి చేరాయి. ఇటీవల ప్రభాకర్ చౌదరి విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి వచ్చే ఎన్నికల్లో నేను ఎమ్మెల్యే టికెట్టు అడగనని సామాన్య కార్యకర్తగానే ఉంటానని బహిరంగంగా ప్రభాకర్ చౌదరి ప్రకటించారు. ప్రస్తుతం ప్రభాకర్ చౌదరి తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు, పార్టీ నుంచి బయటికెళ్తారని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం రాజ్యసభ స్థానాలకు పార్టీ అధిష్టాన వర్గం అభ్యర్థులను ప్రకటించే సమయంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి అసంతృప్తి చర్యలు చర్చనీయాంశంగా మారింది. రాజ్యసభ సీటుకు ప్రభాకర్‌చౌదరి పేరును పరిశీలించాలని ఆయన మద్దతు దారులు పార్టీ అధిష్టాన వర్గాన్ని కోరుతున్నారు. ఇదే సమయంలో ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి జోనల్ ఇన్‌చార్జ్ ఇటీవల రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి (కడప)ని పార్టీ అధిష్టాన వర్గం నియమించింది. ఇటీవల శ్రీనివాసరెడ్డి, అనంతపురం నుంచి టిడిపి కార్యాలయంలో ముఖ్య నేతలతో సమావేశం అయ్యారు. కడప జిల్లాకు చెందిన రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి వైసిపి హయాంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పార్టీ కష్ట కాలంలో కూడా కడప జిల్లా కేంద్రంగా తనదైన శైలిలో శ్రీనివాసరెడ్డి గట్టి పోరాటాలు చేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా ప్రస్తుతం రాజ్యసభ సీటును తనకు కేటాయించాలని పార్టీ అధినేత చంద్రబాబునాయుడును ఇటీవల ప్రత్యేకంగా కలిసి విన్నవించుకున్నట్లు తెలియవచ్చింది. ఈ విధంగా రాష్ట్రంలో ఖాళీపడే నాలుగు రాజ్య సభ స్థానాల కోసం రాజయలసీమ నుంచి కూడా పలువురు నేతలు ఆశిస్తుండటం విశేషం. ఈ ముగ్గురు నాయకులతోపాటు మరికొంత మంది కూడా రాజ్య సభ సీటును ఆశిస్తున్నప్పటికీ, ఆశిస్తున్న వారిలో ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ అధిష్టాన వర్గం ఏ విధంగా స్పందిస్తుంది, రాయలసీమ వారికి ఒక్కరికైనా రాజ్య సభ సీటును ఇస్తుందా లేదా అన్నది వేచి చూడాల్సిందే.

సిఆర్.మీడియా అకాడమీ కార్యదర్శిగా కస్తూరి

విజయవాడ, జూన్ 1 ప్రభాతవార్త: సి.ఆర్.మీడియా అకాడమీ కార్యదర్శిగా తేళ్ళ కస్తూరి బాద్యతలు స్వీకరించారు. విజయవాడలోని అకాడమీ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆమె బ్యాదతలు స్వీకరించారు. కార్యదర్శిగా పనిచేస్తున్న మణిరామ్ పదవీవిరమణ చేయటంతో జోన్-3లో జాయింట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న కస్తూరికి కార్యదర్శిగా పూర్తిస్థాయిలో అదనపు బ్యాదతలు కల్పిస్తూ సమాచారశాఖ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేసారు. ఈమేరకు కార్యదర్శిగా కస్తూరి బాద్యతలు స్వీకరించారు. అకాడమీ మేనేజర్ భాస్కరనారాయణ అకాడమీలో అమలు అవుతున్న పలు కార్యక్రమాలను కస్తూరికి వివరించారు. మీడియా అకాడమి మాజీ కార్యదర్శి బాలగంగాధర తిలక్ తదితరులు కస్తూరిని అభినందించారు.

'సంక్షేమ పథకాల అమలులో ఎపి ఆదర్శం'

విజయవాడ, జూన్ 1 ప్రభాతవార్త: సంక్షేమ పథకాల అమలులో మన రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా తెలిపారు. సోమవారం ఉదయం విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ సర్కిల్ 2 పరిధిలోని మారుతీనగర్‌లోని 26వ స్వర్ణవార్డులో లబ్దిదారులకు ఎన్‌టిఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్‌లను కలెక్టర్ పంపిణీ చేసారు. ఈసందర్భంగా సంక్షేమపథకాల అమలు తీరును లబ్దిదారులను ఆడిగి తెలుసుకున్నారు.

ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక భద్రతా పింఛన్‌ల ద్వారా వృద్దులు, వితంతువులు, విభిన్న ప్రతిభావంతులు, డప్పుకళాకారులు, మత్యకారులు, ట్రాన్స్‌జెండర్లతోపాటు నిరుపేద కుటుంబాలకు ఆర్ధికంగా అండగా ఉంటున్నట్లు తెలిపారు.

ప్రతినెల ఒకటోవతేదీన వేకువజామునే స్వర్ణవార్డు సబ్బంది లబ్దిదారుల ఇళ్ళవద్దకు వెళ్ళి పింఛన్‌లు అందిస్తున్నట్లు వివరించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 2,25,887 మంది లబ్దిదారులకు రూ.99,01కోట్లు పింఛన్‌ల రూపంలో ప్రతి నెలా పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి నాంచారరావు, వియంసి జోనల్ కమీషనర్ కె.ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సర్వీసులను ప్రైవేటీకరించే జిఒ 975ను తక్షణం ఉపసంహరించుకోవాలి: సిపిఎం

విజయవాడ, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: మున్సిపల్ సర్వీసులను ప్రైవేటీకరించే జిఒ 975 ను తక్షణం ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస రావు డిమాండ్ చేశారు. సోమవారం విజయవాడలో మీడియా సమావేశంలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ స్టేట్ గవర్నమెంట్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు జిఒ విడుదల చేశారనీ, ఆ తరువాత మున్సిపల్ కమిషనర్ అన్ని మున్సిపాలిటీలకు ఒక మెమో కూడా పంపారని తెలిపారు. జిఒ ఎంఎస్ నెంబర్ జిఒ ఆర్టి నెంబర్ 975 పేరుతో మొత్తం 14 రకాల మున్సిపల్ సేవలన్నిటినీ ప్రైవేటుపరం చేస్తూ పిపిపి కింద ప్రభుత్వం జిఒ జారీ చేసి చాలావరకు మున్సిపాలిటీని ప్రైవేటీకరించిందన్నారు. ఎన్నికలయ్యాయనీ.. పాలకవర్గాలు లేవనీ .. అధికారుల పర్యవేక్షణలోనే మున్సిపాలిటీ నడుస్తుందన్నారు. ఇప్పుడు పిపిపి లు వచ్చిన తరువాత అన్ని సేవలు ప్రైవేటుపరం అయిన తరువాత ఎన్నికలు పెట్టి ప్రజాప్రతినిధులు, చైర్‌పర్సన్లు వచ్చినా చేయగలిగిందేమీ లేదన్నారు. కాబట్టి 975 జిఒ ఆర్టి నెంబర్ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇలా ప్రైవేటీకరించి యూజర్ల ఛార్జీల పేరుతో ప్రజలపై వేల కోట్ల రూపాయల భారాలను వేస్తే వారు ఎలా భరించగలరు? అని ప్రశ్నించారు.

తిరుమలలో మహిళ హ్యాండ్ బ్యాగ్ చోరీ

తిరుమల, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఓ మహిళ బ్యాగ్ చోరీకి గురైన సంఘటనలో తిరుమల పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. పోలీసులు సాంకేతికతతో దొంగలను పట్టుకుని రికవరీ చేశారు. సోమవారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన వివరాలు తిరుమల 2టౌన్ పోలీసులు తెలిపారు. తిరుమల టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ హ్యాండ్‌బ్యాగ్ చోరీ జరిగింది. ఈ కేసులో ముగ్గురు అంతర్రాష్ట్ర నిందితులను తిరుమల టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. తిరుమలలో లేపాక్షి సర్కిల్ ప్రాంతంలో వ్యాపారం నిర్వహిస్తున్న ఓ మహిళ తన హ్యాండ్‌బ్యాగ్‌ను పక్కన ఉంచిన సమయంలో, అక్కడే సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులు సోమవారం మధ్యాహ్నం ఆమెతో మాటలు కలిపి దృష్టి మరల్చి, హ్యాండ్‌బ్యాగ్‌ను అపహరించారు. ఈ ఘటనను గుర్తించిన బాధితురాలు వెంటనే పోలీసుల కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సంప్రదించారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే కమాండ్ కంట్రోల్ సిబ్బంది పెట్రోలింగ్ పోలీసులు అప్రమత్తమై చర్యలు చేపట్టి, నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి దొంగిలించిన హ్యాండ్‌బ్యాగ్, ఐదువేల రూపాయలు నగదు, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు తమిళనాడు వెల్లూరు జిల్లాకు చెందిన ఆనందన్ రమేష్ (42), తిరుచ్చి జిల్లా అరుణ్ కుమార్ విజయన్ అలియాస్ అరుణ్ (30), పల్నాడు జిల్లావాసి గోపు అఖిల్ (31)గా గుర్తించారు. కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేశారు.

కమీషనర్ కె.రామచంద్రమోహన్‌ను సత్కరిస్తున్న ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి, సహాయ కమీషనర్ తదితరులు

ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా పెన్నహోబిళ క్షేత్రం అభివృద్ధికి చర్యలు

● దేవాదాయ శాఖ కమీషనర్ కె.రామచంద్రమోహన్

ఉరవకొండ, జూన్ 1 ప్రభాతవార్త: లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్న ఎంతో ప్రసిద్ధి చెందిన పెన్నహోబిళ క్షేత్రాన్ని అటు ఆధ్యాత్మికంగా ఇటు పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఈ మేరకు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పలు సూచనలు చేశారని దేవాదాయ ధర్మాదాయశాఖ రాష్ట్ర కమీషనర్ కె.రామచంద్రమోహన్ తెలిపారు. సోమవారం మధ్యాన్నం ఆయన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో పర్యటించారు. కమీషనర్ ఆలయానికి చేరుకోగానే ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ అర్చకులతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. తొలుత లక్ష్మీనరసింహస్వామి వారికి దర్శించుకున్న కమీషనర్ ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించగా ఆయనకు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలను అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం కమీషనర్ కె.రామచంద్రమోహన్ దేవాదాయశాఖ కర్నూల్ డిప్యూటీ కమీషనర్ ఎం.రామాంజినేయులు, జిల్లా దేవాదాయశాఖ అధికారి గంజి మల్లికార్జున ప్రసాద్ తదితరులతో కలిసి ఆలయ పరిసరాలు, అభివృద్ధి పనులు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి తన వెంట ఉన్న దేవాదాయశాఖ ఇంజనీర్లకు పలు సూచనలు చేశారు. ఆలయ నాలుగు రాజగోపురాల పునః నిర్మాణం, ప్రకారము, సాలహారం, భక్తుల సౌకర్యార్థం నీటి వసతి కొరకు ఓవర్‌హెడ్ ట్యాంకులు, వసతి గదులు, మరుగుదొడ్ల తదితరాల నిర్మాణాలు చేపట్టడం కోసం నిశితంగా ఆయా అంశాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆలయానికి వచ్చే భక్తులు అత్యంత సౌకర్యవంతంగా, సంతృప్తికరంగా స్వామివారి దర్శనం కల్పించాల్సిన బాధ్యత మనపైనే ఉందని అందుకు తగ్గటు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ సిబ్బంది, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

పవిత్ర సంగమం హారతుల ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఇఓ

పవిత్ర సంగమ హారతుల ఏర్పాట్లు పరిశీలన

ఇంద్రకీలాద్రి, జూన్ 1 ప్రభాతవార్త: కృష్ణవేణీ నదీ నవహారతులు పునఃప్రారంభంపై ఇఓ వికె శీనా నాయక్ క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. సోమవారం ఇబ్రహీంపట్నంలోని పవిత్ర సంగమం వద్ద సిద్ధం చేస్తున్న ఏర్పాట్లు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 5నుండి కృష్ణవేణీ నది నవహారతులు పునఃప్రారంభం కానున్నాయి. ఇఓతో పాటు ఆలయ స్థానాచార్యులు వి శివప్రసాద్, వైదిక కమిటీ, అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీల్లో ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం

విజయవాడ, జూన్ 1 ప్రభాతవార్త: రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై ఇప్పటికే నిషేధం అమలులో ఉన్నప్పటికీ తొలివిడతగా 17 ప్రధాన కార్పోరేషన్‌లలో అత్యంత కఠినంగా నిషేధాన్ని అమలు చేయనున్నట్లు స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాబిరాం తెలిపారు. పర్యావరణానికి హాని కలిగిస్తున్న ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణ హితమైన ఉత్పత్తులను సామాన్యులకు అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. పర్యావరణానికి మేలు చేసే ఉత్పత్తుల తయారీదారులైన మెప్మా, సెర్ప్ సంస్థలను సమన్వయం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా డ్వాక్రా సంఘాలకు ఈబయోడిగ్రేడబుల్ ఉత్పత్తుల మార్కెటింగ్ బాద్యతలు అప్పగిస్తామన్నారు. స్వయం అనే బ్రాండ్ పేరుతో త్వరలో బయోడిగ్రేడబుల్ ఉత్పత్తులను ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా మార్కెట్‌లోకి విడుదల చేయనున్నట్లు చెప్పారు. వీటి విక్రయాల వల్ల పర్యావరణానికి మేలు కలగటంతోపాటు, మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయన్న ఆశాభావం వ్యక్తం చేసారు. ప్లాస్టిక్ నిషేధాన్ని అడ్డుపెట్టుకుని వ్యాపారులు ధరలను పెంచకుండా చర్యలు తీసుకుంటామన్నారు. స్వయం ఉత్పత్తుల్లో పూర్తిస్థాయి నాణ్యతా ప్రమాణాలు పాటించటంతోపాటు, సరసమైన ధరలకు విక్రయిస్తామన్నారు. ప్లాస్టిక్ స్థానంలో బయోడిగ్రేడబుల్ ఉత్పత్తులు తీసుకురావాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్టార్ హోటల్స్ అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షులు ఆర్.వి.స్వామి, విజయవాడ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామారావులు పూర్తి మద్దతు ప్రకటించారు. బయోడిగ్రేడబుల్ కవర్ల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు వాటిపై ఉన్న 18శాతం జిఎస్టీని 5శాతానికి తగ్గించాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో వినియోగిస్తున్న ప్లాస్టిక్ ఉత్పత్తుల్లో 90శాతం ఇతర రాష్ట్రాల నుండి వస్తున్నాయని, బయోడిగ్రేడబుల్ ఉత్పత్తులను రాష్ట్రంలోనే తయారు చేయగలిగితే ఆదాయం రావటంతోపాటు, యువతకు ఉద్యోగాలు లబిస్తాయని తెలిపారు.

2-6Pg8exHMNWJQE.qxd:2-6Pg8exHMNWJQE.qxd 1/1/02 8:24 AM Page 1

దక్షిణ కొరియా ఫంక్షనల్ ఫుట్‌వేర్ సంస్థ షూఆల్స్ పెట్టుబడులు

● ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో సంస్థ ప్రతినిధుల సమావేశం

విజయవాడ, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలపై ప్రముఖ దక్షిణ కొరియా ఫంక్షనల్ ఫుట్‌వేర్ సంస్థ షూఆల్స్ ప్రతినిధులతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమావేశమై చర్చలు జరిపారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, ఉపాధి అవకాశాల కల్పన, ఫుట్‌వేర్, ఆరోగ్య సంబంధిత ఉత్పత్తుల తయారీ రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అనుకూల పారిశ్రామిక వాతావరణం, మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ ఫంక్షనల్ ఫుట్‌వేర్ బ్రాండ్ షూఆల్స్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి వ్యక్తం చేయగా, పరిశ్రమల స్థాపనకు అవసరమైన సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుందని మంత్రివర్యులు హామీ ఇచ్చారు. ఈ పెట్టుబడులు రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు పెరుగుతుందని, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడనున్నాయని పేర్కొన్నారు.

ఇకనైనా రెచ్చగొట్టే కుట్రలను వైసిపి వీడాలి: మంత్రి అనగాని

విజయవాడ, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఇకనైనా కుల, మత, విద్వంసాలు, రెచ్చగొట్టే కుట్రలను వైసిపి వీడాలని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. నంద్యాలలో వైఎస్సార్ విగ్రహం ధ్వంసం ఘటనపై ఆయన మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్ విగ్రహాన్ని వైసిపి వాళ్లే ధ్వంసం చేసి టిడిపిపై నెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగించేందుకు వైకాపా కుట్రలు చేస్తోందన్నారు. దుష్ప్రచారాలు చేయడమే వైసిపి నాయకుల పనిగా పెట్టుకున్నారు. వైసిపి నాయకుడు జంబులయ్యనే విగ్రహాన్ని ధ్వంసం చేసినట్లు తేలింది. ఈ కుట్రలో టీడీపీని ఇరికించేందుకు వైసిపి ప్రయత్నం చేసింది. విగ్రహ ధ్వంసం కుట్ర బహిర్గతం కాగానే దృష్టి మళ్లించడానికి డీఎస్సీపై పడ్డారు. యువత బాగుపడకూడదని కుట్రతో డీఎస్సీపై గొడ్డలి పార్టీ అసత్య ప్రచారం చేస్తోందని అవినీతి బయట పడే కొద్దీ గొడ్డలి పార్టీ అధినేతలో ఆక్రోశం పెరుగుతోంది. ఎన్ని డైవర్షన్ రాజకీయాలు చేసినా మీ అవినీతికి శిక్షలు తప్పవు. పీపీలు, పీపీల బినామీలు బాగోతమంతా బయటపెట్టి తీరుతాం అని మంత్రి అన్నారు.

పెట్రో ఉత్పత్తుల ధరలు తగ్గించేందుకు చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి పెంచాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

విజయవాడ, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పదే పదే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను అధికంగా పెంచి ప్రజలపై గుదిబండ వేసిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య తీవ్రంగా విమర్శించారు. ధరలను తగ్గించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈశ్వరయ్య నేడొక ప్రకటన విడుదల చేశారు. గత 15 రోజుల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలను నాలుగుసార్లుగా రూ.8లు పెంచి, ప్రజల నడ్డి విరిచింది. విపరీతంగా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలతో రవాణా ఖర్చులు, నిత్యవసర వస్తువుల ధరలతో సహా పలు వస్తువుల ధరలు పెరిగి జనజీవనం అస్తవ్యస్తమవుతుంది. డీజిల్ ధరలు పెరిగాయనే కారణంగా ఏపిలో ఆర్టీసి బస్సు చార్జీలను పెంచేందుకు ఉద్యుక్తమవుతోందన్నారు.

చెస్ టోర్నీ ఆరంభం

విజయవాడ, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: అంతర్జాతీయ ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్‌ను విట్ క్యాంపస్‌లో డిజిపి హరీష్‌కుమార్ గుప్తా.. ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విట్, ఎపి చెస్ అసోసియేష్ సంయుక్తంగా టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. అమరావతి దేశ విదేశాల చెస్ మేధావుల కలయికకు వేదికగా నిలుస్తోందన్నారు. ఇది కేవలం క్రీడా పోటీ కాదు.. క్రమశిక్షణ, మేధస్సు, ప్రతిభకు వేడుక అన్నారు. చెస్ భారతదేశంలో పుట్టి ప్రపంచాన్ని చుట్టివచ్చి మళ్లీ అమరావతిలో అంతర్జాతీయ స్థాయిలో వెలుగొందుతోందన్నారు. స్వర్ణాంధ్ర2047, వికసిత్ భారత్ లక్ష్యాలకు చెస్ ప్రతీకగా నిలుస్తోంది. అమరావతిలో తొలి ఫిడే (సీ.దిని) చెస్ ఈవెంట్ నిర్వహణ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్న భారతదేశానికి నిదర్శనం అన్నారు. ఈ టోర్నమెంట్‌లో భవిష్యత్ గ్రాండ్‌మాస్టర్లు, ప్రపంచ ఛాంపియన్లు కనిపిస్తున్నారని డిజిపి వ్యాఖ్యనించారు. ఆంధ్రప్రదేశ్‌లో చెస్‌కు అనుకూలమైన ఎకోసిస్టమ్‌ను నిర్మించి భవిష్యత్ ఛాంపియన్లకు కేంద్రంగా తీర్చిదిద్దాలి అన్నారు. అమరావతి కేవలం పరిపాలనా రాజధాని కాదు.. భవిష్యత్తు జ్ఞాననగరం రానున్న సంవత్సరాల్లో అమరావతి ప్రపంచ స్థాయి నాలెడ్జ్ సిటీగా రూపుదిద్దుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌ను బ్రాండ్‌గా తీర్చిదిద్దినట్లే.. అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా అభివృద్ధి చేస్తున్నారు.

డిఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలి

తిరుపతి, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: డిఎస్సీ నియామక ప్రక్రియలో జరిగిన అవకతవకలను ఖండిస్తూ, అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలనిడిమాండ్ చేస్తూ తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఉదయ్ వంశీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించారు. వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర రెడ్డి సూచనలతో, రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్, తిరుపతి నియోజకవర్గ సమన్వయ కర్త భూమన అభినయ్ రెడ్డి నేతృత్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. డిఎస్సీ అభ్యర్థుల భవిష్యత్తుతో ఆటలాడే విధానాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. యువతకు న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు దినేష్ రాయల్, సత్తి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రజాభాగస్వామ్యముండాలి

● యునిడో ఎస్ఐఎపి ముగింపు సదస్సులో వక్తలు ● పట్టణాభివృద్ధి నిపుణులు, మున్సిపల్ కమీషనర్లు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు హాజరు

విజయవాడ (కార్పొరేషన్), జూన్ 1 ప్రభాతవార్త: విజయవాడ నగరపాలక సంస్థ సహకారంతో ఐక్య రాజ్య సమితి పారిశ్రామికాభివృద్ధి సంస్థ, గ్లోబల్ ఎన్విరాన్‌మెంట ఫెసిలిటీ, కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్‌ల సంయుక్త అధ్వర్యంలో నిర్వహిస్తున్న సెస్టనబుల్ సిటీస్ ఇంటగ్రేటెడ్ అప్రోచ్ పైలెట్ ముగింపు సదస్సు సోమవారం విజయవాడలోని లెమన్ ట్రీ ప్రీమియర్ హోటల్‌లో ఘనంగా ప్రారంభమైంది. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విధాన రూపకర్తలు, పట్టణాభివృద్ధి నిపుణులు, సాంకేతిక నిపుణులు, నగర పాలక సంస్థ ప్రతినిధులు సహా 120 మందికి పైగా రెండు రోజుల సదస్సులో పాల్గొనా న్నరు. పట్టణ సుస్థిరత, వాతావరణ చర్యల పురోగతితో అనే అంశంపై జరుగుతున్న ఈ సరస్సును గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ సురభి మాలిక్ ప్రారంభించారు. విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్ర, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కె.మయూర్ అశోక్, పురపాలక శాఖ కమీషనర్, డైరెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమాం (వర్చువల్‌గా), ఎన్ఐయూఏ డైరెక్టర్ డాక్టర్ డెటోలినా కుండు, ఎన్ఐయూఏ రిసోర్స్ అండ్ వేస్ట్ విభాగాధిపతి పరమితా దత్తా డే, ఐసీఎల్ఈఐ సౌత్ ఏషియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇమాని కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యునిడో సబ్ రీజినల్ ఆఫీసర్ డైరెక్టర్ క్రిస్టియానో పసిని, యునిడో ప్రధాన కార్యాలయం వియన్నాకు చెందిన రికార్డో సావిగ్లియానో, జీఈఎఫ్ సెక్రటేరియట్ సస్టైనబుల్ సిటీస్ ప్రోగ్రాం లీడ్ అలోక్ బర్నివాల్ వీడియో సందేశాల ద్వారా సుస్థిర పట్టణాభివృద్ధికి సమిష్టి కృషి అవసరాన్ని వివరించారు. అనంతరం యునిడో సీనియర్ టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ నంద్‌పాల్‌సింగ్, నేషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ దీపికా లేలే స్క్రాప్ ప్రాజెక్ట్ ప్రయాణం, సాధించిన విజయాలు, పట్టణ వాతావరణ చర్యలలో అందించిన సేవలపై సమగ్ర ప్రెజెంటేషన్ అందించారు. ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర మాట్లాడుతూ పట్టణాల సుస్థిర అభివృద్ధి కోసం స్థానిక సంస్థలు విన్నూత్న కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. సదస్సు తొలిరోజున వేస్ట్ మేనేజ్‌మెంట్ అండ్ డీకార్బనైజింగ్ సిటీస్' అంశంపై నిర్వహించిన ప్యానెల్ చర్చలో నిపుణులు, పట్టణ ఘన వ్యర్థాల నిర్వహణ, కార్బన్ ఉద్గారాల తగ్గింపు, తక్కువ కార్బన్ ఆధారిత అభివృద్ధి విధానాలపై విస్తృతంగా చర్చించారు. పట్టణ సుస్థిరతకు సంబంధించిన పలు కీలక అంశాలపై మరిన్ని శాంసేతిక సమావేశాలు, చర్చలు కొనసాగాయి. ఈ సదస్సు ద్వారా దేశవ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థల మధ్య ఉత్తమ పద్ధతుల మార్పిడి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన, వాతావరణ మార్పులకు అనుగుణమైన చర్యల అమలు మరింత బలోపేతం అవుతుందని అధికారులు తెలిపారు.

స్వచ్ఛ ఇంధన పురోగతిలో ఎపి కీలక పాత్ర

ట్రాన్స్‌కో జెఎండి డైరెక్టర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్ర

విజయవాడ, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: దేశంలో స్వచ్ఛ ఇంధన రంగ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగం కీలక పాత్ర పోషిస్తోందని ఏపీ ట్రాన్స్కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సూర్య సాయి ప్రవీణ్‌చంద్ర తెలిపారు. 2025 ఐఎఎస్ బ్యాచ్ అండర్ ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్లకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవరం విద్యుత్ సౌధలో రాష్ట్ర ఇంధన రంగంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌చంద్ర మాట్లాడుతూ ఆర్థికాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, పారిశ్రామిక వృద్ధి, వ్యవసాయ ఉత్పాదకత పెంపు, విపత్తు నిర్వహణ సామర్థ్యాల బలోపేతానికి నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అత్యంత కీలకమని వివరించారు. విద్యుత్ అనేది కేవలం ఒక మౌలిక సదుపాయ సేవ మాత్రమే కాకుండా, సమగ్ర అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యుత్ రంగ ప్రాజెక్టుల అమలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, పారిశ్రామిక పెట్టుబడులకు సహకారం, ప్రభుత్వ సంక్షేమ పతకాల అమలు, విపత్తుల సమయంలో సమన్వయం వంటి అంశాల్లో జిల్లా పరిపాలన కీలక బాధ్యతలు నిర్వహిస్తోందని తెలిపారు. విద్యుత్ రంగంపై విస్తృత దృక్పథాన్ని వివరిస్తూ 532 గిగావాట్లకు పైగా స్థాపిత సామర్థ్యంలో భారతదేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి దేశంగా ఎదిగిందని చెప్పారు. అలాగే, వాతావరణ మార్పుల నివారణ లక్ష్యాలకు అనుగుణంగా 50 శాతానికి పైగా నాన్‌ఫాసిల్ ఇంధన ఆధారిత విద్యుత్ సామర్థ్యాన్ని దేశం ఇప్పటికే సాధించిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ డిమాండ్ వేగంగా పెరుగుతోంది. 2025–26 ఆర్థిక సంవత్సరంలో సుమారు 780000 మిలియన్ యూనిట్లుగా చేరుకునే అవకాశముందని అంచనాలు సూచిస్తున్నాయని వెల్లడించారు. ఏపీ జెన్కో ట్రాన్కో డిస్కాంట్లు లు ఎన్ఇడిసిఎపి సంస్థలు కలిసి దాదాపు 214000 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యాన్ని నిర్వహిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 2.03 కోట్లకు పైగా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలను అందిస్తున్నాయని తెలిపారు.

అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

● రూ.80 లక్షల విలువ గల చోరీ సొత్తు స్వాధీనం

శ్రీకాకుళం, జూన్ 1 ప్రభాతవార్త: శ్రీకాకుళం జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఇటీవల జరిగిన వరుస దొంగతనాల కేసులను కాశీబుగ్గ పోలీసులు సమర్థవంతంగా ఛేదించి ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి భారీ మొత్తంలో చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా జిల్లా, ఇంగ్లీష్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన గోయస్పూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ మీజాన్ (36) మహమ్మద్ హసన్ (26)లు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి 12 తులాల బంగారు ఆభరణాలు, 20 కిలోల వెండి ఆభరణాలు, రూ.1,09,350 నగదు, సుమారు రూ.1 లక్ష విలువైన మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం చోరీ సొత్తు విలువ సుమారు రూ.80 లక్షలు ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసుల ఛేదనలో కాశీబుగ్గ పోలీస్ సిబ్బంది అత్యంత చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అరెస్టు చేయడంలో విశేష ప్రతిభ కనబరిచారు. కేసును చేధించి నిందితులను అరెస్ట్ చేయడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

● ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్

తిరుపతి, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఎస్‌పిడిసిఎల్ పరిధిలో విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యతనిస్తున్నామని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ ఎస్‌పిడిసిఎల్ సిఎండి కార్యక్రమానికి 57 వినతులు అందాయి. ఈ కార్యక్రమం ద్వారా పలువురు విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసమే ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ద్వారా నమోదయ్యే సమస్యల్ని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912, 1800 425 155333కు కాల్ చేయడం, వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ఎస్‌పిడిసిఎల్ చాట్ బోట్ ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చి, పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు. డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి.అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ హెచ్ఆర్‌డి) కె.గురవయ్య, డైరెక్టర్/ఫైనాన్స్ కె.రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు కె.ఆదిశేషయ్య, జె.రమణాదేవి, ఆర్.పద్మ, ఎం.మురళికుమార్, ఎన్.శోభా వాలెంటీనా, ఎం.ఉమాపతి, కె.సంపత్‌కుమార్, సిహెచ్ రామ చంద్రరావు, ఎస్.రమణ, జనరల్ మేనేజర్లు సురేంద్ర రావు, చక్రపాణి, జగదీష్, భాస్కర్ రెడ్డి, లత, పిఆర్ఒ తోట మధుసూదన పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబుకు మరింత శక్తినివ్వమని వేడుకున్నా: స్పీకర్

తిరుమల, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయిందని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని కొనియాడారు. ఇందుకు మరింతగా సిఎంకు శక్తిని ప్రసాదించాలని శ్రీవారిని వేడుకున్నానన్నారు. తిరుమలలో సోమవారం ఆయన రాష్ట్ర రాజకీయాలు, తన భవిష్యత్తు కార్యాచరణపై అయ్యన్నపాత్రుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన వయస్సు పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో తన కుటుంబ సభ్యులకు కూడా రాజకీయంగా, పార్టీలో సేవ చేసే అవకాశం కల్పించాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజాసేవలో తన కుటుంబం కూడా భాగస్వామ్యం కావాలని అయ్యన్న పాత్రుడు ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని తెలిపారు. పెళ్లి రోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నానని చెప్పారు. స్వామివారి ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. తిరుమలేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనానంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

పరశురామేశ్వరుని సేవలో స్పీకర్

శ్రీకాళహస్తిరూరల్, జూన్ 1 ప్రభాతవార్త: ఏర్పేడు మండలం గుడిమల్లంలోని అనందవల్లి సమేత పరశురామేశ్వరాలయాన్ని స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు సోమవారం కుటుంబసభ్యులతో పూజలకు వచ్చారు. వారికి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ బత్తల గిరి నాయుడు స్వాగతం చెప్పారు. ఆలయంలోని స్వామి అమ్మవార్లను దర్శించుకున్న వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఇఓ మునిశేఖర్ చైర్మెన్ గిరినాయుడులు ఆలయ చరిత్రను తెలిపే ప్రత్యేక పుస్తకాన్ని అందించారు. ఆయనతో పాటు ఆయన కుమారుడు చింతకాయల విజయ్‌కుమార్ ఉన్నారు. కమిటి సభ్యులు పల్లం రాజకుమార్ నాయుడు, వేదపండితులు వంశీకృష్ణ శర్మ తదితరులు ఉన్నారు.

గరుడునిపై కల్యాణ వెంకన్న అభయం

తిరుమల, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిజిల్లా నారాయణవనంలోని పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో సోమవారం రాత్రి గరుడవాహన సేవ అత్యంతంవేడుకగా జరిగింది. కైంకర్యాలు ముగించుకున్న స్వామివారు తనకెంతో ఇష్టమైన గరుడునిపై కొలువుదీరి ఆలయ మాఢవీధుల్లో విహరించారు. శోభాయమానంగా విశేషాభరణాలంకృతుడైన కల్యాణ వెంకన్న కలియుగంలో భక్తుల పాపాలను తొలగించేందుకు వస్తున్నానని తెలియజేశారు. 108 దివ్యదేశాలలో గరుడవాహన సేవకు ఎంతో విశిష్టత ఉంది. కాగా ఉదయం స్వామి మోహినీ అలంకారంలో పల్లకిపై దివ్యంగా విహరించి భక్తులకు కనువిందు చేశారు. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి స్వామివారి దివ్య మంగళ రూపాన్ని దర్శించుకుని పులకించిపోయారు. సూపరింటెండెంట్ శ్రీనివాసులు రెడ్డి, ఆలయ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

తిరుపతి- రక్సౌల్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

తిరుపతి, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి– రక్సౌల్ మధ్య నడిచే ఎక్స్‌ప్రెస్ రైలును సోమవారం ఉదయం తిరుపతి రైల్వే స్టేషన్‌లో తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి, ఎమ్మెల్యే శ్రీనివాసులు ప్రారంభించారు. రైల్వేస్టేషన్ డైరెక్టర్ మోహన్ కృష్ణ పాల్గొన్నారు. గతంలో ప్రత్యేక రైలుగా నడిచిన ఈ సేవను ఇప్పుడు శాశ్వత ఎక్స్‌ప్రెస్ రైలుగా ప్రవేశపెట్టారు. తిరుపతి నుంచి రేణిగుంట, కడప, గుంతకల్, సికింద్రాబాద్, బిలాస్‌పూర్, రాంచీ మార్గాల మీదుగా సుమారు 2,795 కిలోమీటర్లు, 59 గంటలు ప్రయాణించి రక్సౌల్ చేరుకుంటుంది.

ఈ సందర్భంగా డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఇన్‌చార్జ్ స్టేషన్ డైరెక్టర్ మోహన కృష్ణ మాట్లాడుతూ ఉత్తర, మధ్య భారత రాష్ట్రాల నుండి తిరుపతికి వచ్చే యాత్రికులకు ఈ రైలు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని, గతంలో నడిచిన ప్రత్యేక రైలుతో పోలిస్తే రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైలులో టికెట్ చార్జీలు తక్కువగా ఉండటంతో ప్రయాణికులకు ఆర్థికంగా కూడా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ మండల వాణిజ్య అధికారి, స్టేషన్ డైరెక్టర్ మోహనకృష్ణ, ఏఎస్‌సి రాజగోపాల్ రెడ్డి, స్టేషన్ మేనేజర్ చిన్న రెడ్డప్ప, కమర్షియల్ విభాగం సిసిఐ శ్రీకాంత్, తిరుపతి స్టేషన్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

తిరుమల సమాచారం

టిటిడి ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.11 లక్షలు విరాళం

తిరుమల, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి నిర్వహిస్తున్న పథకాలు, ట్రస్ట్‌లలో దాతలు తమవంతుగా విరాళాలందిస్తున్నారు. దుబాయ్‌కు చెందిన మనోజ్, నేహా దాతలు టిటిడి వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు సోమవారం రూ.11 లక్షలు విరాళంగా అందించారు. దాతలు హైదరాబాద్‌లో టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడును కలసి విరాళం డిడిని అందజేశారు.

తిరుమల ఘాట్‌లో తప్పిన ప్రమాదం

తిరుమల, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల నుండి తిరుపతికి వేళ్ళే మొదటిఘాట్‌లో సోమవారం ఆర్టీసి బస్సును వ్యాన్ ఢీ కొంది. ఘాట్‌లో వాహనాలు ఒకటి వెనుక ఒకటి రావడంతో జరిగిన ప్రమాదంలో ప్రాణనష్టం జరగకపోయినా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. 12వ మలుపు వద్ద ఆర్టీసి బస్సును యాత్రికుల వాహనం ఢీకొంది. పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది చేరుకుని వాహనాలను పక్కకు తీయడంతో ట్రాఫిక్ సమస్య తొలగించారు. వాహనాలు రాకపోకలు సాగించాయి.

తిరుమలలో జోరువాన...

తిరుమల, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: నైరుతి రుతుపవనాల ప్రభావంతో సోమవారం మధ్యాహ్నం, సాయంత్రం తిరుమలలో వర్షం కురిసింది. గత రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు సోమవారం ఉదయం నుండి వాతావరణంలో మార్పుతో మధ్యాహ్నం చల్లటిగాలులు వీచి జోరువాన కురవడంతో భక్తులూ ఆనంద పరవశులయ్యారు. సాయంత్రం మొదలైన వాన రాత్రి కూడా చిరుజల్లులు పడుతూనే ఉంది. కురిసిన వరదనీటికి ఆలయం పరిసరాలు, ఘాట్‌రోడ్లు జలమయంగా మారాయి. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరుకోవాల్సి వచ్చింది. చిన్నపిల్లలు, వృద్ధులు గదుల నుండి బయటకు రావాలంటే ఇబ్బందులు పడ్డారు.

కార్వేటినగరం వేణుగోపాలస్వామి 6 నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు

తిరుమల, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి అనుబంధంగా ఉన్న చిత్తూరు జిల్లా కార్వేటినగరంలో రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 6 నుండి 14 వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నారు. ఈ బ్రహ్మోత్సవాల గోడపత్రికలు, బుక్‌లెట్‌ను సోమవారం టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర టిటిడి పరిపాలనా భవనంలో ఆవిష్కరించారు. ఈ ఉత్సవాలకు ముందుగా నేడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, జూన్ 5న అంకురార్పణం నిర్వహించి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. జూన్ 6న ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. జూన్ 9న సాయంత్రం స్వామివారి కల్యాణోత్సవం, జూన్ 10న గరుడసేవ, జూన్ 13న వైభవంగా రథోత్సవం నిర్వహించ నున్నారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టిటిడి అన్ని విభాగాల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు ఇఒ రవిచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ ఇన్‌స్పెక్టర్ చెంగల్రాయులు తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.114 కోట్లు

● 25.45లక్షల మంది భక్తులకు దర్శనం ● మేలో రికార్డు స్థాయిలో గణాంకాలు

తిరుమల, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: అసలే వేసవి సెలవులు, ఆపై కొనసాగుతున్న విపరీత భక్తుల రద్దీతో అటు శ్రీవారి దర్శనం ఇటు కానుకల ద్వారా హుండీ ఆదాయం కూడా గణనీయంగా నమోదైంది. గడచిన మే నెలలో 25.45లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ.114 కోట్లు చేకూరింది. మే నెలలోనూ హుండీ ఆదాయం వందకోట్ల రూపాయలు పైగానే రికార్డు చేకూరింది.

మే నెలలో విద్యా సంస్థలకు వేసవి సెలవులు కావడంతో దేశవిదేశాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. 24న 98,058 మంది భక్తులు దర్శనం చేసుకోగా 23న 97,561 మంది, 30న 92,010 మంది భక్తులు, మే 2న 91,005 మంది, 12న 91,020 మంది, 31న 90,826 మంది భక్తులకు మహాలఘులో ఏడుకొండల స్వామి దర్శనం చేయించారు. మే 16న 90,011 మంది, 26న 89,403 మంది, 25న 89,399 మంది, 22న 87,689 మంది, 20న 86,315 మంది, మే 3న 83,091 మంది భక్తులు ఇలా సరాసరి రోజువారీగా 80వేల మంది వరకు భక్తులకు ప్రశాంతంగా శ్రీవారి దర్శనం కల్పించారు. 16లక్షల మంది పైగా తలనీలాలు సమర్పించుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. మే నెలలో శ్రీవారి దర్శనాలు, హుండీ ఆదాయం, తలనీలాల సమర్పణలో కొత్త రికార్డులు నమోదైనట్లు టిటిడి గణాంకాలు వెల్లడిస్తున్నాయి. భక్తుల రద్దీకి అనుగుణంగా టిటిడి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ముఖ్యంగా సర్వదర్శనం భక్తులు వేచి ఉండే కంపార్ట్‌మెంట్లలో నిరంతరాయంగా తాగునీరు, పాలు, అన్నప్రసాదాలు అందించి వారికి ఇబ్బంది కలగకుండా చూసింది. స్వామి వారిపై తమకున్న భక్తిని భక్తులు కానుకల రూపంలో చెల్లించుకున్నారు. మే నెలలో శ్రీవారి హుండీ ద్వారా రికార్డు స్థాయిలో రూ.114 కోట్ల ఆదాయం లభించింది. నగదుతో పాటు బంగారం, వెండి ఆభరణాలను కూడా భక్తులు పెద్దఎత్తున సమర్పించారు. మే నెలలో వరుసగా 2వ తేదీ రూ.5.06 కోట్లు, 27న రూ.4.99 కోట్లు, 25న రూ.4.92 కోట్లు, 18న రూ.4.41 కోట్లు, మే 21న రూ.4.35 కోట్లు, 22న రూ.4.29 కోట్లు హుండీ కానుకలు లభించాయి. 26న రూ.4.14 కోట్లు, 24న రూ.4.09 కోట్లు, 31న 3.99 కోట్లు, 8న రూ.3.90 కోట్లు, 17న రూ.3.54 కోట్లు ఇలా వరుసగా 3.50కోట్ల రూపాయలుపైగానే హుండీకి కానుకలు రూపంలో రావడం విశేషం. రానున్న జూన్ నెలలోనూ ఇదే రీతిలో ఆదాయం రావచ్చని టిటిడి వర్గాల అంచనా.

ఘంటసాలకు పుష్పాంజలి

తిరుపతి, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతిలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వివి మహల్ రోడ్‌లోని ఘంటసాల విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఘంటసాల అభిమాని వెంకట్రావుని ఘనంగా సత్కరించారు. తన గానామృతంతో తెలుగు ప్రజలను ఉర్రూతలూగించిన ఘంటసాలను స్మరించుకోవడం ప్రతి తెలుగువారి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, సభ్యులు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు, చిత్రపు హనుమంతరావు, ఘంటసాల అభిమానులు కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, పోలే జనార్ధన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, టీచర్ తిరుమలయ్య, గోవిందు, పురోహితుడు సురేష్ స్వామి, తులసిరామ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

22న గోవిందరాజస్వామి ఆలయంలో పుష్పయాగం

తిరుమల, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి గోవిందరాజ స్వామి ఆలయంలో ఈనెల 22వ తేదీ సోమవారం పుష్పయాగ మహోత్సవం వేడుకగా జరగ నుంది. ఇందుకు 21వ తేదీ ఆదివారం రాత్రి అంకురార్పణ చేస్తారు. 22వ తేదీ పుష్పయాగం సందర్భంగా గోవిందరాజస్వామి ఆలయంలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత గోవింద రాజస్వామి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం నిర్వహి స్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 5 గంటల వరకు వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఆ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో గోవిందరాజస్వామి భక్తులకు దర్శనమిస్తారు.

02-06pg10exHMNWJQE.qxd:02-06pg10exHMNWJQE.qxd 1/1/02 7:31 AM Page 1

ఏజ్ చిన్నది.. గేమ్ పెద్దది

* ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ
* ఆరెంజ్ క్యాప్ (హైఎస్ట్ రన్స్)
* సీజన్ సూపర్ స్ట్రైకర్
* సీజన్ అత్యధిక సిక్సర్లు
* ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్
* మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్

ఈ ట్రోఫీలన్నింటి కోసం బీరువా కావాల్సి వస్తుందేమో.. అహ్మదాబాద్ ఫైనల్ వేదికలో వైభవ్ సూర్యవంశీని ఇంటర్వ్యూ చేస్తూ రవిశాస్త్రి చేసిన సరదా వ్యాఖ్య. ఇదే నిజం కూడా. రాజస్థాన్ రాయల్స్ ఫైనల్ ఆడకపోయినా వండర్ కిడ్ క్రేజ్ మాత్రం తగ్గలేదు. అవార్డుల పంట పండింది. ఆర్సీబీ విజేతగా నిలిచిన తర్వాత జరిగిన ప్రైజ్ సెర్మనీలో ఈ కుర్రాడే కేంద్ర బిందువుగా మారాడు. ఈ సీజన్ మొత్తానికి అత్యంత ప్రతిభావంతుడైన ఆటగాడిగా ఎంపికై అందరి ప్రశంసలు అందుకున్నాడు. ఈ ఒక్కటితోనే సరిపెట్టకుండా ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీ, టోర్నీలో అత్యధిక పరుగులు చేసే ప్లేయర్‌కిచ్చే ఆరేంజ్ క్యాప్, సీజన్ సూపర్ స్ట్రయికర్, సీజన్ అత్యధిక సిక్సర్లు,మోస్ట్ వాల్యుబుల్ పేయర్ అవార్డులూ గెలుచుకుని మహా మహా ఆటగాళ్లే నోరేళ్లబెట్టేలా చేశాడు. అంతేకాదు యూనివర్సల్ బాస్‌నే మించిపోయి యూనివర్సల్ బేబీ బాస్‌గా కితాబు అందుకుంటున్నాడు వైభవ్.

(వార్త క్రీడా విభాగం)

ఇండియన్ ప్రీమియర్ లీగ్ రెండు నెలల పాటు క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించింది. ఆర్సీబీ వరుసగా రెండోసారి ట్రోఫీని కైవసం చేసుకోవడంతో ఐపీఎల్ 2026 సీజన్ ఎంతో ఉత్కంఠభరితంగా ముగిసింది. ఈ సీజన్‌లో సీనియర్ ఆటగాళ్లు తమ అనుభవంతో రాణించినప్పటికీ, కొంతమంది యువ ఆటగాళ్లు మాత్రం అసాధారణ ప్రదర్శనతో లీగ్‌ను శాసించారు. అత్యధిక పరుగుల ఛేజింగ్‌లు, వివాదాలు, రికార్డులతో సాగిన ఈ సీజన్.. భారత క్రికెట్‌కు ఎంతోమంది భవిష్యత్తు స్టార్లను పరిచయం చేసింది. అందులో అగ్రస్థానంలో ఉంటాడు యూనివర్సల్ బేబీ బాస్ వైభవ్ సూర్యవంశీ.

ఈ 15 ఏళ్ల క్రికెట్ వండర్ ఆడింది ఐపీఎల్ రెండో సీజన్ అయినా టోర్నీ ఆద్యంతం అందరి చూపు వైభవ్‌పైనే. ఐపీఎల్ 2026 సీజన్‌కు అసలైన బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచాడు. అందరీ అంచనాలను నిలబెడుతూ ఐపీఎల్ సీజన్ ఆద్యంతం అలరించాడు. 237.31 మైండ్ బ్లోయింగ్ స్ట్రైక్ రేట్‌తో ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోశాడు. జస్ప్రీత్ బుమ్రా, ప్యాట్ కమిన్స్, భువనేశ్వర్, మిచెల్ స్టార్క్, సునీల్ నరైన్, కగిసో రబాడా వంటి ప్రపంచ స్థాయి బౌలర్ల లైన్ అండ్ లెంగ్త్‌ను దెబ్బతీస్తూ పవర్‌ప్లేలో వైభవ్ ఆడిన ఇన్నింగ్స్‌లు ఈ సీజన్‌కే హైలైట్‌గా నిలిచాయి. ఈ సీజన్‌లో ఏకంగా 776 పరుగులు సాధించాడు. విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, మిచెల్ మార్ష్, డేవిడ్ మిల్లర్, జోస్ బట్లర్ లాంటి దిగ్గజ ప్లేయర్లను వెనక్కి వైభవ్ సూర్యవంశీ ఆరంజ్ క్యాప్‌ను సొంతం చేసుకున్నాడు.

2025లో ఐపీఎల్ అరంగేట్రంలోనే సంచలన తారగా దూసుకు వచ్చాడు. అండర్-19 ప్రపంచకప్‌లో జోరు చూపిన వైభవ్ అదే మూమెంటమ్‌ను ఈ ఐపీఎల్ సీజన్ తొలిమ్యాచ్ నుంచే కొనసాగించాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 35 బంతుల్లోనే సెంచరీతో చెలరేగిన వైభవ్, మరో మూడుసార్లు సెంచరీల ఊపులో కనిపించాడు. ముఖ్యంగా కీలకమ్యాచ్‌ల్లో వైభవ్ బ్యాటింగ్ పీక్‌కు చేరింది. గెలిస్తేనే ప్లే ఆఫ్‌కు చేరే మ్యాచ్‌లో 93రన్స్ సాధించాడు. ఇకనాకౌట్‌లో ఎస్ఆర్‌హెచ్‌పై మరింత విధ్వంసంసృష్టించాడు. 29 బంతుల్లోనే సెంచరీ ఫీట్ కొద్దిలో మిస్సయ్యాడు. ఇక గుజరాత్‌పై 96 రన్స్ సాధించాడు. ఈఐపీఎల్‌లో 327బంతులు మాత్రమే ఎదుర్కొని 776 రన్స్‌తో టాప్‌గా నిలిచాడు.

నార్వే చెస్‌లో గుకేశ్, దివ్యకు ఓటమి

ఓస్లో, జూన్ 1: నార్వే చెస్ టోర్నమెంట్ ఆరో రౌండ్‌లో భారత గ్రాండ్ మాస్టర్లు డి. గుకేశ్, దివ్య దేశ్‌ముఖ్ ఓటమిపాలయ్యారు. ప్రపంచ ఛాంపియన్ గుకేశ్... జర్మనీ గ్రాండ్‌మాస్టర్ విన్సెంట్ కీమర్ చేతిలో పరాజయం పొందగా, మహిళల విభాగంలో దివ్య దేశ్‌ముఖ్‌పై ప్రపంచ ఛాంపియన్ జూ వెన్‌జున్ విజయం సాధించింది. ఇక పురుషుల విభాగంలో మాగ్నస్ కార్ల్‌సెన్ ఎట్టకేలకు సంచలన విజయం సాధించాడు. అగ్రస్థానంలో ఉన్న అలీరెజా ఫిరౌజ్జాను ఓడించాడు. కాగా ప్రజ్ఞానందపై వెస్లీ సో గెలిచి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకున్నాడు. మహిళల విభాగంలో బిబిసారా ఆర్మాగెడాన్ విజయంతో 9.5 పాయింట్లతో మళ్లీ టాప్‌లో నిలిచింది. దివ్య దేశ్‌ముఖ్ 8.5 పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతోంది.

గత మ్యాచ్‌లో నెగ్గి టైటిల్ రేసులో నిలిచిన గుకేశ్‌కు ఆరో రౌండ్‌లో అనూహ్య ఓటమి ఎదురైంది. ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ గుకేష్‌ను విన్సెంట్ కీమర్ ఓడించడంతో మూడవ నిర్ణయాత్మక ఫలితం నమోదైంది. కీమర్ ఆట మధ్యలో ఆధిక్యాన్ని కొనసాగించి, తనకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్నాడు. ప్రపంచ ఛాంపియన్‌పై విలువైన విజయాన్ని నమోదు చేశాడు. ఆరవ రౌండ్ తర్వాత, నార్వే చెస్‌లో వెస్లీ సో ఆధిక్యంలో ఉండగా, అలీరెజా ఫిరౌజ్జా అతనికి సమీపంగా నిలిచాడు. దీంతో మొదటి స్థానం కోసం పోరు హోరాహోరీగా సాగుతోంది.

జీ నెట్‌వర్క్‌కు ఫిఫా ప్రపంచకప్ ప్రసార హక్కులు

న్యూఢిల్లీ, జూన్1: భారత్‌లో ఫిఫా ప్రపంచకప్ ఫుట్‌బాల్ మ్యాచ్‌ల ప్రసారాలకు లైన్ క్లియర్ అయింది. అమెరికా, కెనడా, మెక్సికో సంయుక్తంగా అతిమిస్తున్న ఫిఫా ప్రపంచ కప్ జూన్ 11 నుంచి ఆరంభం కానుంది. ఈ మెగా టోర్నీకి సంబంధించి భారత్‌లో ప్రసార హక్కులను జీ నెట్‌వర్క్ దక్కించుకుది. ఫిఫా ప్రపంచకప్ ఆరంభానికి 10 రోజుల ముందు ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా ఫిఫా ప్రపంచ కప్ మ్యాచ్‌లతో పాటు 2034 వరకు 38 ఫీఫా టోర్నీలకు సంబంధించిన మ్యాచ్‌లను జీ నెట్‌వర్క్ ప్రసారం చేయనుంది. ఈ విషయాన్ని జీ ఎంటర్‌టైన్‌మెంట్ అధికారికంగా వెల్లడించింది. 2026 ఫిఫి ప్రపంచకప్‌తో పాటు ఫిఫా మహిళల ప్రపంచకప్ 2027, ఫిఫా ప్రపంచకప్ 2030 సహా మిగతా ఈవెంట్లకు సంబంధించిన మ్యాచ్‌లను భారత్‌లో జీనెట్‌వర్క్ ప్రసారం చేస్తుందని తెలిపింది. 8ఏళ్ల కాలానికి ఒప్పందం విలువ కూడా భారీస్థాయిలోనే ఉండనుంది. దేశంలోని ప్రముఖ క్రీడా ప్రసార సంస్థ జియోస్టార్ ఈ హక్కుల కోసం సుమారు 20 మిలియన్ డాలర్లను ఆఫర్ చేసినట్లు సమాచారం. అయితే ఫీఫా ఈ బిడ్‌ను తిరస్కరించింది. సోనీ సంస్థ కూడా ఈ హక్కుల ప్యాకేజీపై చర్చలు జరిపింది. కానీ చివరికి అది బిడ్ సమర్పించలేదు. భారతీయ బ్రాడ్‌కాస్టర్లు ఈ హక్కులను కొనుగోలు చేయడానికి అంతగా ఆసక్తి చూపకపోవడానికి మ్యాచ్‌ల సమయాలే పెద్ద సమస్యగా మారాయి. మొత్తం 104 మ్యాచ్‌లు జరుగుతుండగా.. అందులో కేవలం 14మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం అర్ధరాత్రి లోపు ప్రారంభమవుతాయి. మిగిలినవన్నీ అర్ధరాత్రి దాటాక లేదా తెల్లవారుజామున ప్రారంభం కానున్నాయి.

ఫ్రెంచ్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్లో జ్వెరెవ్, జొడార్

పారిస్, జూన్ 1: ఫ్రెంచ్ ఓపెన్‌లో రెండో సీడ్, జర్మనీకి చెందిన అలెగ్జాండర్ జ్వెరెవ్.. వరుసగా ఆరో ఏడాది క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో 7-6 (7/3), 6-4, 6-1తో జెస్పర్ డి జాంగ్ (నెదర్లాండ్స్)పై గెలుపొందాడు. మొదటి సెట్‌లో ఇద్దరూ పోటాపోటీగా తలపడ్డా జ్వెరెవ్‌దే పైచేయి అయింది. తరువాతి రెండు సెట్లలో మాత్రం జ్వెరెవ్ దూకుడు ముందు జెస్పర్ నిలవలేకపోయాడు. డిఫెండింగ్ చాంపియన్ అల్కారాజ్(స్పెయిన్) గాయంతో ఈ టోర్నీకి దూరంగా ఉండటం... ప్రపంచ నంబర్‌వన్ యానిక్ సినెర్ (ఇటలీ) రెండో రౌండ్‌లో ఓటమి... మాజీ విజేత, సెర్బియా దిగ్గజం నోవాక్ జొకోవిచ్ మూడో రౌండ్‌లో వెనుదిరగడంతో... జ్వెరెవ్ టైటిల్ ఫేవరెట్‌గా అవతరించాడు. జ్వెరెవ్ తన స్థాయికి తగ్గట్టు ఆడితే గాండ్‌స్లామ్ టైటిల్ కల నిజమవుతుంది. 2025 ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో.. 2024 ఫ్రెంచ్ ఓపెన్‌లో... 2020 యూఎస్ ఓపెన్‌లో ఫైనల్ చేరిన జ్వెరెవ్ మూడుసార్లూ ఓడిపోయి రన్నరప్‌గా నిలిచాడు.

మరోవైపు స్పెయిన్ రైజింగ్ స్టార్ రాఫెల్ జొడార్ ఆడుతున్న రెండో గ్రాండ్‌స్లామ్ టోర్నీలోనే క్వార్టర్ ఫైనల్‌కు చేరాడు. ప్రిక్వార్టర్ ఫైనల్లో 19 ఏళ్ల జొడార్ 4-6, 4-6, 6-1, 6-2, 6-2తో పాబ్లో కరెనో బుస్టా (స్పెయిన్)పై గెలిచాడు. మిక్స్‌డ్ డబుల్స్ రెండో రౌండ్‌లో యూకీ బాంబ్రీ (భారత్)-అలెగ్జాండ్రా పనోవా (రష్యా) ద్వయం 1-6, 3-6తో డెసిరె క్రాసిక్ (అమెరికా)-నీల్ స్కుప్‌స్కీ (బ్రిటన్) చేతిలో ఓడారు.

యుద్ధభయాలతో నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

ముంబయి, జూన్ 1: భారతీయ స్టాక్ మార్కెట్లకు సోమవారం ట్రేడింగ్ భారీ నష్టాలను మిగిల్చింది. ఉదయం పూట అంతర్జాతీయ మార్కెట్ల మద్దతుతో 500 పాయింట్లకుపైగా లాభపడి సరికొత్త రికార్డుల వైపు పయనిస్తుందనుకున్న దలాల్ స్ట్రీట్ మధ్యాహ్నం మూడు గంటల సమయానికి పూర్తిగా తిరోగమించింది. చివరి గంటలో అమ్మకాల ఒత్తిడి ఒక్కసారిగా తీవ్రం కావడంతో మార్కెట్లు తమ లాభాలన్నింటినీ కోల్పోయి భారీ నష్టాలను చవిచూశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఇ సెన్సెక్స్, ఎన్ఎస్ఇ నిఫ్టీ రెండు సూచీలు కూడా నష్టాల్లోనే స్థిరపడ్డాయి.

ఉదయం 23,700 మార్కును తాకిన నిఫ్టీ ముగింపు సమయానికి 165.15 పాయింట్లు పతనమై 23,400స్థాయికంటే దిగువన ముగిసింది. సెన్సెక్స్ 508.40పాయింట్ల మేర పతనమైంది. మధ్యాహ్నం 3 గంటల తర్వాత మార్కెట్ ఇంతలా కుప్పకూలడానికి ప్రధానంగా పశ్చిమాసియా పరిణామాలు కారణమయ్యాయి. అమెరికా ఇరాన్ మధ్య శాంతి చర్చలు జరుగుతున్నాయనుకుంటున్న తరుణంలోనే, ఇరుదేశాలు పరస్పరం దాడులు

చేసుకోవడం అంతర్జాతీయంగా కలకలం రేపింది. ఇరాన్ రాడార్, డ్రోన్ కేంద్రాలపై అమెరికా దాడులు చేయగా దానికి ప్రతిగా కువైట్‌లోని అమెరికా ఎయిర్‌బేస్‌ను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ క్షిపణి దాడులు చేసినట్లు వచ్చిన వార్తలు ఇన్వెస్టర్లను భయాందోళనలకు గురిచేశాయి.

అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధరలు బ్యారెల్‌కు 93 డాలర్ల మార్కును తాకడం ద్రవ్యోల్బణ భయాలను మరింత పెంచింది. దీనికి తోడు గత శుక్రవారం ఏకంగా 21వేల కోట్ల రూపాయల విలువైన షేర్లను విక్రయించిన విదేశీ పెట్టుబడిదారులు, ఈ రోజు మధ్యాహ్నం తర్వాత కూడా లార్జ్‌క్యాప్ షేర్లలో తమ అమ్మకాలను పెంచేసారు. బిఎస్ఇలో1589షేర్లు పెరిగితే 2761 కంపెనీలు నష్టపోగా 207కంపెనీలు యధాతథంగా కొనసాగాయి. కంపెనీల్లోప్రధానంగా ఐటిసి 2.53శాతం, ఎల్అండ్‌టి 1.61శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 1.33శాతంనష్టపోయాయి. విదేశీ కరెన్సీ మార్పిడిలో డాలరుతో రూపాయి మారకం విలువలు 94.94 రూపాయలుగా చెలామణి అయింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు జూన్ ఐదు సెటిల్‌మెంట్ ధరలు 0.55శాతం క్షీణించి రూ.1,54,725గా కొనసాగాయి. ఇక కమోడిటీ మార్కెట్లలోబ్రెంట్ ముడిచమురు 2.91 డాలర్లు క్షీణించి బ్యారెల్‌కు 94.03 డాలర్లుగా కొనసాగింది. ఆటో మొబైల్ సేల్స్ కూడా ఆ కంపెనీల షేర్లకు మద్దతుగా నిలిచాయి. నిఫ్టీలో ఐటిసూచి 2.66శాతం పెరిగింది. టెక్ మహీంద్ర 3.71, ఇన్ఫోసిస్ 3.67, ఎల్‌టిఐఎం 3.65, పెర్సిస్టెంట్ సిస్టమ్స్ 3.57, కాఫోర్జ్ 2.55శాతం లాభాల్లో ముగిసాయి. ఎన్ఎండిసి కూడా 13.18శాతం షేర్లుపెరిగింది. వొకార్డ్ 5.98, ఇండో కౌంట్ ఇండస్ట్రీస్ 7.26శాతంచొప్పున పెరిగాయి.

మే నెలలో జీఎస్టీ వసూళ్లు రూ.1.94 లక్షల కోట్లు

న్యూఢిల్లీ, జూన్ 1: దేశంలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు నిలకడగా కొనసాగుతున్నాయి. 2026 మే నెలలో స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.1.94 లక్షల కోట్లుగా నమోదైనట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నేడు ప్రకటించింది. గత సంవత్సరం ఇదే నెలలో వసూలైన రూ.1.88 లక్షల కోట్లతో పోలిస్తే ఇది 3.2 శాతం అధికం. రీఫండ్‌లను సర్దుబాటు చేసిన తర్వాత నికర జీఎస్టీ ఆదాయం రూ.1.67 లక్షల కోట్లుగా ఉంది. ఇది గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 3.3 శాతం ఎక్కువ. ఏప్రిల్‌లో నమోదైన రికార్డు స్థాయి రూ.2.43 లక్షల కోట్ల వసూళ్లతో పోలిస్తే మే నెలలో ఆదాయం తగ్గింది. ప్రతి సంవత్సరం ఆర్థిక సంవత్సరం ముగింపు తర్వాత మే నెలలో వసూళ్లు తగ్గడం సాధారణమేనని అధికారులు చెపుతున్నారు. ఈసారి జీఎస్టీ వసూళ్లలో దిగుమతులు కీలక పాత్ర పోషించాయి.

దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన జీఎస్టీ ఆదాయం 2.6 శాతం తగ్గి సుమారు రూ.1.34 లక్షల కోట్లుగా నమోదు కాగా, దిగుమతులపై జీఎస్టీ వసూళ్లు 19.1 శాతం పెరిగి రూ.59,654 కోట్లకు చేరుకోవడం గమనార్హం. మే నెలలో మొత్తం రిఫండ్‌లు 2.6 శాతం పెరిగి రూ.27,281 కోట్ల రూపాయలుగా నమోదయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి రెండు నెలల్లో అంటే ఏప్రిల్, మేనెల స్థూల జీఎస్టీ వసూళ్లు 6.2 శాతం వృద్ధితో రూ.4.37 లక్షల కోట్లకు చేరాయి.

ఏప్రిల్ ఆర్థికలోటు రూ.3.62 లక్షల కోట్లు

న్యూఢిల్లీ, జూన్ 1: కేంద్ర ఆర్థికలోటు ఒక్క ఏప్రిల్‌నెలలోనే బడ్జెట్ అంచనాల్లో 21.4శాతానికి చేరింది. కాగ్ నివేదికలప్రకారం ఆర్థికలోటు 3.62 లక్షల కోట్లుగా ఉందని సోమవారం డేటా విడుదల చేసింది. గత ఆర్థికసంవత్సరంలోని గణాంకాలతో పోలిస్తే రెట్టింపుస్థాయికి ఆర్థికలోటు నమోదయింది. అమెరికా ఇరాన్ యుద్ధం సందర్భంగా పెరిగిన వ్యయాలే ఇందుకు కారణమని తెలుస్తోంది. పశ్చిమాసియా యుద్ధం ముడిచమురుధరలపై తీవ్ర ప్రభావంచూపించింది. చమురుధరలు ఒక్కసారిగా పెరిగాయి. ప్రభుత్వం కూడా విండ్‌ఫాల్ పన్నులను తగ్గించింది. చమురు కంపెనీలు, ప్రభుత్వం పెరిగిన ధరలను సాధ్యమైనంతగా ప్రజలపై భారం పడకుండా చూసాయి. చివరిరోజుల్లో మాత్రమే పెట్రోడీజిల్, ఎటిఎఫ్, గ్యాస్‌ధరలు పెంచాయి. ఇక రెవెన్యూ లోటు బడ్జెట్ అంచనాలతో పోలిస్తే 30.8శాతంగా ఉంది. అంటే రూ.1.82 లక్షల కోట్లుగా ఉంది. రెవెన్యూ వ్యయంలో జీతాలు, పింఛ్లు, వడ్డీచెల్లింపులు, సబ్సిడీలు వంటివి ఉంటాయి. ఇందుకుభిన్నంగా బడ్జెట్ అంచనాల్లో పొందుపరిచిన విధంగా పన్ను, పన్నేతర రాబడులు, గ్రాంట్లు వంటివి రెవెన్యూ రాబడులుగా ఉంటాయి. ఏప్రిల్‌లో 2.03 లక్షలకోట్లుగా ఉన్నాయి. అంటే బడ్జెట్ అంచనాల్లో 5.7శాతంగా ఉన్నట్లు తేలింది. మొత్తం వ్యయం కూడా బడ్జెట్ అంచనాల్లో 10.8శాతానికి చేరుకుని రూ.5.75 లక్షల కోట్లుగా ఉన్నాయి. ముగిసిన ఆర్థికసంవత్సరంలో ఆర్థికలోటు బడ్జెట్ లక్ష్యాల్లో 97.5శాతానికి చేరింది. కాగ్ లెక్కల ప్రకారంచూస్తే జిడిపిలో ఆర్థిక లోటు 4.4శాతంగా ఉంది. అంటే రూ.15.19 లక్షలకోట్లు, రెవెన్యూ లోటు రూ.18.20 లక్షల కోట్లుగా ఉంది. రెవెన్యూ రాబడులు గత ఏడాది రూ.338.60 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇక మొత్తం వ్యయం పరంగాచూస్తే రూ.490.52 లక్షల కోట్లు అని కాగ్ నివేదించింది.

పారిశ్రామిక ఉత్పత్తి సూచీ 4.9శాతంగా నమోదు

ముంబయి, జూన్ 1: భారత పారిశ్రామిక ఉత్పత్తిసూచీ ఏప్రిల్ నెలకుగాను 4.9శాతంగా నమోదయింది. గత ఏడాది ఇదే కాలానికి గాను 5.7శాతంగా నమోదయిన వృద్ధి ఈసారి వెనుకంజ వేసింది. 2022-23 సంవత్సరాన్ని ప్రామాణికంగా తీసుకుని సోమవారం ఉత్పత్తిసూచీ వివరాలను ప్రకటించింది. ఉత్పత్తిరంగంలో 6.2శాతంగా ఉంది. ఎన్ఎస్ఒ విడుదలచేసిన గణాంకాలను పరిశీలిస్తే ఐఐపి ఏప్రిల్‌నెలలో 118.9 పాయింట్లుగా ఉంది. గత ఏడాది ఇదే నెలలో 113.1 పాయింట్లతో పోలిస్తే గణనీయంగా పెరిగింది. విద్యుత్, గ్యాస్ రంగాల సూచీలు 125.5గా ఉన్నాయి. గత ఏడాది ఇదేనెలలో 119.6 పాయింట్లతో పోలిస్తే పెరిగింది. మంచినీటి సరఫరా, మురుగు నీటిశుద్ధి వ్యవస్థ, నీటిసంరక్షణ సూచీ 137.1 పాయింట్లనుంచి 146.1 పాయింట్లకుపెరిగింది. ఇక మైనింగ్ క్వారీయింగ్‌రంగాల్లో మాత్రం క్షీణించింది. 110.2 పాయింట్లనుంచి 104.6 పాయింట్లకు దిగజారింది. కేంద్ర అర్థగణాంకశాఖ, పథకనిర్వహణ మోస్పీ అంచనాలప్రకారం 23 ఉత్పత్తిరంగ గ్రూపులు సానుకూల వృద్ధిననమోదుచేసాయి. మోటారు వాహనాలు, ట్రైలర్లు, సెమి ట్రైలర్లు, విద్యుత్ సామగ్రి, ఇతర పరికరాలు వృద్ధిలో ఉన్నాయి. ఇక భారీ యంత్రాల తయారీ ఉత్పత్తి 16శాతం, ఇంటర్మీడియేట్ గూడ్స్ ఉత్పత్తి 7.7, మౌలికవనరులు, నిర్మాణరంగ ఉత్పత్తులు 7.1 శాతం, వినియోగరంగ ఉత్పత్తులు 4.3శాతం, నాన్ కన్స్యూమర్ ఉత్పత్తులు 2.8శాతం పెరిగాయి.

పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర

న్యూఢిల్లీ, జూన్ 1: వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎల్పీజీ సిలిండర్ల ధరలను ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు పెంచాయి. జూన్1 నుంచి ఈ కొత్తధరలు అమల్లోకి వచ్చాయి. ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌పై రూ. 42 పెరగడంతో రూ.3,113.50కి చేరింది. గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పులు చేయకపోవడం సామాన్య ప్రజలకు ఊరటనిచ్చింది. ఈధరలపెంపు ఇతర నగరాల్లోనూ వర్తిస్తుంది. కోల్‌కతాలో 19 కేజీల కమర్షియల్ సిలిండర్ ధర రూ.53.50 పెరిగి రూ. 3,255కి చేరుకుంది. తాజా పెంపుతో హైదరాబాద్‌లో వాణిజ్య సిలిండర్ ధర రూ.3294కు చేరింది. ఇక చెన్నైలో రూ.3232, పాట్నాలో 3322గా ఉంది. వీటితో పాటు ఢిల్లీలో 5 కేజీల ఫ్రీ ట్రేడ్ ఎల్పీజీ (ఎఫ్టీఎల్) సిలిండర్ ధర కూడా రూ.11 పెరిగి రూ. 821.50కి చేరింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

10లో

థాంక్యూ ఎంపీ శ్రీభరత్ సార్!

దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కి ఘన స్వాగతం

8లో

తిరుమల శ్రీవారి సేవలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు 26 వార్త

5 వేల కోట్లతో 'సిటీ ఎకనమిక్ రీజియన్'గా విశాఖ ఎంపిక

ఏపి బీజేపీ అధ్యక్షులు మాధవ్ హర్షం -ఏపీ అభివృద్ధికి కేంద్రం అందిస్తున్న సహాయానికి కృతజ్ఞతలు..

విశాఖపట్నం, ప్రభాతవార్త

పట్టణాభివృద్ధి, ఫైనాన్సింగ్ ఇనీషియేటివ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన "సిటీ ఎకనమిక్ రీజియన్ (సీఈఆర్)" పథకానికి విశాఖపట్నం నగరాన్ని ఎంపిక చేయడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ పీవీయన్ మాధవ్ హర్షం వ్యక్తం చేశారు. విశాఖపట్నం దేశ ఆర్థికా భివృద్ధిలో కీలక పాత్ర పోషించే నగరంగా మరో ముఖ్యమైన గుర్తింపును పొందిందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఆర్థికాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన ఐదు నగరాల్లో విశాఖ పట్నం ఒకటిగా నిలవడం రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. ముంబై, సూరత్, భువనేశ్వర్, వారణాసి నగరాలతో పాటు విశాఖపట్నం ఎంపిక కావడం విశేషమని, దక్షిణ భారత రాష్ట్రాల నుంచి ఏకైక నగరంగా విశాఖకు ఈ అవకాశం లభించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సీఈఆర్ పథకం కింద రూ.5,000 కోట్లతో నగర మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులు కేటాయిం చనున్నట్లు తెలిపారు. విశాఖ సిటీ ఎకనమిక్ రీజియన్ పరిధిలో 49 ప్రాజెక్టులను చేపట్టేందుకు ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్నారు. ఏ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలనే అంశంపై అధికార యంత్రాంగం రాష్ట్ర ముఖ్యమంత్రికి నివేదిక సమర్పిస్తుందని, అనంతరం ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు తుది ప్రతిపాదనలు రూపొందించి కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి పంపనున్నట్లు వివరించారు. ఈ ఎంపికతో విశాఖ నగరానికి పారిశ్రామిక, వాణిజ్య, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో మరింత ప్రాధాన్యం లభించనుందని మాధవ్ అన్నారు. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల విస్తరణ, రవాణా మరియు లాజిస్టిక్స్ రంగాల బలోపేతానికి ఈ నిర్ణయం దోహదపడుతుందని పేర్కొన్నారు. సముద్రతీర నగరంగా, ప్రధాన పోర్టు కేంద్రంగా, ఐటీ, ఫార్మా, తయారీ రంగాలకు అనుకూల వాతావరణం కలిగిన విశాఖ ఇప్పటికే జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. సిటీ ఎకనమిక్ రీజియన్ హోదాతో నగర అభివృద్ధి మరింత వేగవంతమై, విశాఖ అంతర్జాతీయ స్థాయి ఆర్థిక కేంద్రంగా ఎదగడానికి ఈ నిర్ణయం మైలురాయిగా నిలుస్తుందని మాధవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

విశాఖలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు చేయండి

విశాఖపట్నం-ప్రభాతవార్త

ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో డేటా సెంటర్లను నిర్వహిస్తున్న ప్రఖ్యాత హైపర్ స్కేల్ డేటా సంస్థ ఎయిర్ ట్రంక్ సీఈవో రాబిన్ ఖుదాతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముంబాయిలో సమావేశమయ్యారు. ఆసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్, ఆస్ట్రేలియా, జపాన్, మలేషియా, హాంకాంగ్, సింగపూర్ లలో ఎయిర్ ట్రంక్ భారీ డేటా సెంటర్లను నిర్మించి నిర్వహిస్తోంది. ఈ భేటీలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ...ఏఐ, డేటా హైపర్‌స్కేల్ హబ్‌గా వైజాగ్ ఆవిర్భవిస్తోంది. గూగుల్ ఏఐ హబ్, రిలయన్స్ ఏఐ డేటా సెంటర్, అదానీకనెక్స్ ఇతర ప్రధాన ప్రాజెక్టులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయి. డేటా సెంటర్ల ఏర్పాటుకు అన్నివిధాలా అనుకూలతలు కలిగిన విశాఖపట్నం డేటా సెంటర్ హబ్ గా వేగంగా అభివృద్ధి చెందుతోంది. విశాఖ నగరంలో 6 గిగావాట్ల డేటా సెంటర్లను ఏర్పాటుచేయాలన్నది మా లక్ష్యం. మల్టీ-గిగావాట్ ఏఐ మౌలిక సదుపాయాలు, సంపూర్ణ ఎకోసిస్టమ్ అభివృద్ధిపై మేం దృష్టిసారించాం. ఎయిర్ ట్రంక్ ఫ్యూచర్ క్యాంపస్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో మరే ఇతర ప్రాంతాల్లో లేని కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు మావద్ద అందుబాటులో ఉన్నాయి. డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ కోసం రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు కూడా సిద్ధమవుతున్నాయి. ఏపీలో ఎయిర్ ట్రంక్ పెట్టుబడులు పెట్టాల్సిందిగా మంత్రి లోకేష్ కోరారు. ఎయిర్‌ట్రంక్‌తో సంబంధాలను పునరుద్ధరణ, 10వ పేజీలో

పింఛనుతో పాటు మామిడిపండ్లను అందజేసిన జిల్లా కలెక్టర్

10లో

ప్రవాసాంధ్రుల వారధి కోమటి జయరాం: గంటా

విశాఖపట్నం, ప్రభాతవార్త

తెలుగువారు అమెరికాకు వెళ్తే కోమటి జయరాం పేరే గుర్తుకు వస్తుందని, ఎవరికి కష్టం వచ్చినా వెన్నంటి ఉండే ఆయన ప్రవాసాంధ్రుల వారధి అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా డల్లాస్‌లో శనివారం రాత్రి (భారత కాలమాన ప్రకారం ఆదివారం ఉదయం) ఆయన అభినంద సభ సందర్భంగా తెలుగు ప్రముఖులతో జూమ్ కాల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ జయరాం క్రమశిక్షణకు, వ్యక్తిత్వానికి, ప్రజాదరణకు జరుగుతున్న సన్మానంగా అభివర్ణించారు. 2014- 2019లో విద్యాశాఖ మంత్రిగా అమెరికా వెళ్లినప్పుడు రెండు వారాల్లో 5 వేల స్కూల్స్‌లో రికార్డు స్థాయిలో స్మార్ట్ క్లాసుల నిర్వహించామని గుర్తు చేసుకున్నారు. జయరాం రాష్ట్ర పర్యటనలో ఈసారి విశాఖలో అభినందన సభ నిర్వహిస్తానని చెప్పారు. భవిష్యత్‌లో జయరాం మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాక్షించారు.

ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష నెరవేరింది..

10లో

రైల్వే జోన్‌తో యువతకు ఉద్యోగాలు -పోర్ట్ రవాణాకు కనెక్టివిటీకి ఎంతో ఉపయోగం -సంబరాల్లో మునిగి తేలిపోయిన కూటమి శ్రేణులు : రాష్ట్ర టిడిపి అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

నార్వేలో విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్‌కు ఘన స్వాగతం..

ఇది తెలుగు ఐక్యత శక్తిని ప్రతిబింబిస్తోంది : ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం - ప్రభాతవార్త

నార్వే రాజధాని ఓస్లోలో జూన్ 2, 3 తేదీల్లో నిర్వహించనున్న నార్వే ఇండియా బిజినెస్ డేస్ 2026 కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్‌కు నార్వే తెలుగు అసోసియేషన్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. నార్వే ఇండియా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ ప్రతిష్ఠాత్మక సమావేశాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ఇటీవల భారత్-నార్వే సంబంధాలు మరింత బలోపేతమయ్యాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే నెలలో ఓస్లో పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రేటజిక్ పార్టనర్ షిప్ ప్రకటిం చబడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వాణిజ్యం, హరిత ఇంధనం, సముద్ర ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, సుస్థిర అభివృద్ధి వంటి కీలక రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించేందుకు భారత్, నార్వే దేశాలు ముందడుగు వేస్తున్న 10వ పేజీలో

ఐటీఐ క్లస్టర్ ఆధునికీకరణకు కేంద్రం ఆమోదం

-పరిశ్రమల ఆధారిత నైపుణ్యాభివృద్ధికి జాతీయ నమూనాగా ఎదుగుతున్న విశాఖ -ఏపీటీడీపి అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక,జూన్ 1,ప్రభాతవార్త :

ప్రధానమంత్రి పారిశ్రామిక శిక్షణా సంస్థల ఆధునికీకరణ పథకం (పీఎం-సేటూ) కింద వ్యూహాత్మక పెట్టుబడి ప్రణాళికకు ఆమోదం పొందిన దేశంలోని తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జాతీయ స్టీరింగ్ కమిటీ, 'ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా' భాగస్వామ్యంతో రూపొందించిన విశాఖపట్నం ఐటీఐ క్లస్టర్ ప్రణాళికకు కేంద్రం ఆమోదం తెలిపిందని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి వల్లే ఈ విజయం సాధ్యమైందన్నారు. రూ.200.21 కోట్ల వ్యయంతో అమలుకానున్న ఈ ప్రాజెక్టు ద్వారా విశాఖ జిల్లాలోని నాలుగు ప్రభుత్వ ఐటీఐల పరిధిలో రానున్న ఐదేళ్లలో 25 వేల మందికి పైగా యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ, ఉపాధి లభిస్తుందని

జీవీఎంసీ టౌన్ ప్లానింగ్‌లో రికార్డుల మాయం..!

దొంగల పనా? లేక ఇంటి దొంగల హస్తమా?

10లో

దక్షిణ కోస్తా రైల్వేలో భద్రతకే తొలి ప్రాధాన్యం

దక్షిణ కోస్తా రైల్వే జీఎం సందీప్ మాథూర్

10లో

గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాలపై గర్జించిన డీఎస్సీ అభ్యర్థులు

నిరుద్యోగ యువతపై గొడ్డలి పార్టీ గొడ్డలి వేటు వేస్తోంది -ఒక్క ఉద్యోగం భర్తీ చేయని జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులను అవమానించడం బాధాకరం -రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుంటే... పెట్టుబడులు రాకుండా అవాంతరాలు సృష్టించడమే ఈ "గొడ్డలి పార్టీ సైంధవుల" ఏకైక లక్ష్యం -ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, ఏపీ=ణూ చైర్మన్ ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో విశాఖలో నిరుద్యోగ యువతతో రౌండ్ టేబుల్ సమావేశం

10లో

గంటాను కలిసిన విమ్స్ డైరెక్టర్ మన్మథరావు

10లో

శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వమహావిద్యాలయం ప్రవేశాలు

విశాఖపట్నం, జూన్ 1 ప్రభాతవార్త

శ్రీ కంచి కామకోటి పీఠం శంకరాచార్య స్వామి స్థాపించిన శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వమహా విద్యాలయం (డీమ్డ్ యూనివర్సిటీ), కాంచీపురంలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంజినీరింగ్, ఆయుర్వేదం, మేనేజ్‌మెంట్, లా (మహిళలు) అలైడ్ హెల్త్ సైన్సెస్, సంస్కృతం, బిఎడ్ ఇతర యూజీ, పీజీ కోర్సులలో ప్రవేశాలు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ విద్యాలయంలో ప్రవేశాలకోసం జూన్ 6 శనివారం ద్వారకానగర్, శ్రీ కంచి కామకోటి శంకర మఠంలో, సాయంత్రం 6గంటల నుండి 8గంటల వరకు స్పాట్ కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విశాఖ పట్నం పరిసర ప్రాంత విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గంటాను కలిసిన విమ్స్ డైరక్టర్ మన్మథరావు

విశాఖపట్నం, జూన్ 1, ప్రభాతవార్త

విమ్స్ డైరక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వి.మన్మథరావు సోమవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆంధ్ర మెడికల్ కాలేజీ జనరల్ సర్జరీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ గా పని చేస్తున్న మన్మథరావును విమ్స్ డైరక్టర్ గా ఇటీవల ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. అనేక వైద్య సౌకర్యాలున్న విమ్స్ ను కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా గంటా సూచించారు. వైద్యానికి పెద్ద పీట వేస్తున్న కూటమి ప్రభుత్వం విమ్స్ కు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంటుందన్నారు. శాలువా కప్పి మన్మథరావును సన్మానించారు.

దక్షిణ కోస్తా రైల్వేలో భద్రతకే తొలి ప్రాధాన్యం

విశాఖపట్నం, జూన్ 1, ప్రభాతవార్త

భారతీయ రైల్వే చరిత్రలో మరో కీలక ఘట్టంగా నూతనంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే (ఎస్‌సీఓఆర్) జోన్ సోమవారం నుంచి అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభించింది. విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటైన ఈ కొత్త జోన్ ప్రారంభ సందర్భంగా దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్ అధికారులు, సిబ్బందికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త జోన్ ఏర్పాటు ద్వారా పరిపాలనా సామర్థ్యం, కార్యనిర్వహణలో సమర్థత పెరగడంతో పాటు ప్రయాణికులు, సరుకు రవాణా సేవలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. ప్రాంతీయ మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక పురోగతికి దక్షిణ కోస్తా రైల్వే కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో దక్షిణ కోస్తా రైల్వే పరిధిని ప్రతిబింబించే నూతన సిస్టమ్ మ్యాప్‌ను ఆవిష్కరించారు. భారతీయ రైల్వే చరిత్రలో కొత్త జోన్ ఏర్పాటు అరుదైన సందర్భంగా పేర్కొన్న జీఎం, ఇది కేవలం పరిపాలనా పునర్వ్యవస్థీకరణ మాత్రమే కాకుండా మెరుగైన సేవల అందింపుకు నూతన నిబద్ధతకు నిదర్శనమన్నారు. అనంతరం నిర్వహించిన భద్రతా సమీక్ష సమావేశంలో రైల్వే భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఆపరేషనల్ సేఫ్టీ, మౌలిక సదుపాయాల నిర్వహణ, భద్రతా తనిఖీలు, ప్రమాద నివారణ చర్యలు, సిబ్బంది కౌన్సెలింగ్, తనిఖీ డ్రైవ్‌లు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, గుంతకల్ డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు తమ డివిజన్ల పనితీరు, ఆస్తుల నిర్వహణ, మానవ వనరుల నిర్వహణ, ఎదురవుతున్న సవాళ్లపై ప్రజెంటేషన్లు ఇచ్చారు. సురక్షిత, విశ్వసనీయ, ప్రయాణికుల అనుకూల సేవలను అందించడంలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని జీఎం సందీప్ మాథూర్ పిలుపునిచ్చారు. దక్షిణ కోస్తా రైల్వే ప్రారంభంతో ప్రాంతంలో రైల్వే అనుసంధానం, సేవలు, అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాలపై గర్జించిన డీఎస్సీ అభ్యర్థులు

విశాఖపట్నం, జూన్ 1, ప్రభాతవార్త

మెగా డీఎస్సీపై గొడ్డలి పార్టీ చేస్తున్న విష ప్రచారాలపై విశాఖ తీరంలో నిరుద్యోగ యువత గర్జించింది. పూట మాడ్చుకున్న కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదించిన తమపై వైసీపీ పార్టీ తీవ్ర అవమానాలకు గురి చేస్తోందని మండిపడ్డారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సుమారు 600 మంది నిరుద్యోగ యువతతో పాటు డీఎస్సీలో జాబ్ సాధించిన అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాట్లాడిన నిరుద్యోగ యువత.. గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాలపై విరుచుకు పడ్డారు. ఐదేళ్లు ఒక్క నోటిఫికేషన్ కూడా పూర్తి చేయకుండా నిరుద్యోగులను తీవ్రంగా వంచించిన జగన్మోహన్ రెడ్డి.. ఉద్యోగాలు కల్పించిన కూటమి ప్రభుత్వంపై నిందలు వేయడం సరికాదని హితవు పలికారు. వైసీపీ నాయకులు రిజర్వేషన్లపై కనీసం అవగాహన లేకుండా మాట్లాడి నిరుద్యోగులను తీవ్రంగా అవమానిస్తున్నారని ధ్వజమెత్తారు.

సమావేశంలో వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ కామెంట్స్

“అధికారంలో ఉంటే దోచుకోవడం... ప్రతిపక్షంలో ఉంటే కుట్రలు చేయడం. ఇదే ఈ గొడ్డలి పార్టీ నైజం. రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో పయనిస్తుంటే... పెట్టుబడులు రాకుండా, ప్రాజెక్టులు జరగకుండా నిత్యం అవాంతరాలు సృష్టించడమే ఈ ‘గొడ్డలి పార్టీ సైంధవుల’ ఏకైక లక్ష్యం. వీరికి ప్రజల క్షేమం కంటే, తమ రాజకీయ పబ్బం గడుపుకోవడమే ముఖ్యం. ప్రజలారా... మేల్కొనండి! ఈ సైంధవులకు బుద్ధి చెప్పండి!రాష్ట్రాన్ని ఈ రాక్షసుల హస్తాల్లోంచి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. నిత్యం అబద్ధాల ప్రచారం చేస్తూ, కుట్రలతో కాలం వెళ్లదీసే ఇలాంటి శక్తులకు ప్రజాస్వామ్యబద్ధంగా బుద్ధి చెప్పాలి. రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవడానికి, అభివృద్ధిని గెలిపించడానికి ప్రజలంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైంది. నిరుద్యోగుల ద్రోహి జగన్.. జాబ్ క్యాలెండర్ అని జగన్ నిరుద్యోగులను మోసం చేశారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో అన్ని వర్గాల సమస్యలను దగ్గర నుంచి చూశారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. మెగా డీఎస్సీపై జగన్ అసత్య ప్రచారాలు చేస్తున్నారు. పేపర్ లీక్ అయిందని అవగాహన లేకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారు. 2025 మెగా డీఎస్సీ పారదర్శకంగా జరిగింది. జగన్ కు దమ్ముంటే పేపర్ ఎక్కడ లీక్ అయిందో చెప్పాలి. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఉద్యోగ ఆంధ్ర ప్రదేశ్ గా మారుస్తున్నారు. జాబ్ క్యాలెండర్ పై గొడ్డలి పార్టీ కుట్ర చేసే ప్రయత్నాలు చేస్తుంది. సోషల్ మీడియా వేదికగా వైసీపీ కుట్రలను నిరుద్యోగులు తిప్పికొట్టాలి. అని ధ్వజమెత్తారు.

సమావేశంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి

ఎంతో కష్టపడి ఉద్యోగాలు సాధించిన డీఎస్సీ అభ్యర్థులతో గొడ్డలి పార్టీ రాజకీయాలు చేయడం బాధాకరమని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి అన్నారు. నిరుద్యోగ యువతతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఆయన... గొడ్డలి పార్టీ ఎన్ని కేసులు వేసినా కేవలం 150 రోజుల్లో 16 వేల ఉపాధ్యాయ నియామకం చేపట్టి చంద్రబాబు నాయుడు చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. డీఎస్సీపై సుమారు 242 కేసులు వేస్తే వాటిని పరిష్కరించి పారదర్శకంగా పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. 1998వ సంవత్సరంలో కేవలం 136 రోజుల్లో 36 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసిన చరిత్ర తెలుగుదేశం పార్టీది గుర్తు చేశారు. ప్రతీ 100 మంది ఉపాధ్యాయుల్లో 70మంది తెలుగుదేశం హయంలోనే ఉపాధ్యాయులుగా నియమితులు అయ్యారని గుర్తు చేశారు. “ కూటమి ప్రభుత్వం వచ్చి 23 ఏళ్ల అవుతుంది. రూ. 23 లక్షల కోట్లకు మించి పెట్టుబడులు కుదుర్చుకున్నాం. యువతకు 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. నారా లోకేష్ గారు తన పుట్టిన రోజు వేడుకలకు సైతం దూరంగా ఉండి విదేశాలకు వెళ్లి పెట్టుబడులు తీసుకొస్తున్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ కాదు.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో ప్రభుత్వం పని చేస్తోంది. ప్రపంచాన్ని సర్ఛ్ చేసే గూగుల్ విశాఖను సర్ఛ్ చేసుకొని వచ్చింది. ఆర్సెలార్ మిట్టల్, ఐటీ కంపెనీలు రాష్ట్రానికి వస్తున్నాయి. భారతదేశంలో ఒక్కపుడు పెట్టుబడులు అంటే మహారాష్ట్ర, గుజరాత్ లాగే.. ఇప్పుడు మన రాష్ట్రానికి 25 శాతం పెట్టుబడులు వస్తున్నాయి. అమెరికా వెళ్లి ఉద్యోగాలు చేయాల్సిన అవసరం లేదు. యువతకు జరుగుతున్న మేలును చూసి తట్టుకోలేకే గొడ్డలి పార్టీ అనేక అసత్య ఆరోపణలు చేస్తుంది. కానిస్టేబుల్ అభ్యర్థులకు కూడా అలానే కేసులు వేసి ఇబ్బంది పెట్టారు. నిరుద్యోగుల కళ్ళలో ఆనందం చూసేందుకు కూటమి ప్రభుత్వం రాగానే కేసులు పరిష్కరించి 6,100 ఉద్యోగాలు భర్తీ చేశాం. జాబ్ క్యాలెండర్ పేరుతో జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులతో ఆటాడుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఉగాది రోజునా జాబ్ క్యాలెండర్ తీసుకొచ్చాం. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న1500 అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేస్తాం. త్వరలోనే గ్రూప్ 1, 2,3 ఉద్యోగాలు భర్తీ చేస్తాం. కానిస్టేబుల్, ఎస్.ఐ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తాం. సచివాలయ ఉద్యోగస్తులను జగన్మోహన్ రెడ్డి దగా చేశారు. రెండు సంవత్సరాల్లోనే రెగ్యులేషన్ అవాల్సింది.. మరో 8 నెలలు ఆలస్యం చేశారు. రెవెన్యూ లోటు మొదలైన మన రాష్ట్రంలో 2014లోనే 1శాతం పీఆర్సీ పెంచి 43శాతం ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు గారిది. టీచర్స్ కు మాస్టర్ స్కేల్ ఇచ్చి ఉద్యోగులతో సమానంగా చేసిన ఘనత అన్న ఎన్టీఆర్ గారిది. ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు వారి బదిలీలు పారదర్శకంగా జరిగేలా చట్టం తీసుకొచ్చిన చరిత్ర చంద్రబాబు నాయుడు గారిది. జగన్మోహన్ రెడ్డికి కాని పార్టీ నాయకులకు కానీ రోస్టర్ విధానం తెలిదా. అసత్య ఆరోపణలు రెచ్చగొట్టే రాజకీయాలు చేయడం మానుకోవాలి. జీవో నెం. 77 చదువుకొని రిజర్వేషన్లు గురించి తెలుసుకొని వైసీపీ నాయకులు మాట్లాడాలి.”

సమావేశంలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ జిల్లా టాపర్ ఎం. శ్రీనివాసరావు

మెగా డీఎస్సీలో పేపర్ లీకేజ్ జరిగిందంటూ వస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలని స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ జిల్లా టాపర్ ఎం.శ్రీనివాసరావు స్పష్టం చేశారు. లీకేజ్ నిజమైతే కష్టపడి చదివిన తనలాంటి సాధారణ అభ్యర్థికి మొదటి ర్యాంక్ వచ్చేది కాదని, గత ఐదేళ్లుగా ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న వారే ఇప్పుడు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. 2018 డీఎస్సీలో కేవలం 0.1 మార్కుతో ఉద్యోగం కోల్పోయిన తనలాంటి ఎందరో మెరిట్ అభ్యర్థులు నేడు పారదర్శకమైన విధానం వల్ల ఉద్యోగాలు సాధించగలిగారని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్ల ప్రక్రియపై అవగాహన లేని కొందరు కావాలనే నిరుద్యోగ యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాకమ్మ కబుర్లు, అవాస్తవ ప్రచారాలను నమ్మి అభ్యర్థులెవరూ మోస పోవద్దని, జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేస్తున్న ఈ ప్రభుత్వంపై నమ్మకంతో శ్రద్ధగా చదువుకోవాలని ఆయన తోటి నిరుద్యోగులకు పిలుపునిచ్చారు.

సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు

మెగా డీఎస్సీ 2025 అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని వ్యాయామ ఉపాధ్యాయురాలు (పీఈటీ) ఒకరు స్పష్టం చేశారు. నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి ఎన్నో అడ్డంకులు సృష్టించినా, విద్యాశాఖ రాత్రింబవళ్ళు శ్రమించి కేవలం 148 రోజుల్లోనే నియామక ప్రక్రియను పూర్తి చేసిందని కొనియాడారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ సమయంలో ఒక గంటకు ముగ్గురు అభ్యర్థుల చొప్పున పిన్ టు పిన్ పరిశీలన జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగిందని పేర్కొన్నారు. కొందరు నాయకులు అవగాహన లేకుండా చేస్తున్న స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్లపై 'ఆటాడు, బాలాలు' అంటూ అణచివేసే వ్యాఖ్యలు చేయడం సరికాదని, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు దక్కాయని స్పష్టం చేశారు. మెరిట్, సెలెక్షన్ లిస్టులను ప్రభుత్వం బహిరంగంగానే ఉంచిందని, గ్రీవెన్స్ ద్వారా దాదాపు 33,830 మందికి స్పష్టమైన సమాధానాలు ఇచ్చిందని గుర్తుచేశారు. బురదజల్లడం కోసమే కొందరు యూట్యూబ్, సోషల్ మీడియాలో అవాస్తవాల ప్రచారం చేస్తున్నారని, కష్టపడి ఉద్యోగాలు సాధించిన తమ సత్తాను రాజకీయ విద్యా సంవత్సర ఫలితాల్లో నిరూపించుకుంటామని ఆమె సవాల్ విసిరారు.

థాంక్యూ ఎంపీ శ్రీభరత్ సార్!

విశాఖపట్నం-ప్రభాతవార్త

సోమవారం నుంచి పట్టాలెక్కిన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కి చలసాని గాంధీ కన్వీనర్‌గా ఉన్న “దక్షిణ కోస్తా రైల్వే జోన్ పోరాట సాధన సమితి” ఘనంగా స్వాగతం పలికింది. సిరిపురం జంక్షన్‌లోని వీఎమ్ఆర్‌డిఏ డెక్ భవనంలో వివిధ విభాగాల జోనల్ రైల్వే అధికారులను, జోనల్ రైల్వే సిబ్బందిని గాంధీ నాయకత్వంలో ప్రతినిధి బృందం కల్సి శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు పంచిపెట్టారు. కొత్త రైల్వే జోను కార్యరూపం దాల్చడంలో కీలక పాత్ర వహించిన విశాఖపట్నం లోక్ సభ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ స్థానికంగా అందుబాటులో లేనందున ఈ కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు. “థాంక్యూ ఎంపీ శ్రీభరత్ సర్” అనే నినాదంతో అధికారులకు, సిబ్బందికి మిఠాయి బాక్సులు ఇవ్వడం విశేషం. దక్షిణ కోస్తా జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్, ముఖ్య ప్రజా సంబంధాల అధికారి వై.బాలాజీ కిరణ్, ముఖ్య పర్సనల్ అధికారి ఎల్‌వీఎస్ ఎస్.పాత్రుడు, ముఖ్య ఆర్థిక సలహాదారులు పి.హరిప్రసాద్, ముఖ్య వాణిజ్య అధికారి (సమన్వయం) డి.సత్య నారాయణ, ముఖ్య మెకానిక్ అధికారి డాక్టర్ అమిత్ గుప్తా ఉన్నతాధికారులను చలసాని గాంధీ ప్రతినిధి బృందం కల్సింది. కొత్త రైల్వే జోన్ పూర్తి స్థాయిలో నిలదొక్కుకోవడానికి అన్ని విధాలుగా సహకరిస్తామని, నాలుగు దశాబ్దాల కల సాకారం అయినందున ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు, ఉత్తరాంధ్ర ప్రగతి కొత్త పుంతలు తొక్కుతోందని, ఈ సందర్భంగా ఎన్డీయే కూటమి నాయకులకు గాంధీ కృతజ్ఞతలు తెలియజేసారు.

తిరుమల శ్రీవారి సేవలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు

9వ పేజీ తరువాయి ..

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. సోమవారం స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ - డాక్టర్ సువర్ణ దంపతులు, అలాగే నర్సీపట్నం టీడీపీ పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్ - దివ్యశ్రీ దంపతులు స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ పండితులు వారికి వేదాశీర్వచనం పలికి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

విశాఖలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు చేయండి

9వ పేజీ తరువాయి ..

భారతదేశంలో తదుపరి దశ విస్తరణ, ఎఐ- హైపర్‌స్కేల్ మౌలిక సదుపాయాలు, ఆంధ్రప్రదేశ్‌ను ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా నిలిపే అంశంపై మంత్రి లోకేష్ చర్చించారు. రాబిన్ ఖుదా స్పందిస్తూ... ఎయిర్ ట్రంక్ ఇండియా ప్రణాళికలు, మినా క్లౌడ్‌ఇన్‌ఫ్రాను స్వాధీనం చేసుకున్న తర్వాత దాని ఏకీకరణ, భారతదేశంలో ప్రణాళికాబద్ధమైన పెట్టుబడులు, విస్తరణ రోడ్‌మ్యాప్, కీలక కస్టమర్ సేవలు, హైపర్‌స్కేలర్ అవసరాలపై చర్చించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. భారతదేశంలో అగ్రగామి ఏఐ, హైపర్ స్కేల్ డేటా సెంటర్ హబ్‌గా అవతరించాలన్న ఆంధ్రప్రదేశ్ దార్శనికతపై గత ఏడాది అక్టోబర్‌లో మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా తొలిసారి రాబిన్ ఖుదాతో అక్కడ సమావేశమయ్యారు. ఆ తర్వాత భారతదేశంలో విస్తరణ గురించి ఎయిర్ ట్రంక్ బృందం ఆంధ్రప్రదేశ్ ఉన్నతాధికారులతో పలుమార్లు చర్చలు జరిపింది. భారతదేశంలో ఒక ప్లాట్ ఫాం ఏర్పాటుచేశాక విస్తరణపై నిర్ణయం తీసుకుంటామని ఎయిర్ ట్రంక్ బృందం తెలిపింది. ఏప్రిల్ 2026లో ఎయిర్‌ట్రంక్ అధికారికంగా భారతదేశంలోకి ప్రవేశించింది. ముంబయి, చెన్నై, హైదరాబాద్‌లలో ప్రాజెక్టులు కలిగి, సుమారు 600 మెగావాట్ల సామర్థ్యంతో ప్రణాళికాబద్ధమైన పైప్‌లైన్‌తోపాటు, బ్లాక్‌స్టోన్ మద్దతు గల డేటా సెంటర్ ప్లాట్‌ఫామ్ లుమినా క్లౌడ్‌ఇన్‌ఫ్రాను ఎయిర్ ట్రంక్ టేకోవర్ చేసింది. ఈ స్వాధీనం ఎయిర్‌ట్రంక్‌కు తక్షణ కార్యకలాపాల స్థావరాన్ని అందిస్తుంది. ఎయిర్ ట్రంక్ ఆసియా పసిఫిక్ వ్యూహంలో భాగంగా భారతదేశాన్ని ఒక ప్రధాన వృద్ధి మార్కెట్‌గా ఆ సంస్థ గుర్తించింది. ఎయిర్‌ట్రంక్‌తో సంబంధాలను పునరుద్ధరణ, భారతదేశంలో తదుపరి దశ విస్తరణ, ఏఐ-హైపర్‌స్కేల్ మౌలిక సదుపాయాలు, ఆంధ్రప్రదేశ్‌ను ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా నిలిపే అంశంపై మంత్రి లోకేష్... రాబిన్ ఖుదాతో చర్చించారు. ఎయిర్ ట్రంక్ ఆసియా పసిఫిక్ వ్యూహంలో భాగంగా భారతదేశాన్ని ఒక ప్రధాన వృద్ధి మార్కెట్‌గా ఆ సంస్థ గుర్తించింది.

నార్వేలో విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్‌కు ఘన స్వాగతం..

9వ పేజీ తరువాయి ..

తరుణంలో ఆంధ్రప్రదేశ్ తరఫున తాను, నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి ఈ సమావేశాలకు హాజరవుతుండటం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నార్వేలోని తెలుగు సమాజం అందించిన ఆత్మీయ స్వాగతానికి ఎంపీ శ్రీభరత్ కృతజ్ఞతలు తెలిపారు. 2016లో స్థాపించబడిన నార్వే తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్ నాయకత్వంలో అక్కడి తెలుగు సమాజాన్ని ఏకం చేస్తూ విశిష్ట సేవలు అందిస్తోందని ఆయన అభినందించారు. నార్వేలో నివసిస్తున్న తెలుగు ప్రజలు తమ భాష, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ భావితరాలకు అందించడం అభినందనీయమన్నారు. అలాగే డా.రవికుమార్ వేమూరు, కోమటి జయరాం నాయకత్వంలోని ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యులు, మద్దతుదారులు విదేశాల్లో కూడా మన ఆశయాలు, విలువలను విస్తృతంగా చాటుతూ తెలుగు సమాజాన్ని సంఘటితం చేయడం ప్రశంసనీయమని తెలిపారు. తన సోషల్ మీడియా వేదికల ద్వారా నార్వే తెలుగు సమాజానికి ప్రత్యేక అభినందనలు తెలిపిన ఎంపీ శ్రీభరత్, ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగు ప్రజల ఐక్యత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా కలిసికట్టుగా ముందుకు సాగుతున్న ప్రతి తెలుగు కుటుంబానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. “ప్రాంతాలు వేరైనా మనసులు ఒక్కటే... దేశాలు వేరైనా తెలుగు కుటుంబం ఒక్కటే. ప్రపంచవ్యాప్తంగా తెలుగు జాతి ఐక్యత, పరస్పర సహకారం మన అందరికీ స్ఫూర్తిదాయకం” అని ఎంపీ శ్రీభరత్ తన సందేశంలో పేర్కొన్నారు.

పింఛనుతో పాటు మామిడిపండ్లను అందజేసిన జిల్లా కలెక్టర్

విశాఖపట్టణం, జూన్ 01, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ భాగస్వామ్యమయ్యారు. సోమవారం ఉదయం జ్ఞానాపురం వద్ద పలువురు వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పింఛన్ల మొత్తాన్ని అందజేశారు. అలాగే జ్ఞానాపురంలో ఓ వితంతు మహిళకు రూ.4,000 పింఛను సొమ్ముతో పాటు మామిడి పండ్లను కూడా కలెక్టర్ అందించారు. దీనిపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో పింఛన్ల పంపిణీ క్రతువు గురించి అడిగి తెలుసుకున్న ఆయన ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఈ సందర్భంగా డీఆర్డీఏ, యూసీడీ పీడీలను ఆదేశించారు. జ్ఞానాపురం వద్ద జరిగిన కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి, జీవీఎంసీ సీఎంవో నరేశ్ కుమార్, జడ్పీ మల్లయ్యనాయుడు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష నెరవేరింది..

అగనంపూడి-ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరిక నెరవేరడంతో సోమవారం దువ్వాడ రైల్వే స్టేషన్ వద్ద రాష్ట్ర టిడిపి అధ్యక్షులు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష రైల్వే జోన్ ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, భావితరాల యువ నాయకుడు లోకేష్ గారి సహకారంతో రైల్వే జోన్ ఏర్పడిందని కొనియాడారు.

స్థానికులకు ఉద్యోగ అవకాశాలు..

రైల్వే జోన్ ఏర్పాటుతో స్థానికులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు. గతంలో గ్రూప్ డి ఉద్యోగాలకి ఒరిస్సా వెళితే విద్యార్థులు అనేక ఇబ్బందులు గురయ్యే వారిని నేడు ఆ సమస్య లేకుండా ఆంధ్ర రాష్ట్ర ఉద్యోగులందరికీ కూడా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

పోర్టు కనెక్టివిటీతో ఆదాయం పెరుగుతుంది..

పోర్టు కనెక్టివిటీ తో రైల్వే ఆదాయం భారీగా పెరుగుతుందని భవిష్యత్తులో అనేక అభివృద్ధి ఉపయోగం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కోన తాతారావు, గాజువాక బిజెపి కన్వీనర్ నరసింం రావు, మాజీ కార్పొరేటర్లు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ క్లస్టర్ ఆధునికీకరణకు కేంద్ర ఆమోదం

9వ పేజీ తరువాయి ..

వివరించారు. కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న 20 లక్షల ఉద్యోగాల సాధనలో ఈ కార్యక్రమం కీలక మైలురాయిగా నిలుస్తుందని, విశాఖపట్నం పరిశ్రమల ఆధారిత నైపుణ్యాభివృద్ధికి జాతీయ నమూనాగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుకు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ఆర్సెలర్ మిట్టల్ సంస్థకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కేజీహెచ్‌లో డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీలు

పిఎం పాలెం, జూన్ 1, ప్రభాతవార్త :

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పి. జగదీశ్వరరావు సోమవారం కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్)లోని ఎన్ఆర్‌సీ, డీఈఐసీ విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు, పనితీరును పరిశీలించి సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు. డీఈఐసీ విభాగంలో పాడై మరమ్మతులకు పనికిరాని ఎయిర్ కండిషనర్లను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో డీపీఎంఓ-ఎన్‌హెచ్‌ఎం డా. బి. ఉమావతి, జిల్లా డీఈఐసీ మేనేజర్ శాంతిప్రియ తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ టౌన్ ప్లానింగ్‌లో రికార్డుల మాయం..!

విశాఖపట్నం, జూన్ 1, ప్రభాతవార్త :

జీవీఎంసీ పరిధిలోని జ్ఞానాపురం(జోన్-5) పాత జోనల్ కార్యాలయంలో ఉన్న టౌన్ ప్లానింగ్ విభాగంలో కీలక రికార్డులు మాయమైన ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్లాన్ ఆమోదాలకు సంబంధించిన హార్డ్ కాపీలు, ముఖ్యమైన రిజిస్టర్లు, ఇతర అధికారిక పత్రాలు కనిపించకపోవడం వెనుక దొంగల హస్తమా? లేక శాఖకు సంబంధించిన వ్యక్తుల ప్రమేయం ఉందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సోమవారం ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన పలు కీలక ఫైళ్లు, రికార్డులు పాత కార్యాలయంలో భద్రపరిచి ఉంచగా, అవి ఇప్పుడు కనిపించకుండా పోయినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా భవన నిర్మాణ అనుమతులు, ప్లాన్ ఆమోదాలకు సంబంధించిన పత్రాలు మాయమవడం అధికార వర్గాల్లో కలకలం రేపుతోంది. టౌన్ ప్లానింగ్ విభాగంలోని రికార్డులు భవిష్యత్‌లో జరిగే విచారణలకు కీలక ఆధారాలుగా ఉపయోగపడే అవకాశం ఉంది. ముఖ్యంగా అవినీతి ఆరోపణలు లేదా అక్రమ అనుమతులపై దర్యాప్తు జరిగితే ఈ ఫైళ్లు విజిలెన్స్, ఏసీబీ అధికారులకు అత్యంత అవసరమవు తాయి. ఇలాంటి పరిస్థితుల్లోనే రికార్డులు అదృశ్యం కావడం పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారికంగా ఈ ఘటనపై పూర్తి వివరాలు బయటకు రానప్పటికీ, రికార్డుల మాయం వెనుక ఉన్న అసలు కారణాలపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ ఫైళ్లు తిరిగి లభిస్తే గతంలో జరిగిన పలు వ్యవహారాలపై కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని కూడా చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ఈ ఘటనపై సంబంధిత అధికారులు అంతర్గతంగా ఆరా తీస్తున్నట్లు సమాచారం. రికార్డుల మాయం వెనుక ఉన్న వాస్తవాలు ఏమిటన్నది విచారణ అనంతరం తేలనుంది.

బస్సు ప్రమాద బాధితులలో ఆరుగురు క్షేమం

ఇద్దరికి శస్త్ర చికిత్సలు అవసరం -ఒకరి పరిస్థితి ఆదోళనకరం

విశాఖపట్నం, జూన్ 1, ప్రభాత వార్త

గాజువాక ఆర్టీసీ బస్ ప్రమాద ఘటనలో ముగ్గురు సంఘటనా స్థలంలో అక్కడి కక్కడే మృతి చెందగా గాయపడిన తొమ్మిది మంది ప్రమాద భాదితులను నగరంలోని కెజీహెచ్ మెడికవర్ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చేర్చి ప్రభుత్వం చికిత్స చేయిస్తుంది. వీరిలో ఇద్దరు చిన్న పిల్లలతో సహా ఎనిమిది మంది గాయపడిన ప్రయాణికులు కెజీహెచ్‌లో చికిత్స పొందుతుండగా రెండు కాళ్ళు విరిగి రక్త నాళాలు కట్ అయి తీవ్రంగా గాయపడిన కె. లలిత అనే మహిళాను మెడికవర్ ఆసుపత్రిలో అత్యవసర వాస్కులర్ శస్త్ర చికిత్స చేఇంచడం కోసం తరలించారు. అయితే ఆమె కాళ్లలో తెగిన రక్త నాళాలను వాస్కులర్ సర్జరీ చేసి అతికెందుకు అవకాశాలు సన్నగిల్లడం వల్ల తొలుత ఒక్క కాళ్లును తొలగిచాలని భావించినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో రెండో కాలును కూడా తొలిగించాల్సి వస్తుంది మెడికవర్ వైద్య నిపుణులు చెబుతుండడం తో ఆమె ఆరోగ్య పరిస్థితి మరింత ఆందోళన కరంగా మారుతుంది. ఇక కేజీహెచ్ ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగంలో అత్యవసర వైద్యం పొందుతున్న అసిస్టెంట్ బస్సు డ్రైవర్ ఎస్. జెమ్మయ్య ఆరోగ్య పరిస్థితి కూడా ఏమంత బాగోలేదు. బస్సు ప్రమాదంలో అతడి కుడి వైపు ఊపిరి తిత్తి పై కౌకు దెబ్బగట్టిగా తగలడం వల్ల అక్కడ రక్తం గడ్డి కట్టడంతో పాటు అతడి ప్రక్కటెముకల్లో రెండు మూడు విరిగి నట్టు డాక్టర్లు చెబుతున్నారు. దీనితో అతడు శ్వాస తీసుకోవడం మెరుగు పడిన తరువాత పక్క టెముకాలకు సర్జరీ చేస్తామని కార్డియో థోరాసిక్ సర్జరీ వైద్యులు తెలిపారు. ఇక ఎముకల వైద్య విభాగం లో చికిత్స పొందుతున్న ఎం.శ్రీనివాస రావు కు ఫీమర్ ఎముక తో పాటు పెల్విస్ కూడా ఫ్రాక్చర్ అయింది. అతడికి కూడా రెండు ఆపరేషన్లు పడతాయని ఎముక విభాగం వైద్యులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా స్వల్ప గాయలు తగిలి కెజీహెచ్‌లో ఎమర్జెన్సీ మెడిసిన్ న్యూరో సర్జరీ ఆర్థో పెడిక్స్ కార్డియో తొరాసిక్ తదితర వైద్య విభాగాల్లో చికిత్స పొందుతున్న ఆరుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని కెజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి తెలిపారు.

విమ్స్ నూతన డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డా.మన్మధరావు

ప్రజలకు మెరుగైన స్పెషాలిటీ వైద్య సేవలు అందించడమే తన లక్ష్యం -నిమ్స్ తరహాలో విమ్స్‌ను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిద్ధితా

విశాఖపట్నం జూన్ 1,ప్రభాతవార్త

విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ నూతన డైరెక్టర్‌గా డా.వి.మన్మధరావు సోమవారం ఉదయం పదవి బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన మన్మధరావుకు విమ్స్ ఆస్పత్రి వైద్యులు, అభిమానులు, సన్నిహితులు, ఆసుపత్రి పరిపాలన విభాగం, వివిధ విభాగాల సిబ్బంది పుష్ప గుచ్చలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ఆత్మీయ సత్కారం చేశారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ మన్మధరావు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తన లక్ష్యం అన్నారు. సమిష్టి కృషితో విమ్స్ సర్వోతోముఖవృద్ధికి కృషి చేయనున్నట్టు తెలిపారు. విమ్స్‌కు అన్ని హంగులు కల్పిస్తూ వైద్య సేవలను మరింత విస్తృత పరిచి హైదరాబాద్‌లోని నిజామ్స్ (నిమ్స్) తరహాలో పూర్తిస్థాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్గా తీర్చిదిద్దుతానని చెప్పారు. విమ్స్‌లోని ప్రస్తుతం తొమ్మిది విభాగాలు సూపర్ స్పెషాలిటీగా, 10 విభాగాలు జనరల్‌గా పనిచేస్తున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు పనిచేసిన డైరెక్టర్ రాంబాబు ప్రభుత్వానికి పలు ప్రతిపాదనలు పంపారని వాటిని అదే స్పీడ్‌తో ముందుకు తీసుకువెళ్తానని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత వున్న అంశం తన దృష్టికి వచ్చిందని ఈ అంశాన్ని రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి, ఉన్నతాధికారులు దృష్టికి తీసుకు వెళ్ళి ప్రభుత్వానికి నివేదించి త్వరగా భర్తీ చేయడానికి కృషి చేయనున్నట్టు తెలిపారు. హార్ట్ సర్జరికి సంబంధించి పీపీపీ పద్ధతిలో క్యాథా ల్యాబ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి ఇది వరకే పంపారని దాన్ని అదే వేగంతో ముందుకు తీసుకువెళతానని చెప్పారు. అవయవ దానం పై ప్రజలకు పలు అపోహాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేసి అవయవదాన కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి డైరెక్టర్ పదవికి ఎంపిక చేసిన ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఆంధ్రమెడికల్ కాలేజీలోనే తాను ఎంబిబిఎస్ఎస్ విద్య, ఎంఎస్, పూర్తి చేసినట్టు తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొపెసర్, ప్రొఫెసర్, వైస్ ప్రిన్సిపాల్, సర్జరీ డిపార్ట్మెంట్ విభాగధిపతిగా కేజీహెచ్‌లో వివిధ హోదాల్లో 29 సంవత్సరాలు పనిచేసినట్టు వివరించారు. మీడియా సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు, అడ్మిన్ డాక్టర్ మనోజ్, డాక్టర్ శిరీష పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ క్లస్టర్ ఆధునికీకరణకు కేంద్రం ఆమోదం

పరిశ్రమల ఆధారిత నైపుణ్యాభివృద్ధికి జాతీయ నమూనాగా ఎదుగుతున్న విశాఖ

-ఏపీటీడీపి అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక,జూన్ 1,ప్రభాతవార్త

ప్రధానమంత్రి పారిశ్రామిక శిక్షణా సంస్థల ఆధునికీకరణ పథకం (పీఎం-సేటూ) కింద వ్యూహాత్మక పెట్టుబడి ప్రణాళికకు ఆమోదం పొందిన దేశంలోని తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జాతీయ స్టీరింగ్ కమిటీ, ‘ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా’ భాగస్వామ్యంతో రూపొం దించిన విశాఖపట్నం ఐటీఐ క్లస్టర్ ప్రణాళికకు కేంద్రం ఆమోదం తెలిపిందని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి వల్లే ఈ విజయం సాధ్యమైందన్నారు. రూ.200.21 కోట్ల వ్యయంతో అమలుకానున్న ఈ ప్రాజెక్టు ద్వారా విశాఖ జిల్లాలోని నాలుగు ప్రభుత్వ ఐటీఐల పరిధిలో రానున్న ఐదేళ్లలో 25 వేల మందికి పైగా యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ, ఉపాధి లభిస్తుందని వివరించారు. కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న 20 లక్షల ఉద్యోగాల సాధనలో ఈ కార్యక్రమం కీలక మైలురాయిగా నిలుస్తుందని, విశాఖపట్నం పరిశ్రమల ఆధారిత నైపుణ్యాభివృద్ధికి జాతీయ నమూనాగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుకు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ఆర్సెలర్ మిట్టల్ సంస్థకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

‘సౌత్ కోస్ట్ రైల్వే జోన్’ ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం

ప్రధాని మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌లకు కృతజ్ఞతలు-ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, జూన్ 1,ప్రభాతవార్త:

విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు కావడం ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల ఆకాంక్ష అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. రైల్వే జోన్ ఏర్పాటు ఖరారైన శుభసందర్భంగా దువ్వాడ రైల్వే స్టేషన్ ఒకటో నంబర్ ప్లాట్‌ఫాం వద్ద గాజువాక నియోజకవర్గ కూటమి నాయకులు సోమవారం ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి పల్లా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై, కూటమి నాయకులకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల మేరకు రైల్వే జోన్ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ఎంపీలు పార్లమెంట్‌లో నిరంతరం చేసిన పోరాటం, రాష్ట్ర ప్రభుత్వ చొరవతోనే రైల్వే జోన్ ప్రక్రియ వేగం పుంజుకుందని స్పష్టం చేశారు. ఈ జోన్ ద్వారా రాష్ట్ర అభివృద్ధికి బాటలు పడటమే కాకుండా, స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, మరిన్ని కొత్త రైళ్లు అందుబాటులోకి వస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో గాజువాక జనసేన ఇన్‌చార్జ్ కోన తాతారావు, బీజేపీ ఇన్‌చార్జ్ కర్నూల్ రెడ్డి నరసింగరావు, కూటమి సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, మళ్లీ ముత్యాల నాయుడు, రాజాన రామారావు, లేళ్ల కోటేశ్వరరావు, వేగుంట శ్రీనివాసరావు, కర్రి దేసేంద్ర, గంధం వెంకట్రావు, కాజా శ్రీనివాసరావు, మహిళా నాయకులు సర్వసుదనంత లక్ష్మి, అడుసుమల్లి దీప్తి, కే. ఉషారాణి, గంధం యజ్ఞప్రియ, చల్లా చందు పాల్గొన్నారు.

అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా కోటేశ్వరరావు

డుంబ్రిగుడ, మే 01, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కిడారి సామాజిక భవనంలో అంబేడ్కర్ యువజన సేవా సంఘం కమిటీ సోమ వారం ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా శెట్టి కోటేశ్వర రావు, కార్యదర్శిగా రామక్రిష్ణలను ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినట్లు గౌరవ అధ్యక్షులుతో పాటు గ్రామపెద్దలు, సలహాదారులు సుబ్బారావు, చిన బాబు, విలియం కేరి తెలిపారు 15మంది కూడిన కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అంబేడ్కర్ ఆశయ సాధనతోపాటు గ్రామ పరిరక్షణకు తోడ్పాటుని స్తామని ప్రతిజ్ఞను చేపట్టారు. దీనికి ముందుగా జాతీయ రహదారి విస్తరణలో భాగంగా తొలగించిన ఆయన ఆవిష్కరణకు ఘనంగా జరుపుకునేందుకు ప్రణాళికను రూపొందించారు. కోశాధికారి అర్జున్, సహాయ కోశాధికారి నవసూర్యతోపాటు కమిటీ సభ్యులు, అల్లూరి యువజన సంఘం ప్రతినిధులు, గ్రామపెద్దలు, వన సంరక్షణ సమితి కమిటీ ప్రతినిధులు, పేసా కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసాతో పేదల జీవితాల్లో వెలుగులు

డుంబ్రిగుడ:, మే 01, ప్రభాతవార్త

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పేదల జీవితాల్లో తెదేపా వెలుగులు నింపిందని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు అన్నారు. గుంటగన్నెల పంచాయతీ కూనపుట్టు, జాముగుడ, బొడ్డాపుట్టు గ్రామాల్లో తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరావు సమక్షంలో సోమవారంపింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులతో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికెళ్లి ఆ పార్టీ శ్రేణులతో కలిసి పింఛన్లను పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడ్డారు. అధికారంలోకొచ్చిన మొదటి నెలలోనే పింఛన్ల సొమ్మును రెట్టింపు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతోందన్నారు. అయిదేళ్ల జగన్ ప్రభుత్వం దివ్యాంగులకు ఒక్క రూపాయి పెంచకపోగా, చంద్రబాబు రూ.3వేలు నుంచి రూ.6వేలకు పెంచి మానవత్వం చాటుకున్నారన్నారు. పేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతమైన నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అరకు నియోజకవర్గ అధికార ప్రతినిధి చినగెన్ను, అరకు పార్లమెంట్ టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి తదితరులు పాల్గొన్నారు.

ముర్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ

గూడెంకొత్తవీధి, జూన్ 1, ప్రభాతవార్త

మండలంలో వంచుల పంచాయతీ పరిధిలోని పలు గ్రామాలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. స్థానిక సచివాలయ, పంచాయతీ సిబ్బందితో కలిసి కూటమి నాయకులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ముర్ల కోటేశ్వరరావు (టీడీపీ మండల తెలుగు యువత అధ్యక్షులు) ప్రత్యేకంగా పాల్గొనీ సచివాలయ ఉద్యోగులతో కలిసి వృద్ధులు, వికలాంగులు, వృధాప్య పింఛన్ దారులకు నగదు పంపిణీ చేశారు. సకాలంలో పింఛన్లు అందేలా చూస్తున్న సిబ్బందికి, కూటమి కార్యకర్తలకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఏ.దారకొండ పంచాయతీ సమస్యలపై గ్రీవెన్స్‌లో వినతిపత్రం

గూడెం కొత్త వీధి జూన్ 1, ప్రభాతవార్త

జీకే వీధి మండలం ఎ.ధారకొండ పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎం.పీ.టీ.సీ కె.బుజ్జిబాబు గ్రీవెన్స్‌లో ఎం.పీ.డీ.ఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎం.పీ.టీ.సీ బుజ్జిబాబు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన పథకం కింద గాలికొండ పంచాయతీ సప్పర్ల నుండి దుర్గం వరకు, అలాగే ఎ.ధారకొండ నుండి గొల్లపల్లి వరకు రహదారి పనులు ప్రారంభించి 7 సంవత్సరాలు దాటినా నేటికీ పూర్తి కాలేదన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు నత్తనడకన సాగుతున్నాయని, దీనివల్ల స్థానిక గిరిజనులు, గర్భిణీలు, రోగులు ఆసుపత్రులకు వెళ్లలేక తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వంచుల పంచాయతీ నడిమివీధి, ఎ.ధారకొండ పంచాయతీల మధ్య వంతెన (బ్రిడ్జి) నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. తద్వారా గొల్లపల్లి, తడకపల్లి, పెబ్బెంపల్లి గ్రామాల ప్రజల రవాణా కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు. రాబోయేది వర్షాకాలం కావడంతో, ఆయా గ్రామాల ప్రజలు నిత్యావసర సరుకుల కోసమైనా, వైద్యం కోసమైనా ఈ వాగు దాటి రావడం ప్రమాదకరంగా మారుతుందన్నారు. కాబట్టి అధికారులు తక్షణమే స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముర్ల చంటిబాబు, పెద్దబ్బాయి మరియు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

గుర్తింపు కార్డులను పంపిణీ

పాడేరు,జూన్1, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు శ్రీ మోద ఉమా నీలకంఠేశ్వర ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ నెలవారి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేషన్ సభ్యత్వాలు స్వీకరించిన అల్లూరి జిల్లా వ్యాప్తంగా గత నెల వరకు సుమారు 70 మంది రాష్ట్ర సభ్యత్వాలు గుర్తింపు కార్డులను రాష్ట్ర అసోసియేషన్ అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు కొట్టగుళ్ళి రామారావు ఆధ్వర్యంలో సభ్యులందరికీ పలు సలహాలు సూచనలు చేసారు.అలాగే ఎలక్ట్రిషన్ అనే ప్రతి ఒక్కరూ వైర్ మాన్, సౌండ్ సిస్టం మోటార్ వైండింగ్, లైటింగ్, జనరేటర్ ఆపరేటర్ అత్యంత ప్రమాదకరమైన వృత్తిని నిర్వహిస్తూ ఇప్పుడు వారి భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ ప్రవేశపెట్టిన పథకాలను అర్హులు కాగలరని కోరుచున్నాము. ముందుగా లోకల్ అసోసియేషన్ సభ్యత్వం పొంది అసోసియేషన్ సభ్యునిగా రాష్ట్ర అసోసియేషన్ సభ్యత్వాలు చేరుటకు అవకాశం ఉంటుందని కనుక ప్రతి ఎలక్ట్రిషన్ సభ్యులుగా చేరాలని, తగు భద్రతలు పాటించాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో పాడేరు అధ్యక్షులు పొట్టూరు సుధీర్ బాబు, బేర శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సండది దామోదరం, మాజీ అధ్యక్షులు కొమ్ము సురేష్ బాబు, గండుపల్లి శివశంకర్, పట్నాయక్ రాజశేఖర్, హుకుంపేట అధ్యక్షులు పాంగి వెంకటరమణమూర్తి, ఉపాధ్యక్షులు గొల్లూరి చిట్టిబాబు, సభ్యులు వంతల వెంకట్రావు, రంగసింగి పార్థసారథి, చింతాడ చంటిబాబు, సిదరి దేవయ్య, ఎలిసెట్టి మధు, బుయ్యపు నాగేష్, యశోద, బుజ్జిబాబు, రాంబాబు, ప్రవీణ్ కుమార్, కిరణ్ కుమార్, అప్పలరాజు ముఖ్య సభ్యులు హాజరయ్యారు.

పౌల్ట్రీ వ్యర్థాలపై దుకాణ దారులకు అవగాహన

గూడెం కొత్తవీధి, జూన్ 1 ప్రభాతవార్త



గూడెం కొత్తవీధి మండల కేంద్రం, ఆర్వీ నగర్ సంతలో పౌల్ట్రీ, చేపల వ్యర్థాల నిర్వహణపై దుకాణదారులకు పంచాయతీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జీకే వీధి పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, మండల వ్యవసాయ అధికారి గిరిబాబు, పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ చంద్ర పాల్ కలిసి మాంసం, చేపల దుకాణ దారులకు పరిశుభ్రతపై సూచనలు చేశారు. పౌల్ట్రీ, చేపల వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, పంచాయతీ నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే వేయాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలు, రహదారుల పక్కన వ్యర్థాలు వేయడం వల్ల ప్రజారోగ్య సమస్యలు తలెత్తే అవకాశముందని తెలిపారు. అధికారుల ఆదేశాలను ఉల్లంఘించి వ్యర్థాలను నిర్లక్ష్యంగా పారబోస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జిల్లాలో మొదటి రోజు 90.2 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

జిల్లా కలెక్టర్ టి. నిశాంతి

పాడేరు, జూన్1,ప్రభాతవార్త

జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను శత శాతం పంపిణీ చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ టి.నిశాంతి ఆదేశించారు. సోమవారం ఉదయం ఆమె పాడేరు మండలం, పాడేరు పంచాయితీ పాడేరు పాత బస్టాండ్ వీధిలో జిల్లా అధికారులతో కలిసి వీధురు పల్లి దేవుడమ్మ, పాకల వెంకటలక్ష్మి, గుడేటి బ్రమార్తులకు పెన్షన్లను అందజేశారు. జిల్లాలో మొత్తం 73, 549 మంది లబ్దిదారులకు పంపిణీ చేయాల్సి ఉండగా, ఈ రోజు మొదటిరోజు 90.2శాతం అందించడం జరిగిందన్నారు. జిల్లాలో కొన్నిచోట్ల సిగ్నల్ సమస్యలను అధిగమించుటకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక టవర్స్ ఏర్పాట్లు చేశామని, పింఛన్ల పంపిణీలో అల్లూరి సీతారామరాజు జిల్లా మొదటి స్థానంలో నిలవాలని, అందుకు తగ్గట్టు ప్రభుత్వం చేసే పంపిణీని వేగవంతం చేయాలని ఆమె సంబంధిత అధికారులకు ఆదేశం చేశారు. జీసీసీ డైరెక్టర్ బొర్ర నాగరాజు, మరల మని, పీడి డిఆర్డీఏ మురళి, ఇతర ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఒకనేల- ఒక నియోజకవర్గం, నాలుగు సందర్శనలలో భాగంగా బుధవారం హుకుంపేటలో జిల్లా స్థాయి పీజీఆర్ కార్యక్రమం

తప్పనిసరిగా జిల్లా, మండల స్థాయి అధికారులకు హాజరు కావాలి : కలెక్టర్ టి.నిశాంతి ఆదేశం

పాడేరు, జూన్ 01, ప్రభాతవార్త

నేలలో ఒక నియోజకవర్గంలో, 4 సందర్శనలలో భాగంగా పిజిఆర్ఎస్ కార్యక్రమం బుధవారం 03న అరకువేలీ నియోజకవర్గ, హుకుంపేట మండలంలో నిర్వహించనున్నట్లు, అందుకు జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా,మండల స్థాయి అధికారులంద రూ తప్పనిసరిగా పూర్తి సమాచారంతో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ నిషాంతి.టి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఒకనెల-ఒక నియోజక వర్గం- నాలుగు సందర్శనలు, వారానికి 1 మండలం చొప్పున, ఇప్పటికే దుంబ్రిగూడ, అనంతగిరి మండలాలు సందర్శించి పిజిఆర్ఎస్ నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగా పిజిఆర్ఎస్ కార్యక్రమం బుధవారం అరకువేలీ నియోజకవర్గం, హుకుంపేట మండలంలో జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి (ఎఫ్ఏసి) ఎంవీఎస్ లోకేశ్వరరావు, కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి బి.నీలకంతరావు తెలియజేశారు. ప్రజల నుండి వచ్చే అర్జీలను స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని మండల స్థాయిలో పిజిఆర్ఎస్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కావున హుకుంపేట మండల పరిధిలోని ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమనికి హాజరై వారి సమస్యలను విన్నవించుకోవచ్చనని తెలియజేశారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు అందరూ ఉదయం 10.గంటలకు మండల అభివృద్ధి అధికారి వారి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్ణీత సమయానికి ముందుగా పూర్తి సమాచారంతో హాజరుకావాలని, నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని మండల పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తమ సమస్యలపై అర్జీలను అంద జేయవచ్చుని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

ఓటర్ సర్వే శిక్షణ సదస్సును విజయవంతం చేయండి : టీడీపీ మండల అధ్యక్షులు కొండలరావు

గూడెం కొత్తవీధి జూన్ 1, ప్రభాతవార్త

ఓటరు జాబితా సవరణ, సమగ్ర సర్వే శిక్షణా అవగాహన సదస్సులో భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జి.కె.వీధి మండల టీడీపీ అధ్యక్షులు పొత్తూరు కొండలరావు పిలుపునిచ్చారు. తేది 03/06/2026 (బుధవారం) ఉదయం 10.00 గంటలకు జి.కె.వీధి మండల కేంద్రంలోని కళ్యాణ మండపం వద్ద ఈ అవగాహన సదస్సు సమావేశం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఓటరు చేర్పులు, మార్పుల కోసం నిర్వహించే ఈ సదస్సులో ముఖ్య అంశాలపై అవగాహన కల్పిస్తారనీ అన్నారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ,యువకుడిని ఓటరు జాబితాలో చేర్చడం,రెండు చోట్ల ఉన్న ఓటు గుర్తింపులను గుర్తించి తొలగించడం,మృతి చెందిన వారి ఓట్లను జాబితా నుండి తొలగించడం,వివాహం కావడం వల్ల ,వలస వెళ్లడం వల్ల లేదా ఇతర దేశాలలో ఉద్యోగాలు చేయడం వల్ల స్థానికంగా లేని వారి వివరాలను సమగ్ర సర్వేలో నిర్ధారించడం వంటి విషయాలపై సదస్సు ఉంటుందన్నారు. ఈ అవగాహన సదస్సుకు మండలంలోని 16 పంచాయతీలకు చెందిన టీడీపీ నాయకులు, మండల కమిటీ సభ్యులు, ప్రధాన కార్యదర్శులు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు, అనుబంధ కమిటీల ప్రతినిధులు, క్లస్టర్ ఇన్చార్జ్‌లు, మాజీ జెడ్పీటీసీలు, బి.ఎల్.ఓ.లు, ఎం.పీ.టీ.సీలు, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు హాజరుకావాలన్నారు. అలాగే కో-ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్, డైరెక్టర్లు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, గ్రామ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు, గ్రామ అనుబంధ కమిటీ సభ్యులు, బూత్ ఇన్చార్జ్‌లు, బూత్ కమిటీ సభ్యులు, కన్వీనర్లు, కో-కన్వీనర్లు, వార్డు సభ్యులు, కేఎస్ఎస్ కమిటీ సభ్యులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పొత్తూరు కొండలరావు కోరారు.

పిఎఫ్, ఈఎస్ఐ ఖాతాలకు జమ చేయకుండా మోసం చేసిన కాంట్రాక్టుపై చర్య తీసుకోవాలి

సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

అరకు రూరల్, జూన్ 1, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు పరిధిలో ఉన్న అరకు, ముంచింగిపుట్టు, చింతపల్లి, పాడేరు హాస్పిటల్ కార్మికులు సంబంధించిన మాజీ కాంట్రాక్టర్ పిఎఫ్ఈఎస్ఐ కార్మికుల దగ్గర వసూలు చేసిన వాటా పిఎఫ్ ఖాతాకు జమ చేయకుండా మోసం చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, సమస్యల పరిష్కరించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మెడికల్ అండ్ హెల్త్ శానిటేషన్ సెక్యూరిటీ గార్డుల వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అల్లూరి జిల్లా అరుకులోయ ప్రాంతీయ ఆసుపత్రి ముందు పెద్దఎత్తున నిరసన తెలియజేశారు. కార్యక్రమానికి సిఐటియు మండల నాయకులు కే రామారావు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు, పాల్గొని మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం కార్మికులందరినీ తక్షణం రెగ్యులర్ చేయాలని అప్పటివరకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రిటైర్మెంట్ వయోపరిమితి 62 సంవత్సరాలు ఉండాలని అన్నారు పిఎఫ్, ఈఎస్ఐ సంబంధించి పాత కాంట్రాక్టర్ కార్మికుల వద్ద వారి వాటా వేతనాలు కట్ చేసి పిఎఫ్ ఆఫీస్‌కి జమ చేయకుండా లక్షలాది రూపాయలు ఎగ్గొట్టడని వారిపై ప్రభుత్వం ఉన్నతాధికారులు కలగజేసుకొని కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికుల చేత అగ్రిమెంట్లో ఉన్న విధంగా కాకుండా వీరిపై ఇతర పనులు చేయిస్తూ పని ఒత్తిడి తీసుకొస్తున్నారని అన్నారు. జీవో ప్రకారం వేతనాలు చెల్లించడంలేదని అన్నారు. తక్షణం సమస్యలు పరిష్కారం చేయాలని లేకుంటే ఈనెల 9వ తేదీ నుండి 24 గంటలు సమ్మె చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బాలన్న, ద్రౌపతి తదితరులు పాల్గొన్నారు.

ఎబులం కుమ్మర వీధిలో వైద్య శిబిరం

గూడెం కొత్తవీధి,జూన్ 1 ప్రభాతవార్త

మండలంలోని ఎబులం కుమ్మర వీధిలో జీకే వీధి పీహెచ్‌సీ వైద్యాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. హెల్త్ విజిటర్ ఎర్రయ్యమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో జ్వర బాధితులకు రక్త పరీక్షలు నిర్వహించి, మలేరియా నిర్ధారణ కోసం ఆర్‌డీటీ కిట్లతో పరీక్షలు చేపట్టారు. మొత్తం 24 మందిని పరీక్షించగా, 18 మందికి ఆర్‌డీటీ పరీక్షలు నిర్వహించారని, ఎవరికీ మలేరియా నిర్ధారణ కాలేదని వైద్య సిబ్బంది తెలిపారు. బాధితులకు అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ హెల్త్ విజిటర్ ఎర్రయ్యమ్మ పలు సూచనలు చేశారు. మందులను సకాలంలో వినియోగించాలని, కాచిన నీటినే త్రాగాలని సూచించారు. దోమల కాటుకు గురికాకుండా నిద్రించే సమయంలో దోమతెరలు వినియోగించాలని, తద్వారా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను నివారించవచ్చన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రైడే" కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. వర్షాకాలంలో అతిగా మామిడి పండ్లు, పనస తొనలు తినకూడదని, వండిన ఆహార పదార్థాలపై మూతలు పెట్టాలని తెలిపారు. నిల్వ చేసిన ఆహారం, మాంసాహారం తినకుండా, వేడిగా ఉన్నప్పుడే ఆహారం తీసుకోవడం మంచిదన్నారు. కొద్దిపాటి జ్వరం వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ లేదా ఆసుపత్రికి వెళ్లి రక్త పరీక్షలు చేయించుకుని మందులు వాడాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ మధులత, ఏఎన్ఎం దేవి, హెల్త్ అసిస్టెంట్ ఎం. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్.టి.ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఏ.ఎం.సి డైరెక్టర్ శరబన్న దొర



గూడెం కొత్తవీధి, జూన్ 1,ప్రభాతవార్త

గూడెం కొత్త వీధి మండలం రింతాడ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి ఏఎంసి డైరెక్టర్ మొట్టడం శరబన్న దొర పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు కూటమి ప్రభుత్వంలో ప్రతినెల 1వ తేదీన 4000 రూపాయల పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. స్వర్ణ గ్రామం సచివాలయం ఉద్యోగి వెటర్నరీ అసిస్టెంట్ బేరా కృష్ణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించాలి : సబ్ కలెక్టర్‌కి వినతి

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య అల్లూరి జిల్లా సమితి

పాడేరు,జూన్1, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా ఆదివాసిలకు ఖరీఫ్ సీజన్లో రైతులకు, సకాలంలో సబ్సిడీ విత్తనాలు, ఎరువులు ఆదివాసి రైతులకు సకాలంలో అందించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సత్యనారాయణ, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ. గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ: ఆదివాసిలకు ఖరీఫ్ సీజన్లో రైతులకు, సకాలంలో సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, ఖరీఫ్ సీజన్లో రైతు భరోసా రైతులకు అందిస్తే, రైతుల వ్యవసాయానికి విత్తనాలు లాంటిది కొనుక్కోవడానికి రైతులకు ఉపయోగపడుతుందని తొలకరి వర్షాలు పడుతుండడంతో రైతులు ముమ్మరంగా వ్యవసాయ సాగులో నిమగ్నమవుతారు. కనుక తక్షణమే సకాలంలో ప్రభుత్వం సబ్సిడీ మీద విత్తనాలు ఎరువులు రైతులకు పంపిణీ చేయాలని ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సమాఖ్య నాయకులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు పెట్ల పోతురాజు, సింహాచలం అమర్ కే రాజు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో అర్హులైన 'ఎస్టీ నాయక్' సామాజిక వర్గానికి కులధృవీకరణ పత్రాల జారీ

జిల్లా జాయింట్ కలెక్టర్ తిరమాని శ్రీపూజ

పాడేరు,జూన్1, ప్రభాతవార్త

జిల్లాలోని 'ఎస్టీ నాయక్' కులానికి చెందిన అర్హులైన వారందరికీ నిబంధనల ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ తెలిపారు. జిల్లాలో అధికారిక సర్వే గణాంకాల ప్రకారం అల్లూరి సీతారామరాజు జిల్లాలో సుమారు 8,883 ఎస్టీ నాయక్ కుటుంబాలు నివసిస్తున్నట్లు జేసీ పేర్కొన్నారు. ఈ సామాజిక వర్గానికి చెందిన వారు కుల ధృవీకరణ పత్రాల కోసం అవసరమైన అన్ని ఆధారాలు, వివరాలతో తమ పరిధిలోని గ్రామ సచివాలయాల ద్వారా సంబంధిత మండల తహశీల్దార్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సచివాలయం, తహసీల్దార్ స్థాయి పరిశీలన అనంతరం, సబ్ కలెక్టర్ వారికి తుది ఆమోదంతో ఈ సర్టిఫికెట్లు జారీ చేయబడతాయని ఆమె స్పష్టం చేశారు. ఈ జారీ ప్రక్రియను ప్రజల సౌకర్యార్థం రెండు విడతల్లో చేపట్టనున్నట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు. మొదటి విడత (జూన్ నెలలో విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో మొదటి ప్రాధాన్యతగా స్కూల్, కాలేజీ విద్యార్థినీ విద్యార్థులకు, కొత్తగా ఉద్యోగాల కోసం నమోదు చేసుకునే నిరుద్యోగులకు జూన్ నెలలో కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తారని తెలియజేశారు. రెండవ విడత (జూలై నెలలో మొదటి విడత పూర్తి అయిన అనంతరం, జులై నెలలో మిగిలిన కుటుంబ సభ్యులందరికీ రెండవ విడత కింద సర్టిఫికెట్లు అందజేస్తారని, అర్హులైన ఎస్టీ నాయక్ కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సచివాలయాల ద్వారా వెంటనే దరఖాస్తులు నమోదు చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ తెలియజేశారు.

మాదల పంచాయితీ అభివృద్ధికి కృషి చేయాలి

అరకు రూరల్, జూన్ 1, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా అరకులోయ మండలం మాదల గ్రామ పంచాయతీకి చెందిన ప్రజా సంఘ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయతీ అభివృద్ధి కొరకు కేటాయించా లని. సోమ వారం అరకులోయ మండల ఎంపీడీవో, మాదల పంచా యతీ ప్రత్యేక అధికారి వీసం ప్రసాద్‌కి మాదల పంచాయతీ సమస్యలపై మెమొరం అందించారు. పంచా యితీ సమస్యలు కచ్చితంగా పరిష్కరించుటకు మనమందరం కూడా ముందుకు వెళ్దామని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమానికి గిరిజన సంఘ నాయకులు కమ్మిడి రమేష్, పెస కమిటీ సిరిగాం గురుమూర్తి, పంచాయితీ నాయకులు సోమేలి సన్యాసి, గూబయి, ఆనందరావు, జన్ర మద్దు, సోమేశ్రావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ నాయక్ సామాజిక వర్గానికి కుల ధృవీకరణ పత్రాల జారీపై సిపిఎం హర్షం

పాడేరు,జూన్1,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో 'ఎస్టీ నాయక్' సామాజిక వర్గానికి చెందిన అర్హులైన వారందరికీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి సి.పిఎంఅల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ కార్యదర్శి పి.అప్పల నరస హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో సుమారు 8,883 ఎస్టీ నాయక్ కుటుంబాలు నివసిస్తున్నట్లు అధికారిక గణాంకాలు వెల్లడించిన నేపథ్యంలో, విద్యా సంవత్సరం ప్రారంభానికి అనుగుణంగా రెండు విడతల్లో కుల సర్టిఫికెట్లు జారీ చేయాలని తీసుకున్న నిర్ణయం సమయోచితమైనది. ఇది విద్యార్థులు, నిరుద్యోగ యువకులు, ఈ సామాజిక వర్గానికి చెందిన ప్రజలందరికీ ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. ఈ కుల ధ్రువీకరణ పత్రాల ద్వారా విద్యా సంస్థల్లో సీట్లు, ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు ఇతర రిజర్వేషన్ సౌకర్యాలను ఎస్టీ నాయక్ సమాజం సద్వినియోగం చేసుకోవడం సాధ్యమవు తుంది. దీని ద్వారా దీర్ఘకాలంగా వెనుకబడిన ఈ సామాజిక వర్గం అభివృద్ధి మార్గంలో ముందుకు సాగడానికి ఉపయోగ పడుతుందని సి.పిఎం భావిస్తుందన్నారు. ఎస్టీ నాయక్ కుటుంబాలు వెంటనే సమీప గ్రామ సచివాలయాల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు- అధికారులు ప్రక్రియను సకాలంలో, పారదర్శకంగా పూర్తి చేయాలనీ,ఏ విధమైన ఆలస్యం లేదా అవినీతి జరగకుండా పర్యవేక్షణ చేయాలి. సిపిఎం ఈ సానుకూల నిర్ణయం కోసం జిల్లా యంత్రాంగాన్ని అభినందిస్తుందన్నారు. ఈ సామాజిక వర్గం సమగ్ర అభివృద్ధి కోసం ఇలాంటి చర్యలు ఇకపైనా కొనసాగాలని ఆశిస్తుందానిబప్పల నరస అన్నారు.

ఏపీఏ ఇండియా విశాఖ జిల్లా కార్యవర్గం ఎంపిక

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

సైకాలజీ రంగంలో సేవలు అందిస్తున్న అడ్వాన్స్ సైకలాజికల్ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపీఏ ఇండియా) ఉమ్మడి విశాఖపట్నం జిల్లా కార్యవర్గాన్ని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ వరలక్ష్మి తెలిపారు. జిల్లా అధ్యక్షురాలిగా డాక్టర్ జయలక్ష్మి, కార్యదర్శిగా దుర్గాప్రసాద్, కోశా ధికారిగా శ్రీజను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. వైస్ ప్రెసిడెంట్లుగా వి.జి. ప్రసూనాంబ, రాజ్‌కుమార్, జాయింట్ సెక్రటరీలుగా వాణిశర్మ, రమణ సిమ్మలను నియమించినట్లు పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా లావణ్య, ఇందుమతి, వినాయకరావులను, జిల్లా కార్యక్రమాల సమన్వయకర్తగా బి.శర్మిలను ఎంపిక చేసినట్లు తెలిపారు. 2009 నుంచి సైకాలజీ రంగంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్న అసోసియేషన్‌ను 2021లో అధికారికంగా నమోదు చేసినట్లు జాతీయ వర్కింగ్ అధ్యక్షుడు కృష్ణభరత్ తెలిపారు. జాతీయ, రాష్ట్ర కమిటీల మార్గదర్శకత్వంలో విశాఖపట్నం జిల్లాలో సైకాలజీ సేవలను విస్తృతంగా ప్రజలకు చేరువ చేసేలా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు రాష్ట్ర అధ్యక్షు రాలు డాక్టర్ వరలక్ష్మి పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షురాలు డా.జయలక్ష్మి, కార్యదర్శి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సైకాలజీ రంగాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. తమను జిల్లా కార్యవర్గానికి ఎంపిక చేసిన జాతీయ వర్కింగ్ అధ్యక్షుడు కృష్ణభరత్‌కు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. నూతన కార్యవర్గానికి జాతీయ అధ్యక్షుడు డా.జి.రాజేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.నీరజ, పి.ఎం.రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డా.రమేష్ భావిశెట్టి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

దాసరి వెంకటరావు (స్వామి) సేవలు మరువలేనివి

విశాఖపట్నం, జూన్ 1, ప్రభాతవార్త

దాసరి వెంకటేశ్వరరావు (స్వామి) సేవలు మరువలేనివని పలువురు కొనియాడారు. 40 ఏళ్లగా సేవ సేవలు అందించారని తెలిపారు. జిల్లా డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు వాణిజ్య పన్నుల శాఖ హరీష్ జాయింట్ కమిషనర్ డ్రైవర్ల యూనియన్ సభ్యులు పాపారావు, జాతీయ డ్రైవర్ల సంఘం వ్యవస్థాపకుడ వర్మ, డ్రైవర్ల సంఘం కార్యదర్శి రమణ డిఎమ్‌హెచ్ఓ రామారో, ఉమామహేశ్వరావు, జానీ రామకృష్ణ, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఘనంగా ములకలపల్లి పైడిరత్నం 9వ వర్ధంతి: నిరుపేదలకు అన్నదానం

గాజువాక జూన్ 1,ప్రభాతవార్త

కీర్తిశేషులు ములకలపల్లి పైడిరత్నం 9వ వర్ధంతి సందర్భంగా సోమవారం నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా విశాఖపట్నం రైల్వే స్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లో రోడ్డుపై నివసిస్తున్న సుమారు 50 మంది నిరుపేదలకు కుటుంబ సభ్యులు స్వయంగా ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. పైడిరత్నం జ్ఞాపకార్థం ప్రతి ఏటా ఇలాంటి సేవా కార్యక్రమా లు నిర్వహిస్తున్నామని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి బాబురావు, ములకలపల్లి వెంకటేష్, అనిత కుమారి, ధనలత, కోడి సోనియా పాల్గొన్నారు.

గాజువాక ఘోర రోడ్డు ప్రమాదంపై రంగంలోకి క్లూస్ టీం.. ఆధారాల సేకరణ

గాజువాక, జూన్ 1,ప్రభాతవార్త :

గాజువాకలో ఆదివారం శ్రీనగర్ సమీపంలో తెల్లవారిజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ముగ్గురి ప్రాణాలు బలిగొని, మరో ఎనిమిది మందిని తీవ్ర గాయాలపాలు చేసిన ఈ ఘటనపై కారణాలను విశ్లేషించేందుకు సోమవారం ఉదయం క్లూస్ టీం రంగంలోకి దిగింది. నిపుణుల బృందం ప్రమాదం జరిగిన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, బ్రేక్ మార్కులు, వాహనాల డ్యామేజ్ ప్యాటర్న్, రహదారి పరిస్థితులకు సంబంధించిన పలు కీలక సాంకేతిక ఆధారాలను సేకరించింది. ఈ ప్రమాదం అతివేగం వల్ల జరిగిందా లేక సాంకేతిక లోపమా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. సేకరించిన ఆధారాల బేరీజుతో త్వరలోనే ప్రమాదానికి గల పూర్తి కారణాలను వెల్లడిస్తామని దర్యాప్తు అధికారులు తెలిపారు.

గంభీరంలో అంగన్వాడి పిలుస్తోంది కార్యక్రమం

అనందపురం, జూన్ 1, ప్రభాతవార్త

భీమిలి ఐసీడీస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న గంభీరం బీసీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం అంగన్వాడీ పిలుస్తోంది ది కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ. ఎం.శ్రీదేవి మాట్లాడుతూ మూడేళ్లు నిండిన పిల్లలు అందరిని అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని అంగన్వాడీ లో పోషకాహారంతో పాటుగా ఆట పాటలతో విద్య అందిస్తారని పిల్లలకు శారీరక మానసిక సామాజిక అభివృద్ధి ఉంటుందని అవగాహన కల్పించారు. తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలతో సూపర్వైజర్ శిరీషా ర్యాలీ నిర్వహించారు. ఇళ్లను సందర్శించి మూడేళ్ల నిండిన ఒక బాలుడును చేర్చుకున్నారు. గొంతినవానిపాలెంలో అంగన్వాడీ పిలుస్తుంది కార్యక్రమాన్ని సూపర్వైజర్ పివివి రత్నం నిర్వహించారు. పిల్లలు అందరిని అంగన్వాడీకి పంపించడం ద్వారా పిల్లలలో అభివృద్ధి బాగుంటందని భాష మేధాభివృద్ధి పెరుగుతాయని వివరించారు.

డ్రోన్‌లతో చల్లేందుకు విత్తనాల గోళీలు తయారు చేయండి

మనం తినే పండ్లతో సామాజిక వనాలు పెంచుదాం -విత్తన బంతులతో శీతోష్ణస్థితి వేడెక్కకుండా కృషి చేయాలి -విత్తనాల బంతులతో పచ్చదనం పరిడవిల్లాలి -జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ

విశాఖపట్నం జూన్ 1,ప్రభాతవార్తత

డ్రోన్‌లతో చల్లేందుకు విత్తనాల గోళీలు తయారు చేయండి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపు నిచ్చారు. సోమవారం ఉదయం ఎంవిపి కాలనీలో వారు నివసించే ఇంటి వద్ద విలేకరులతో మాట్లాడారు. విత్తనాల బంతులతో పాటు, విత్తనాల గోళీలు తయారు చేయాలని కోరారు. విత్తన బంతులు మనుషుల ద్వారా, హెలికాప్టర్లు ద్వారా జల్లవచ్చు అని, ఆరు మిల్లీ మీటర్ల సైజ్‌లో తయారు చేసిన విత్తనాల గోళీలు డ్రోన్‌లతో కొండలమీద వేయవచ్చు అని వివరించారు. మనం తినే మామిడి పండ్లు, నేరేడు, ఈత, నారింజ, శీతాకాలం, రామాఫలం, సపోటా పండ్ల విత్తనాలు, మన ఇంటి దగ్గరలో లభ్యం అయ్యే పంచదార పళ్ళు, బొడ్డ, కుంకుడుకాయ, చింత, పొగడ, కానుగ, తురాయి, రేల తదితర విత్తనాలతో సామాజిక వనాలు పెంచుదాం అన్నారు. ఈ విధంగా విత్తన బంతులతో శీతోష్ణస్థితి వేడెక్కకుండా కృషి చేయాలి అని కోరారు. విత్తనాల బంతులు తయారు చేయడం అనేది 10 వేల సంవత్సరాల క్రిందట మొదలయ్యింది అని, దీనిని ఆదిమానవులు ఏనుగు లద్దెలో నుండి మొక్కలు రావడం చూసి ఆ విధానం అవలంబించినట్లు చరిత్రకారులు భావిస్తున్నారు. విత్తనాల బంతులతో పచ్చదనం పరిడవిల్లెలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ సమన్వయకర్త జె రాజేశ్వరి, ఏక్షన్ ఎయిడ్ సంస్థ ప్రతినిధి ఐ.కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ కోస్తా రైల్వే జోన్ కల సాకారం : గాజువాకలో కూటమి సంబరాలు

గాజువాక,జూన్ 1,ప్రభాతవార్త

దశాబ్దాల ఉత్తరాంధ్ర ప్రజల కల అయిన 'దక్షిణ కోస్తా రైల్వే జోన్' కార్యకలాపాలు ప్రారంభం కావడంపై కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జూన్ 1వ తేదీ (నేడు) నుంచి ఈ జోన్ విధులను ప్రారంభించడం తో దువ్వాడ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో కూటమి శ్రేణు లు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాలుస్తూ, మిఠాయిలు పంచుకుంటూ తీన్‌మార్ డప్పుల మోతలతో సందడి చేశారు. ఈ సందర్భంగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ విభజిత ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇది ఒక కీలక ఘట్టమని, రైల్వే జోన్‌ను సాకారం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. నేటి నుంచే విశాఖలో రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. బీజేపీ నేత కరణంరెడ్డి నరసింగ రావు మాట్లాడుతూ ఎలాంటి ఆర్భాటాలు లేకుండానే నేడు ప్రారంభోత్సవం జరిగిందని, డీఆర్ఎంలు ఇప్పటికే విశాఖ చేరుకున్నారని తెలిపారు. ప్రస్తుతం విశాఖ సిరిపురంలోని 'ది డెక్' భవనం నుంచి జోన్ కార్యకలాపాలు సాగుతాయని, దీని పరిధిలోకి విశాఖ, విజయవాడ, గుంతకల్, గుంటూరు డివిజన్లు వస్తాయని వివరించారు. జనసేన గాజువాక ఇంచార్జ్ కోన తాతారావు మాట్లాడుతూ ప్రత్యేక రైల్వే జోన్ ద్వారా ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. జోన్ ఏర్పాటుకు సహకరించిన ప్రధాని మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు కూటమి నేతలు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ నేత ప్రసాదుల శ్రీనివాసరావుతో పాటు కూటమి నాయకులు అశోక్, పావని, రాజాన రామారావు, పల్లా చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం రైల్వే ట్రాక్ వాసులకు తాగునీటి కనెక్షన్లు పునరుద్ధరించాలి

కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్‌కు వినతి

గాజువాక,జూన్ 1,ప్రభాతవార్త

జీవీఎంసీ 68వ వార్డు పరిధిలోని అక్కిరెడ్డి పాలెం రైల్వే ట్రాక్ ప్రాంతంలో తొలగించిన తాగునీటి కనెక్షన్లను తక్షణమే పునరుద్ధరించాలని మాజీ కార్పొరేటర్ గుడివాడ అనూష, వైకాపా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గుడివాడ లతీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్‌లకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదరు ప్రాంతంలో గత 40 ఏళ్లుగా సుమారు 150 పేద కుటుంబాలు నివాసముంటున్నాయని, గతంలో నిబంధనల ప్రకారం ఇండెమ్నిటీ బాండ్లు తీసుకున్న తర్వాతే వారికి 70 తాగునీటి కనెక్షన్లు మంజూరు చేశారని తెలిపారు. ప్రస్తుతం అక్కడ ఎలాంటి ప్రభుత్వ ప్రాజెక్టులు అమలులో లేకపోయినప్పటికీ, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కనెక్షన్లను తొలగించడం అన్యాయమన్నారు. దీనివల్ల మహిళలు, చిన్నారులు, వృద్ధులు తాగునీరు దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు తాగునీటి సౌకర్యాన్ని నిరాకరించడం మానవతా దృక్పథానికి విరుద్ధమని పేర్కొంటూ.. అధికారులు స్పందించి తక్షణమే కనెక్షన్లను పునరుద్ధరించాలని, చట్టబద్ధమైన పునరావాసం కల్పించే వరకు పౌర సౌకర్యాలను నిలిపివేయవద్దని వారు విజ్ఞప్తి చేశారు.

గాజువాక గ్రంథాలయంలో బాలల దినోత్సవం

గాజువాక,జూన్ 1,ప్రభాతవార్త

స్థానిక శాఖా గ్రంథాలయ వేసవి శిక్షణ శిబిరంలో సోమవారం అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, 'హ్యాపీ చిల్డ్రన్స్ డే' థీమ్‌తో ఆకర్షణీయమైన చిత్రాలను గీశారు. గ్రంథాలయ అధికారిణి బి. సూర్యకళ విద్యార్థులను విజ్ఞాన పథం వైపు నడిపించేలా మార్గదర్శనం చేస్తూ.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి కమిటీ సభ్యులు టి.శ్రీరామమూర్తి మాట్లాడుతూ బాల్యంలో అలవర్చుకోవాల్సిన క్రమశిక్షణ, ఉత్తమ విలువల గురించి వివరించారు. జాతీయ గీతాలాపనతో ఈ కార్యక్రమం ముగిసింది.

నాలుగు దశాబ్దాల ఉత్తరాంధ్ర కల సాకారం..

ప్రధాని మోదీకి ధన్యవాదములు తెలియజేసిన బీజేపీ జనతా వారధి కో కన్వీనర్ మూల వెంకటరావు

విశాఖపట్నం, జూన్ 1,ప్రభాతవార్త

విశాఖపట్నం కేంద్రంగా 18వ రైల్వే జోన్‌గా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఈరోజు నుంచి అధికారికంగా ప్రారంభం కానుండటం చారిత్రాత్మక మైలు రాయి అని, రాష్ట్ర విభజన తర్వాత కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన ప్రధాన హామీలలో రైల్వే జోన్ ఒకటి ఉండగా దీని అమలు ఇప్పుడు కార్యరూపం దాల్చడం రాష్ట్రాభివృద్ధికి కీలక అడుగుగా భావిస్తున్నామని మూల వెంకటరావు తెలిపారు. దీని వలన రైల్వే మౌలిక వసతుల విస్తరణ, కొత్త రైళ్లు, ప్రాజెక్టుల వేగవంతానికి జోన్ దోహదం చేస్తుందని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. 2019 ఎన్నికల్లో జోన్‌ను ప్రకటించిన ప్రధాని మోదీ తన వాగ్దానాన్ని విజయవంతంగా పూర్తి చేశారన్నారు. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు కోసం ఉత్తరాంధ్ర ప్రజలు రాజకీయాలకు అతీతంగా సుదీర్ఘ కాలం పాటు పోరాటం చేశారని, కేంద్రంలోని అప్పటి యూపీఏ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఉత్తరాది రాష్ట్రాల ప్రాబల్యం వలన అది సంవత్సరాల తరబడి కార్యరూపం దాల్చలేదని వెంకటరావు అన్నారు. ఇప్పటికి మోదీ ఆశీస్సులతో ఉత్తరాంధ్ర ప్రజల కల నెరవేరిందని, రైల్వే నియామకాలు, పరీక్షా కేంద్రాలు, పరిపాలన నిర్ణయాలలో స్థానిక యువతకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. రైల్వే ఆదాయంలో సరకు రవాణాదే ప్రధాన వాటా అని, పాత వాల్తేరు డివిజన్ దేశంలోనే అత్యధిక సరకు రవాణ నిర్వహించేదన్నారు. అన్ని భాగాల్లో అత్యధిక ఆదాయం సమకూర్చే కె కె లైన్ మాత్రం రాయగడ జోన్ కు వెళ్లిపోవడం బాధాకరమని, దక్షిణ కోస్తా రైల్వే జోన్ రాబోయే సంవత్సరాలలో ఎక్కువ పెట్టుబడులను ఆకర్షించి, ఎక్కువ ఆదాయం సమకూర్చుకోవాలన్నారు. ఈ శుభ తరుణంలో యువతకు ఉపాధి కల్పించాలి అని కోరుకుంటున్నట్లు మూల వెంకటరావు తెలిపారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి

పీజీఆర్ఎస్ సమీక్షలో జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ -వివిధ సమస్యలపై 339 వినతులు సమర్పించిన ప్రజలు

విశాఖపట్నం, జూన్ 01, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా ప్రజల నుంచి వచ్చే వినతులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత కాలపరిమితిలోగా ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ వేదికగా అందుతున్న కొన్ని సేవలను ప్రత్యేకంగా నమోదు చేయాలని సూచించిన కలెక్టర్, సమస్యకు సరైన పరిష్కారం చూపటంతో పాటు సంబంధిత ఎండార్స్‌మెంట్‌ను కూడా ఫిర్యాదుదారులకు అందజేయాలని చెప్పారు.

వివిధ సమస్యలపై 339 వినతులు సమర్పణ

పీజీఆర్ఎస్‌లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు భూ వివాదాలు, ఉపాధి, సంక్షేమ పథకాలు, ఆదాయ ధ్రువపత్రాలు, గృహ స్థలాలు, తాగునీరు, పెన్షన్లు తదితర సమస్యలపై ప్రజలు 339 వినతులు సమర్పించారు. వాటిలో రెవెన్యూ విభాగానికి సంబంధించి 95, జీవీఎంసీకి చెందినవి 106, పోలీస్ శాఖకు సంబంధించి 22, ఇతర విభాగాలకు చెందినవి 116 ఉన్నాయి. సాధారణ పీజీఆర్ఎస్‌లో కలెక్టర్‌తో పాటు, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.విశ్వేశ్వర నాయుడు, ఏడీసీ సత్యవేణి, ఆర్డీవో శేషశైలజ, రెవెన్యూ క్లినిక్‌లో ఆర్డీవోలు, తహశీల్దార్లు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఫిర్యాదులు

విశాఖపట్నం జూన్ 1 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు సోమవారం 135 ఫిర్యాదులు వచ్చాయి. ప్రతీ సోమవారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహిస్తున్న ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత భాగ్చి ప్రత్యక్షంగా నగర పోలీసు సమావేశమందిరం నందు ఉండి, నగర సబ్-డివిజన్ ఏ.సి.పిలు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ, ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి 135 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు కమిషనర్ కి అందజేశారు. సిపి ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయంగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు. ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

ఆపస్ నూతన కమిటీ ఇదే..!

ఆనందపురం,జూన్ 01, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జీవీఎంసీ కమిటీని ఎన్నుకొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు సవన్న బాలాజీ స్వయంగా పేర్లు ప్రకటించి ప్రమాణ స్వీకారం చేయించారు. సంఘం ప్రతిజ్ఞ చేయించి నియామక పత్రాలు అందించారు. ఆపస్ జీవీఎంసీ కమిటీ అధ్యక్షులుగా ఏ.ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా సంఘం దొరబాబు, అదనపు ప్రధాన కార్యదర్శిగా బడిగంట గణపతి, సహాధ్యక్షుడిగా ఎస్.రాంబాబు, ఉపాధ్యక్షులుగా సిద్ధా పవన్, ఆశా లతలు, ఆర్థిక కార్యదర్శిగా కె.శివ, మహిళా కార్యదర్శిగా మమత, సహాయ కార్యదర్శిగా జి.వినయ్, కార్యదర్శులుగా బి.అనూష, వి.లావణ్య, ఎం.రాజేశ్వరి, కె.ధనూషలను ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రకటించడమైనది. జిల్లా అధ్యక్షులు అవనాపు అరుణ్ కుమార్ అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ పట్నాయక్ రాష్ట్ర కార్యదర్శి మారకొండ పట్నాయకుని శ్రీనివాస్ మహిళా కార్యదర్శి రామలక్ష్మి జీవీఎంసీ ప్రధాన కార్యదర్శి సంగం దొరబాబు నాయకులు విన్నకోట ఫణికుమార్, అప్పారావు అప్పలనాయుడు, గిరి, గణపతి పాల్గొన్నారు.

గోస్తని నదిలో పడి వ్యక్తి మృతి

ఆనందపురం,జూన్ 01, ప్రభాతవార్త

ఆనందపురం మండలం భోని గ్రామ సమీపంలోని గోసని నదిలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదం నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కృష్ణాపురం గ్రామానికి చెందిన కంఠబోతు రమణ (57) గత నెల 30వ తేదీన భోని గ్రామంలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లారు. అనంతరం ఆయన ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. తండ్రి ఆచూకీ కోసం కుమారుడు కంఠబోతు గురునాథ్ గాలింపు చర్యలు చేపట్టాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం భోని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గోసని నదిలో ఓ మృతదేహం కనిపించినట్లు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న గురునాథ్, మృతదేహాన్ని తన తండ్రి రమణగా గుర్తించాడు. ప్రాథమిక సమాచారం ప్రకారం, రమణ నది ఒడ్డున ఉన్న ఇసుక బాట మార్గంలో నడుచుకుంటూ వెళ్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి నదిలో పడిపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ ఘటనపై ఆనందపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఆనందపురం సీఐ వాసు నాయుడు పర్యవేక్షణలో కేసు దర్యాప్తు కొనసాగుతుండగా, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రావుకు విచారణ బాధ్యతలు అప్పగించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడి కానున్నాయి.

నేటి నుండి విశాఖ శిరిడి సాయి సంస్థాన్ బ్రహ్మోత్సవాలు

బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయండి : ఫౌండర్ ప్రెసిడెంట్ బి.ఉదయ్ లక్ష్మి

ఆరిలోవ, జూన్ 1, ప్రభాతవార్త

విశాఖ షిరిడి సాయి సంస్థాన్ బ్రహ్మోత్సవాలు నేటి నుండి 4వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ యొక్క బ్రహ్మోత్సవాలు అందరూ కలిసి విజయవంతం చేయాలని ఫౌండర్ ప్రెసిడెంట్ (ఐఏఎస్) బి.ఉదయ్ లక్ష్మీ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్థానిక తొమ్మిదో వార్డ్ హనుమంతువాక విమ్స్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న విశాఖ షిరిడి సాయి సంస్థాన్ ఆలయ 9వ బ్రహ్మోత్సవాలు నేటి నుండి నాలుగో తేదీ వరకు షిరిడి సాయిబాబా వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నట్లు తెలిపారు. మంగళవారం 108 కలశాలతో బాబా వారికి క్షీరాభిషేకము, లక్ష్మీ గణపతి హోమం, శ్రీ వేదానంద సరస్వతి మహారాజ్ వారి ప్రవచనం, అదేవిధంగా బుధవారం కాకడ హారతి, పంచామృత అభిషేకం, బాబా వారి హారతి, ఊరేగింపు పూలాభిషేకం, నక్షత్ర హారతి, గురువారం ఆలయ ప్రాంగణం నందు సుమారు 3,000 మందికి పైగా భారీ అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ చైర్మన్ బీవీ రమణ కుమార్ ఐపీఎస్ (రిటైర్డ్), ఆర్గనైజింగ్ సెక్రటరీ జయశంకర్, వైస్ ప్రెసిడెంట్ డి.పద్మావతి పాల్గొన్నారు.

33శాతం మహిళా రిజర్వేషన్లలో బిసి మహిళా వాటా తేల్చాలి

-గొర్లె శ్రీనివాస నాయుడు కన్వీనర్ ఉత్తరాంధ్ర పొలిటికల్ జెఎసి

విశాఖపట్నం, జూన్ 1, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ మహానాడులో పార్లమెంటు బిల్లుతో సంబంధం లేకుండా పార్టీ పరంగా చట్ట సభలలో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు మొట్టమొదటిసారిగా 2029 నుండే ఆంధ్రాప్రదేశ్ అమలు జరుపుతామన్న చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించిన తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మానవవనరులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు మహిళా లోకం తరుపున ధన్యవాదాలు తెలియజేస్తూ ఆ 33 శాతం రిజర్వేషన్లో బిసి మహిళాల సబ్ కోటా సంగతి తేల్చాలంటూ ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం నుండి ఉత్తరాంధ్ర పొలిటికల్ జె ఎ సి కన్వీనర్ గొర్లె శ్రీనివాస నాయుడు కోరారు. ఈ రోజు గ్రీవెన్స్ డే సందర్భంగా 33 శాతం చట్ట సభల మహిళ రిజర్వేషన్ల లో బిసి మహిళాలకు సబ్ కోటా కేటాయించేలా ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసినదిగా కలెక్టర్‌కు మెమొరాండం సమర్పిస్తూ ఆమేరకు డిమాండ్ చేశారు. ఆధిపత్య వర్గ మహిళల కంటే బిసి మహిళలు మరింత బలహీనవర్గమైనందున ఈనాడు చట్టసభల రిజర్వేషన్లు లో బి.సి మహిళలకు కోటా తప్పక ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర పొలిటికల్ జె ఎ సి కన్వీనర్ గొర్లె శ్రీనివాస నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ని శ్రీనివాస్ రావు బిసి ఎంప్లాయిస్ అధ్యక్షులు వై వి రావు ఉత్తరాంధ్ర బిసి మహిళా అధ్యక్షురాలు బి పి ఎస్ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

సిసిహెచ్‌లకు రేవిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంటలపై శిక్షణ

పద్మనాభం, జూన్ 1, ప్రభాతవార్త

మండలంలో రేవిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం అదే పాఠశాల, ప్రాధమిక పాఠశాల సిసిహెచ్‌లకు వంటల పోటీలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎండాడ నుండి వచ్చిన యుకుమారి మధ్యాహ్నం భోజనం పథకం నిర్వాహణలో పాటించాల్సిన పద్దతులు, పోషకాహార విలువలు, నిర్వాహణలో లోపాలను అధిగమించే పరిష్కారాలు, వంట సమయంలో ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన వంటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజినిగిరి శంకరరావు, ఎంఈఒ పివి రమణ, ఉపాధ్యాయులు కృష్ణారావు, సిఆర్ పి జెట్లయ్య పాల్గొన్నారు.

క్రీడాకారుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు గ్రామ స్థాయి క్రీడలు దోహదపడతాయి

మాధవధార, జూన్ 1, ప్రభాతవార్త

కీర్తిశేషులు కూన అవినాష్ 7వ వర్ధంతి సందర్భంగా మాధవధార మాధవ యువజన సమాజం ఆవరణలో సోమవారం వర్ధంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో శ్రీకాకుళం ఆముదాలవలస శాసనసభ్యులు, పియుసి చైర్మన్ కూన రవికుమార్ కీర్తిశేషులు కూన అవినాష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూన అవినాష్ సావే ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా పేద మధ్య తరగతి ప్రజలకు అందే విధంగా మంచి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. మూడు రోజులు పాటు షటిల్ బ్యాట్మింటన్ పోటీలు ప్రారంభించి క్రీడాకారుల్లో సృజనాత్మకతను వెలికి తీసుకెందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని అవినాష్ సావే ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ కూన వెంకట్రావు అభినందించారు. ఈ సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహించిన బ్యాట్మింటన్ పోటీల్లో క్రీడాకారులకు ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానంలో గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతి అందజేశారు. అదేవిధంగా మాధవధార ఆ ప్రాంతంలో బాక్సింగ్ క్రీడాకారులకు టీ షర్టులను అందజేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వెయిట్ లిఫ్టింగ్ కార్యదర్శి కంచరాన సూర్యనారాయణ, స్టేట్ బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పూజారి మధుసూదన్ రావు, ప్రముఖ న్యాయవాది బ్యాట్మింటన్ క్రీడాకారుడు సనపల నరసింహాస్వామి, 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల వరప్రసాద్, బాక్సింగ్ క్రీడాకారుడు పప్పల వరహానరసింహం, పొన్నాడ రాంబాబు, వావిలపల్లి వెంకటరావు, సనపల నారాయణస్వామి, కూన జనార్ధనమ్మ, దుంపల మృదుల, సనపల ధనుంజయ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

పొట్నూరు మజ్జవాని చెరువులో అక్రమమట్టి తవ్వకాలపై ఫిర్యాదు

పద్మనాభం, జూన్ 1, ప్రభాతవార్త

మండలంలో పొట్నూరు గ్రామంలో ఉన్న మజ్జివాని చెరువులో ఎటువంటి అనుమతులు లేకుండా బడాబాబులు అక్రమమట్టి తవ్వకాలు జోరుగా సాగిస్తున్నారని గ్రామ ప్రజలు రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ చెరువులో మట్టితవ్వడానికి దారి ఏర్పాటు చేసుకోవడానికి చెరువు గట్టు తవ్వి గత రెండు రోజులుగా దౌర్జన్యంగా అక్రమ మట్టి తవ్వకాలను ఎదచ్చగా జరుపుతున్నారని అన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అనుమతులు లేకుండా అధికారులు, పోలీసులు కళ్లెదురుగా మట్టితవ్వకాలు జరిపి,తమ భూములకు భీమశింగు, పొట్నూరు రోడ్డు నుండి రోడ్డును నిర్మించుకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే చెరువులో తాటి చెట్లను ఇబ్బడిముబ్బడిగా బడాబాబులు పడేసారని, దీంతో పశువులు, గొర్రెలు, మేకలు గాయాల పాలవు తున్నాయని రైతులు తెలిపారు. అక్రమమట్టి తవ్వకాలు జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

13వ వార్డులో అర్హులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ అందజేత

ఆరిలోవ, జూన్ 1, ప్రభాతవార్త

తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలు మేరకు స్థానిక 13వ వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు ఆధ్వర్యంలో నాయకులతో కలిసి వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు వారి ఇంటి వద్దకు సచివాలయ సిబ్బందితో కలిసి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ అందజేశారు. ఈ క్రమంలో పల్లి కోటేశ్వరరావు అనే వృద్ధుడు పెన్షన్ తీసుకుంటుండగా గత నెల మరణించగా జీవిత భాగస్వామి అయినటువంటి పల్లి చంద్రమ్మకు కొత్త పెన్షన్ ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ అధికారి ప్రతినిధి పోత్రకండ ధర్మారావు, వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, ఉపాధ్యక్షులు మారిక జక్కన్న, సీనియర్ నాయకులు కెల్లా సత్యనారాయణ, వార్డు మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, నాయకులు మానేపల్లి సుబ్బారావు, గురజాపు సురేంద్ర,దేవర శ్రీనివాస్,కుప్పిలి లక్ష్మణరావు, పేపకాయల పుష్పలత, రొక్కం నరేష్, కంఠ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆపస్ నూతన కమిటీ ఏర్పాటు

ఆనందపురం, జూన్ 1, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జీవీఎంసీ కమిటీని సోమవారం ఎన్నుకొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు సవన్నగారి బాలాజీ స్వయంగా పేర్లు ప్రకటించి ప్రమాణ స్వీకారం చేయించారు. సంఘం ప్రతిజ్ఞ చేయించి నియామక పత్రాలు అందించారు. ఆపస్ జీవీఎంసీ కమిటీ అధ్యక్షులుగా ఏ.ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా సంఘం దొరబాబు, అదనపు ప్రధాన కార్యదర్శిగా బడిగంట గణపతి, సహాధ్యక్షుడిగా ఎస్. రాంబాబు, ఉపాధ్యక్షులుగా సిద్ధా పవన్, ఆశా లత, ఆర్థిక కార్యదర్శిగా కె.శివ, మహిళా కార్యదర్శిగా మమత, సహాయ కార్యదర్శిగా జి.వినయ్, కార్యదర్శులుగా బి.అనూష, వి.లావణ్య, ఎం.రాజేశ్వరి, కె.ధనూషలను ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రకటించడమైనది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు అవనాపు అరుణ్ కుమార్ అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ పట్నాయక్ రాష్ట్ర కార్యదర్శి మారకొండ పట్నాయకుని శ్రీనివాస్ మహిళా కార్యదర్శి రామలక్ష్మి జీవీఎంసీ ప్రధాన కార్యదర్శి సంగం దొరబాబు నాయకులు విన్నకోట ఫణికుమార్, అప్పారావు అప్పల నాయుడు, గిరి, గణపతి పాల్గొన్నారు.

మద్దిగ్రామ జంక్షన్‌లో ఘనంగా ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

పద్మనాభం,జూన్ 1, ప్రభాతవార్త

మండలంలో మద్దిగ్రామ జంక్షనులో ఉన్న ఆంజనేయస్వామి ఆలయ 23వ వార్షికోత్సవంను సోమవారం గ్రామ ప్రజలు ఘనంగా నిర్వ హించారు. ఉదయం అర్చకులు సీతారామా చార్యులు స్వామివారికి పంచామృత అభిషేకాలు చేసారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. దీంతో భక్తులు స్వామి వారికి విశేష పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి రంగులు వేయడంతో ఆకర్షణీయంగా కనిపిస్తుంది. తరువాత భక్తులు సహకారంతో సుమారు నాలుగు వేలమందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుగత సత్యనారాయణ, పైడిరాజు, బుజ్జి, అప్పలనాయుడు పాల్గొన్నారు.

ఏపీ పీజీ సెట్‌లో విశాఖ విద్యార్థినికి 3వ ర్యాంకు

విశాఖపట్నం, జూన్ 1, ప్రభాతావార్త

విశాఖ మల్కాపురానికి చెందిన విద్యార్థిని నునబర్తి యజ్ఞ రత్నప్రియ ఇటీవల ప్రకటించిన ఏపీ పీజీ సెట్-2026 ఎంట్రన్స్ ఫలితాలలో సైన్స్ విభాగానికి సంబంధించి, రాష్ట్ర స్థాయి 3వ ర్యాంకు సాధించి ప్రతిభను కనబరిచారు. తిరుపతి, ఎస్వి యూనివర్సిటీ నిర్వహించిన ఎంట్రన్స్ పోటీల్లో ఈమె లైఫ్ సైన్సెస్‌లో ఈ ప్రతిభను కనబరచడం విశేషం. సాధారణ మధ్యతరగతికి చెందిన ఈమె తండ్రి నునబర్తి రవికుమార్ ప్రైవేటు ఉద్యోగి కాగా, తల్లి సుధారాణి గృహిణి.ఎటువంటి కోచింగ్ లేకుండానే ఇంటి దగ్గర చదివి, రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు సాధించడం విశేషం. రత్న ప్రియ తన ఎస్ఎస్‌సి మల్కాపురం సెయింట్ జోసెఫ్‌లో పూర్తిచేసి, విశాఖలోని శ్రీ విశ్వ జూనియర్ కళాశాలలో బైపిసి చదివారు. అనంతరం లంకపల్లి బుల్లయ్య కళాశాలలో బీఎస్సీ బయోటెక్నాలజీ పూర్తి చేశారు. ఈమె మూడో ర్యాంకు సాధించడం పట్ల న్యాయవాదులు నునబర్తి శశిభూషణ్ చలపతి, కదిరి రాము, కేఎస్ చలంతో పాటు, పలు విద్యాసంస్థల యాజమాన్యాలు, మేధావులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

vsp10:vsp10.qxd 01-06-2026 21:00 Page 1

పీఎం అజయ్ పథకం ద్వారా ఫొటో స్టూడియో మంజూరు

ప్రారంభించిన ఎంపీపీ రాజాన శేషు

ఎలమంచిలి, జూన్ 1, ప్రభాతవార్త:

మండలంలోని కృష్ణాపురం గ్రామంలో పీఎం అజయ్ పథకం ద్వారా ఎస్. సి, సూర్య స్వయం సహాయక సంఘం సభ్యులు పిల్లి సింహాచలంకి లక్ష రూపాయల యూనిట్ వ్యయంతో 0.50 లక్షల సబ్సిడీతో మంజూరైన ఫోటో స్టూడియోను సోమవారం ఎంపీపీ రాజాన శేషు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాజాన శేషు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు ఉపాధి అవకాశాలు అందేలా కృషి చేయడమే తమ బాధ్యతగా భావిస్తున్నట్లు అన్నారు. అనంతరం పిఎన్ఆర్ పేట గ్రామానికి చెందిన మొగ్గా మాణిక్యంకి నూతనంగా మంజూరైన స్పోజ్ పెన్షన్ ఎంపీపీ రాజన్న శేషు అందజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి దీపిక, ఏవో శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో అనంత్ నాగ్, జనసేన పార్టీ మండల పార్టీ కార్యదర్శి నాని, రుపుణీపురం టిడిపి నాయకులు కాళ్ల రాజు నాయుడు, జనసేన పార్టీ నాయకులు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి : ఎంఈవో

అనకాపల్లి , జూన్ 1, (ప్రభాత వార్త) :

ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మండల విద్యాశాఖ అధికారి కే శ్రీదేవి మధ్యాహ్న భజన పథకం నిర్వాహకులకు సూచించారు. స్థానిక నిదానం దొడ్డి మున్సిపల్ మోడల్ ప్రైమరీ పాఠశాలలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనకాపల్లి మండలంలో గల ప్రైమరీ స్కూల్స్, అప్పర్ ప్రైమరీ స్కూల్స్, హై స్కూల్స్ అన్ని స్కూల్స్‌లోను మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని శుభ్రత పాటించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నిర్వాహకులకు ఫుడ్ కాంపిటేషన్స్ నిర్వహించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్ ఆపరేటర్ ప్రసాద్ , మధ్యాహ్న భోజన పథక జిల్లా యూనియన్ అధ్యక్షురాలు వరలక్ష్మి , క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ఎస్ శంకరరావు పి వెంకటేష్, పి నీలవేణి, కే కుమారి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ బాలల దినోత్సవ వేడుకలు

అనకాపల్లి , జూన్ 1, (ప్రభాతవార్త):

సిద్దార్థ సోషల్ సర్వీస్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగ భూషణం ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు భవన్‌లో అంతర్జాతీయ బాలల దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయిలో గల 6 నుండి 10 వతరగతి విద్యార్థిని, విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 26 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 6 మందిని విజేతలుగా నేను ఇచ్చిన విద్యార్థులకు ముఖ్య అతిథి మహిళా పోలీస్ ఎస్సై పి.రాములమ్మ ప్రసంసాపత్రములు, మెరిట్ మెడల్స్, గిఫ్టులు, అందజేసి కండువాలతో సత్కరించి బహుమతులు ప్రదానం చేశారు. పి.రాములమ్మ మాట్లాడుతూ అంతర్జాతీయ బాలల దినోత్సవమును పురస్కరించుకొని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన పెంపొందించడము, అలాగే వారిలో గల సృజనాత్మక ఆలోచనలు వెలికి తీయడానికి ఎంతో ఉపయోగపడగలవని ఇటువంటి పోటీలు విద్యార్థులలో గల మేధస్సుతో పాటు పర్యావరణ పెంపుదలపై ఆశక్తిని పెంచేలా ఉపయోగ పడుతుందని అన్నారు. కార్యక్రమంలోవిశ్రాంత డ్రాయింగ్ టీచర్ (పోటీల న్యాయ నిర్ణేత) కోట సూర్యనారాయణ, శాస్త్రి, సిద్దార్థ అసోసియేషన్, సహాయ కార్యదర్శి రొబ్బి మల్లేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు వెంకట రమణమూర్తి, బొడ్డు సోమరాజు, ఊడా నాగేశ్వరరావు, ఎల్వి.ఏ.రామారావు, పొట్టి శ్రీరాములు భవన్ చైర్మన్ పిరాట్ల నరసింహమూర్తి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇరువాడలో పింఛన్ల పంపిణీ

లబ్ధిదారులతో మమేకమైన ఎమ్మెల్యే విజయ్‌కుమార్

(అచ్యుతాపురం, జూన్ 1, ప్రభాతవార్త) :

సామాజిక భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటోందని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అన్నారు. ఇరువాడలో సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు.గ్రామంలోని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు స్వయంగా పింఛన్లు అందజేసిన ఎమ్మెల్యే, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి నెలా ఇంటి వద్దకే పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి అనే ద్విముఖ వ్యూహంతో ముందుకు సాగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారా నికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ పారదర్శకంగా అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో చిన్నారావు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పథకాలన్నీ అమలు చేయాలి : సీఐటీయూ

(అచ్చుతాపురం, జూన్ 1, ప్రభాతవార్త) :

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అందించే అన్ని సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. తిమ్మరాజుపేట, కొండకర్ల, దోసూరు, అచ్చుతాపురం గ్రామాల్లో భవన నిర్మాణ కార్మికుల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్. రాము, నాయకుడు కె. సోమునాయుడు మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ కోసం కార్మికులు సంవత్సరాలుగా పోరాడారని తెలిపారు. అయితే బోర్డు పునరుద్ధరించినప్పటికీ కార్మికులకు అందాల్సిన 11 రకాల సంక్షేమ పథకాలలో ప్రస్తుతం వివాహ కానుక, ప్రసూతి సహాయం, సహజ మరణ సహాయం, అంత్యక్రియల ఖర్చు సహాయం వంటి నాలుగు పథకాలు మాత్రమే అమలు చేస్తున్నారని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు రాజన్న అప్పలనాయుడు, నాయకులు పీ. రాజు, రమేష్, ఆర్. చిట్టిబాబు, వసంత, పైడిరాజు, హరి, కె. రాజు (చిన్న) పాల్గొన్నారు.

అంబేద్కర్ నగర్‌లో దివ్యాంగురాలకు బుద్ధ పెన్షన్ అందజేత

అనకాపల్లి , జూన్ 1 (ప్రభాత వార్త):

కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకంలో ప్రతినెల పెన్షన్ 1 వ తేదీన పంపిణీ కార్యక్రమాన్ని ఉదయం 6 గంటల నుండి పంపిణీ చేస్తున్న కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు జీవీఎంసీ 80 వ వార్డ్ అంబేద్కర్ నగర్ లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవాడ రాజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులు దివ్యాంగురాలకు 6000 వేలు రూపాయలు అందించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ లబ్ధిదారులను పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్న వారిని ఉద్దేశించి మాట్లాడుతూ జూన్ నెల ఎన్టీఆర్ భరోసా నిధులు కూటమి ప్రభుత్వం పెన్షన్ల కోసం రూ. 2,728 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. కార్యక్రమంలో 80 వ వార్డ్ కస్టర్ ఇంచార్జ్ బొడ్డేడ జోగినాయుడు, కర్రి మల్లేశ్వరరావు, బుద్ధ మహాలక్ష్మి నాయుడు, మునగపాక నరసింహారావు, కే అప్పలరాజు, మిడిపాటి హరి సచివాలయ సిబ్బంది మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఓవర్‌లోడ్ ఇసుక లారీలకు రూ.40 వేల జరిమానా

(అచ్చుతాపురం, జూన్ 1, ప్రభాత వార్త):

అచ్చుతాపురం మండల పరిధిలో సోమవారం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న రెండు ఇసుక లారీలను పోలీసులు పట్టుకున్నారు. అచ్చుతాపురం సీఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాల మేరకు, తనిఖీల సమయంలో నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో ఇసుక తరలిస్తున్న రెండు లారీలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మోటారు వాహనాల చట్టం (ఎంవీ యాక్ట్) ప్రకారం ఒక్కో వాహనానికి రూ.20 వేల చొప్పున మొత్తం రెండు వాహనాలకు రూ.40 వేల జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు. రవాణా నిబంధనలు ఉల్లంఘించే వారిపై ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు పాటించని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మడుతూరులో స్పౌజ్ వితంతు పెన్షన్ల పంపిణీ

(అచ్చుతాపురం, జూన్ 1, ప్రభాతవార్త):

మండలంలోని మడుతూరు గ్రామంలో నూతనంగా మంజూరైన స్పౌజ్ వితంతు పెన్షన్లను సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ ఆదేశాల మేరకు ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి మోటూరు శ్రీవేణి ఆధ్వర్యంలో కూటమి నాయకులు నగిరెడ్డి లక్ష్మి, సారిపల్లి సన్యాసమ్మలకు వారి నివాసాల వద్ద పెన్షన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, భర్తలను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమలాంటి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవడం ఆనందంగా ఉందన్నారు. సకాలంలో పెన్షన్ మంజూరు చేసి అందజేసిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మోటూరు నాగేశ్వరరావు, సుంకర శ్రీనివాసరావు, బలిరెడ్డి చిన్న శ్రీను, తిమ్మాపాత్రుని గోవింద, శనివాడ రాంబాబు, బంటు గౌరీశంకర్, నందారపు నారాయణరావు, దేశంశెట్టి నూకరాజు, సాయిన అప్పారావు, సారిపల్లి సూరిబాబు, బుద్దన నరేష్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీ పరిశీలన

(నక్కపల్లి, ప్రభాతవార్త):

నక్కపల్లి పట్టణంలో ప్రతి నెల ప్రతిష్టాత్మంగా పంపిణీ చేస్తున్న వివిధ రకాల పింఛన్ల సక్రమంగా జరుగుతుందా లేదా అనేది సోమవారం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా నక్కపల్లి అవర్ వీధిలోకి వచ్చిన జిల్లా కలెక్టర్ అక్కడున్న చేనేత కార్మికుల మగ్గాలను చూశారు. అనంతరం ఎంపీడీవో చలపతిరావు, పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఇంటింటికి వెళ్లి పింఛన్లను అందజేశారు. ప్రతినెల సకాలంలో పింఛన్లు అందుతున్నాయా లేదా అనేది అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల ఒకటో తేదీ తెల్లవారుజామున్నే పింఛన్లు అందజేస్తున్నారని చెప్పడంతో సంతోష వ్యక్తం చేశారు. ఆర్డీవో వివి రమణ ఉన్నారు.

ఎస్పీను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సీఐ గోవిందరావు

అనకాపల్లి, జూన్ 1 (ప్రభాత వార్త):

అనకాపల్లి మహిళా పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ (సీఐ)గా బాధ్యతలు స్వీకరించిన జి.గోవిందరావు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాని మర్యాదపూ ర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ జిల్లాలో మహిళల భద్రత, రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నూతన సీఐని ఆదేశించారు. మహిళలపై జరిగే నేరాల పట్ల తక్షణమే స్పందించి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలి. గృహ హింస, వేధింపుల కేసుల్లో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ, అవసరమైన చోట బాధితులకు తగిన కౌన్సిలింగ్ అందించాలి. పోలీస్ స్టేషన్‌కు వచ్చే మహిళలు తమ సమస్యలను ధైర్యంగా చెప్పుకునేలా స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ, జిల్లాలో మహిళల రక్షణకై, శాంతిభద్రతల పరిరక్షణకై శాయశక్తులా కృషి చేస్తానని నూతన మహిళా పోలీస్ స్టేషన్ సీఐ జి.గోవిందరావు ఈ సందర్భంగా ఎస్పీ కి వినయపూర్వకంగా తెలియజేశారు.

విశాఖ ఆందోళనలో వైకాపా నేత వీసం

(నక్కపల్లి, ప్రభాతవార్త):

విశాఖపట్నం జిల్లా వైస్సార్సీపీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మెగా డి యస్ సి దగా డి యస్ సి విషయం లో జరిగిన మోసం పై సి బి ఐ దర్యాప్తు జరిపించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ నాయకత్వంలో జరిగిన ఆందోళన కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ,దక్షిణ నియోజకవర్గ ఇంచార్జ్ వీసం రామకృష్ణ పాల్గొని కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు.

విద్యుత్ శాఖ అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష

(నక్కపల్లి, ప్రభాతవార్త) :

నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా పాయకరావుపేట, నక్కపల్లి మండలాల్లో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగిన నేపథ్యంలో విద్యుత్ సరఫరా పరిస్థితులు, పునరుద్ధరణ పనుల పురోగతిపై ఈ సమావేశంలో చర్చించారు. సమావేశానికి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, విద్యుత్ శాఖ అనకాపల్లి జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ప్రసాద్‌తో పాటు ఇతర అధికారులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేసిన హోంమంత్రి అనిత, గత రెండు నెలలుగా విద్యుత్ శాఖ పనితీరు ఆశించిన స్థాయిలో లేదని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ సూర్యఘర్ పథకం అమలులో అధికారులు వెనుకంజలో ఉన్నారని పేర్కొన్నారు. సూర్యఘర్ పథకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, దాని ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన సేవలు అందించడంపై దృష్టి సారించాలని ఆదేశించారు. మండలాలకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారుల వద్ద అందుబాటులో ఉండాలని, కనీస సమాచారం కూడా తెలియకపోతే ప్రజా సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడం సాధ్యం కాదని మంత్రి అన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని, అన్ని శాఖల మధ్య సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు.

ప్రజల నుంచి వినతులు స్వీకరించిన హోంమంత్రి

(నక్కపల్లి, ప్రభాతవార్త):

నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజాగ్రీవెన్స్ కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడిన మంత్రి, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. కొన్ని సమస్యలను మంత్రి అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్ని తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పాయకరావుపేట పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన ఓ మహిళ మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. తన కుమార్తెపై సామూ హిక అత్యాచారం జరిగినట్లు కొన్ని పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రచారం వల్ల తన కుమార్తె తీవ్ర అవమానం, మనస్థాపానికి గురైందని మంత్రికి వివరించారు. మహిళ ఫిర్యాదుపై స్పందించిన హోంమంత్రి ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆ బాలిక విద్యాభ్యాసానికి అండగా ఉంటానని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. డిఎల్ పురంలో విద్యుత్ సమస్య కారణంగా తాగునీటికి ఇబ్బంది కలిగిందని తక్షణమే సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని మాజీ ఎంపిటిసి ఎంపిటిసి గింజల వెంకటరమణ మంత్రి దృష్టి తీసుకొచ్చారు. కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, ఎంపీడీవో చలపతిరావు, సీతారామరాజు తాసిల్దార్ చిన్నికృష్ణ తోపాటు వివిధ విభాగాలకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ రైల్వే జోన్ ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల ఆకాంక్ష

హోంమంత్రి అనిత : కార్యకర్తల మనోభావాలకు భంగం కలిగితే చర్యలు తప్పవు

(నక్కపల్లి రూరల్/అడ్డు రోడ్డు, ప్రభాతవార్త)జూన్ 1 :

విశాఖ రైల్వే జోన్ ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ అని, దాని ఏర్పాటు దిశగా ఎన్డీఏ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. విశాఖ రైల్వే జోన్ ఆంధ్రుల హక్కు అని పేర్కొన్న హోంమంత్రి, దీనికోసం టీడీపీ ఎంపీలు పార్లమెంట్‌లో నిరంతరం పోరాటం చేశారని తెలిపారు. అయితే గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైల్వే జోన్ అంశంపై ఎలాంటి చర్చ జరగలేదని, కేసుల రాజకీయాలపైనే దృష్టి పెట్టారని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పార్లమెంట్ సభ్యుల చొరవతో విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రక్రియ వేగం పుంజుకుందని ఆమె పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో రైల్వే జోన్ కోసం అవసరమైన 50 ఎకరాల భూమిని కూడా కేటాయించలేదని ఆరోపించారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలు సంబరాలు చేసుకోవాల్సిన సందర్భమిదని హోంమంత్రి అన్నారు. రాబోయే మూడు, నాలుగు సంవత్సరాల్లో ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు వలస వచ్చే పరిస్థితులు ఏర్పడతాయని, ఉద్యోగ అవకాశాలు కల్పించే కేంద్రంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. కార్యకర్తల మాట తమకు శిరోధార్యమని పేర్కొంటూ,సీఐ విషయంలో సోషల్ మీడియాలో కార్యకర్తల మనోభావాలు దెబ్బతిన్నాయనే అంశాన్ని గమనించానని చెప్పారు. దీనిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కొప్పిశెట్టి వెంకటేష్, టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం చించెలపు పద్దు, కురందాసు నూకరాజు,వైబోయిన వెంకటరమణ, వెలగ శ్రీనివాసరావు ,కొప్పిశెట్టి బుజ్జి, మెరుగు నాగేశ్వరరావు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోల్నాటి నానాజీ, మునిషా బేగం, వెలగా సుధాకర్, రమా కుమారి, దార్ల కృష్ణ, అయినంపూడి అప్పలరాజు ,కుంచె మధు తదితరులు ఉన్నారు.

రాజయ్యపేట ఉపాధి పనుల్లో అక్రమాలపై ఎంపీడీవో విచారణ

బయటపడితే చర్యలు తప్పవు : ఎంపీడీవో చలపతిరావు

(నక్కపల్లి, ప్రభాతవార్త)

నక్కపల్లి మండలం రాజయ్యపేట పంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరుగుతున్నాయన్న గ్రామస్తుల ఆరోపణపై సోమవారం ఎంపీడీవో చలపతిరావు, ఏపీవో భాగ్యలత గ్రామానికి చేరుకుని ఉపాధి పనులపై గ్రౌండ్ లెవెల్‌లో విచారణ చేపట్టారు.గ్రామంలో ప్రత్యక్షంగా పనిచేయని వ్యక్తులకు ఇతర ప్రాంతాల్లో ఉన్నప్పటికీ జూమ్ కాల్ ద్వారా మస్టర్లు నమోదు చేస్తున్నారనే ఆరోపణలు విచారణలో ప్రధానాంశంగా మారాయి..ఉపాధి పనుల్లో హాజరు నమోదు, పనుల నిర్వహణ, మస్టర్ల విధానంపై అధికారులు సమగ్రంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా గ్రామ జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ రాజయ్యపేట గ్రామంలో సుమారు 1500 మంది ఉపాధి హామీ పనుల్లో పనిచేస్తుండగా, అందులో దాదాపు 200 మందికి జూమ్ కాల్ ద్వారా మస్టర్లు వేస్తున్నారని ఆరోపించారు. ఒక గ్రామంలోనే ఇంత స్థాయిలో అవినీతి జరిగితే రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసే వారిపై అధికారులు రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు, ఎంపీడీవో, ఏపీవో వచ్చి విచారం జరిపితే నేరుగా అన్ని విషయాలు తేటతెలమైతే చర్య తీసుకోవాల్సింది పోయి అనకాపల్లి జిల్లా అధికారిని పీడి నిర్మలా దేవి రాజయ్యపేట గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి పనులులో ఇటువంటి అవకతవకులకు అవకాశం లేదని చెప్పడం దారుణమని గ్రామస్తులు అధికారుల ముందు తెలియజేశారు. అధికారులు కూడా విచారణ జరపకుండా ఎలాంటి పత్రిక ప్రకటనలు ఇవ్వడం సమంజసం కాదని గ్రామస్తులు వాపోయారు.. జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి కోదండరావు (బుజ్జి) నక్కపల్లి మండల ప్రధాన కార్యదర్శి బొంది గురన్న రాజయ్యపేట పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ పిక్కి కొండలరావు పిక్కి చిన్నారి విక్కీ కోటేశ్వరరావు పిక్కి కోటి పిక్కి కాశి పిక్కి కిరణ్ గోసల కాశి పిక్కి కాశి, తదితరులు అధికారులకు తెలియజేశారు.

మద్యం సేవించి పట్టుబడిన కేసులో ఇరువురికి జైలు.. ఐదుగురికి జరిమానా.!

(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త):

బహిరంగ ప్రదేశాల్లో నిబంధనలను అతిక్రమించి మద్యం సేవిస్తూ నక్కపల్లి పోలీసులకు పట్టుబడిన ఏడుగురెత్తులకు ఎలమంచిలి ఏజేఎఫ్ సీఎం కోర్టు సోమవారం విచారణ అనంతరం పట్టుబడిన ఏడుగురు వ్యక్తులకు పదివేల రూపాయలు చొప్పున అపరాధ రుసుము చెల్లించాలని ఆదేశించారు. ఐదుగురు వ్యక్తులు అపరాధ రుసుము చెల్లించగా వారిలో ఇరువురు వ్యక్తులు అపరాధ రుసుము చెల్లించకపోవడంతో ఏడు రోజులు సాధారణ జైలు శిక్ష విధించినట్లు సీఐ జూరెడ్డి మురళి తెలిపారు.

డీఎస్సీ భారీ స్కాంపై సిబిఐ విచారణ జరిపించాలి

వైసీపీ నేతలు డిమాండ్

అనకాపల్లి, జూన్ 1,(ప్రభాత వార్త):

నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా ఉన్న శాఖలో డీఎస్సీ భారీ స్కామ్ పై సీబీఐతో విచారణ జరిపించాలని మాజీమంత్రి రీజినల్ కోఆర్డినేటర్, చోడవరం నియోజవర్గం సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ డిమాండ్ డిమాండ్ చేశారు. మాజీ సీఎం వైయస్ జగన్ ఆదేశాలు మేరకు డీఎస్సీ అక్రమాలపై జిల్లా యువజన విభాగం సారధ్యంలో అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో వైసిపి పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి నాలుగు రోడ్లు జంక్షన్ విచ్చేసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం నెహ్రూ చౌక్ జంక్షన్లో కూటమి ప్రభుత్వం నిర్వహించిన ధగా డీఎస్సీ అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలని చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మానవహారం,నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌కు తరలి వెళ్లి కలెక్టర్ కు కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ ధగా అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు. మాజీ ప్రభుత్వ విప్, సభ్యులు, యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధరశ్రీ , వైసిపి జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ , మాజీ , పెందుర్తి నియోజకవర్గం సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ , మాజీ శాసనసభ్యులు నర్సీపట్నం నియోజకవర్గం సమన్వయకర్త పెట్లా ఉమా శంకర్ గణేష్ , మాజీ శాసనసభ్యులు పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయకర్త కంబాల జోగులు, మాజీ పార్లమెంట్ సభ్యురాలు భీశెట్టి వెంకట సత్యవతి, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి.మనసాల కుమార్ రాజా, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పుల్లేటి వెంకటేష్ , పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, ఏడు నియోజకవర్గాల యువజన విభాగం అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, వార్డు అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ సర్పంచులు, రాష్ట,జిల్లా యువజన నాయకులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, విద్యార్థి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

స్పందించిన హోం మంత్రి, కలెక్టర్, అధికారులు.. గ్రామస్తుల అభినందనలు.!

(నక్కపల్లి రూరల్, అడ్డు రోడ్డు ,ప్రభాతవార్త):

గ్రామంలో తీవ్రమైన మంచి నీటి సమస్య ఉందని దానికి ప్రధాన కారణం హఠాత్తుగా వీచిన వీధులు గాలుల కారణంగా విద్యుత్తు లైన్లో పాడై మంచినీటి సరఫరా జరగని పరిస్థితిని పైన స్పందించిన జిల్లా రాష్ట్ర హోం మంత్రి అనిత, కలెక్టర్ విజయ కృష్ణన్ ,విద్యుత్ శాఖ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు మండలంలోని డిఎల్ పురం గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈదురు గాలులు కారణంగా గ్రామంలో మంచినీటి సరఫరా నిలిచిపోవడంతో కొంతమంది దాతలు వాలంటీర్లు ముందుకు వచ్చి మాజీ ఎంపీటీసీ గింజల వెంకటరమణ నాయకత్వంలో ప్రత్యేక వాటర్ ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేసిన విషయం తెలిసినదే.! ఈ విషయంపై స్థానిక ఎలక్ట్రికల్ ఏఈ సత్యనారాయణ ,ఆర్డబ్ల్యూఎస్ అధికారులతోపాటు మండల స్థాయి అధికారులు ముందుకొచ్చి గ్రామాలను పరిస్థితులను తెలుసుకొని సకాలంలో ఆ విద్యుత్ సమస్యను పరిష్కరించి నీటి సరఫరా జరిగేటట్లు చర్యలు చేపట్టడం సంతోష్ దాయకమని అధికారులు తీసుకున్న చర్యలు పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మాజీ ఎంపీటీసీ గింజల వెంకటరమణ అన్నారు. ఇదే కాకుండా డిఎల్ పురం గ్రామంలో జగనన్న కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని ప్రత్యేక వాటర్ ట్యాంకుల ద్వారా దాతల సహకారంతో మంచినీటి అందిస్తున్నామని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లగా స్పందించి జడ్పీ నిధుల నుంచి నిధులు మంజూరు చేసి ప్రత్యేకంగా విద్యుత్ సౌకర్యాలు కల్పించి పైపులైన్ ద్వారా మంచినీటిని అందించేటట్లు చర్యలు తీసుకోవడం పట్ల రాష్ట్ర హోం మంత్రి తోపాటు జిల్లా కలెక్టర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి వారు చేసిన సేవలను మరువలేమని గింజల వెంకటరమణ తెలిపారు.

పీజీఆర్ఎస్ అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

అనకాపల్లి, జూన్ 1 (ప్రభాత వార్త) :

పీజీఆర్ఎస్ అర్జీలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ మందిరంలో ప్రజా గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు డిఆర్ఓ., వై.సత్యనారాయణ రావు, డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మితో కలసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన దరఖాస్తుదారుల నుంచి. 298 వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

2skl13:2skl13.qxd 01-06-2026 20:48 Page 1

అన్ని గ్రామాల్లో రహదారులకు అధిక ప్రాధాన్యం

కంచిలి, జూన్ 1 ప్రభాతవార్త :

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని గ్రామాల్లో రహదారులకు ప్రాధాన్యత ఇచ్చారని మండల టీడీపీ అధ్యక్షులు మాదిన రామారావు అన్నారు. సోమవారం జే. బైరిపురంలో మూడు లక్షల రూపాయలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పూర్ణ, శ్రీను, హరి, చంద్రయ్య, ధర్మ, దుర్యోధన, భగవాన్ , తదితరులు పాల్గొన్నారు.

కంచిలి మెయిన్ రోడ్డు పనులు ప్రారంభించాలి : మాదిన

కంచిలి, జూన్ 1 ప్రభాతవార్త :

కంచిలి మెయిన్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించేలా చూడాలని కేంద్ర పౌర విమానాల శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ బాబును కంచిలి మండల పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు కోరారు. సోమవారం సోంపేట మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీ స్వగృహంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కంచిలి మండలంలో మిగిలి ఉన్న కమ్యూనిటీ భవనాలు, సిమెంట్ రోడ్లు, త్రాగునీరు కోసం వెంటనే నిధులు మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచిలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సోంపేట రైల్వే స్టేషన్‌లో కేంద్రమంత్రిని కలిసిన నేతలు

కంచిలి, జూన్ 1, ప్రభాతవార్త :

సోంపేట రైల్వే స్టేషన్‌లో కేంద్ర విమానాయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కేక్ కట్ చేశారు. ఇచ్ఛాపురం వరకు సౌత్ జోన్ ప్రారంభం సందర్భంగా విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలులో పలాస వెళ్తుండగా సోంపేట రైల్వే స్టేషన్‌లో కంచిలి మండల టిడిపి నాయకులు జగదీష్ పట్నాయక్, బంగారు కురయ్యలు సౌత్ కోస్ట్ ప్రారంభం సందర్భంగా ఎంపీ చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం జోన్ కోసం ఇచ్చిన మాట నెరవేర్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్.ఆర్.యు.సి.సి మెంబర్ రైల్వే యూజర్ కమిటీ సభ్యులు శ్రీనివాస రౌలో, స్థానిక ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌లో సత్తా చాటిన చంద్రిక

సంతబొమ్మాళి, జూన్ 1 ప్రభాతవార్త :

దండుగోపాలపురం గ్రామానికి చెందిన తంగుడు చంద్రిక జేఈఈ అడ్వాన్స్‌లో తన సత్తా చాటింది. జేఈఈ అడ్వాన్స్‌లో 7608 ర్యాంక్ రాగా, ఈ డబ్ల్యూ ఎస్ కోటాలో 926 ర్యాంక్‌ను సాధించింది. ఈమె తండ్రి తిరుమలరావు నౌపడ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఫిజిక్స్ కాంట్రాక్ట్ లెక్చరర్‌గా పని చేస్తున్నారు. తాతయ్య అందవరపు నాగేశ్వరావు ప్రోత్సాహంతో చదివి చంద్రిక సత్తా చాటింది. అక్క నిహారిక ఇప్పటికే అలహాబాద్ ఐఐటీలో మూడో సంవత్సరం చదువుతోంది. చంద్రికకు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా కూటమి ప్రభుత్వం

ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన

ఆమదాలవలస, జూన్ 1 ప్రభాతవార్త :

పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీలో 16వ వార్డ్ లక్ష్మీ నగర్ వీధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇంటింటికి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని, అర్హులందరికీ న్యాయం జరిగేలా సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు, విడో మహిళలకి అనేక వర్గాలకు ప్రభుత్వం చేయూతనిస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని, ఎవరు నిరాశ చెందవద్దని ఎమ్మెల్యే రవికుమార్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన మరుసటి రోజు నుండే వృద్ధులకి నాలుగు వేలు, వికలాంగులకు రూ.6 వేలు, శాశ్వత వికలాంగులకు రూ.15 వేలు ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత, పట్టణ అధ్యక్షులు సంపదరావు మురళీధర్, బోయిన బాలకృష్ణ, నాగళ్ళ మురళీధర్, పొట్నూరు రమేష్, శివ, రాడా విజయ్ కుమార్, సిల్ల గురునాథ్, స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, వార్డ్ ప్రజలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే

ఆమదాలవలస, జూన్ 1 (ప్రభాతవార్త)

నియోజకవర్గంలో ఆమదాలవలస మున్సిపాలిటీలో పలు వార్డులకు చెందిన పలు కుటుంబాల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును ఎమ్మెల్యే కూన రవికుమార్ ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఒకటవ వార్డు తిమ్మాపురం, పార్వతీశంపేట, 23వ వార్డు వెంకయ్య పేట, ఎనిమిదవ వార్డు, 18 వ వార్డు కంద్ర వీధి పలు కుటుంబాలు వైద్య ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి అందించాలని పలువురు ఎమ్మెల్యే రవికుమార్‌కు విన్నవించుకున్నారు. వారి విన్నపాన్ని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కార్యాలయానికి అందించారు. ఈ దరఖాస్తులు పరిశీలించిన ముఖ్యమంత్రి కార్యాలయం సహాయనిధి మంజూరు చేశారు. సీఎం సహాయనిధి చెక్కులను వైద్య చికిత్స నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లవలసిన బాధ్యత ప్రతి టిడిపి కార్యకర్తపై ఉందని అన్నారు. సీఎంఆరఎఫ్ సహాయం అందడంతో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రవికుమార్‌కు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తమ్మినేని గీత, పట్టణ పార్టీ అధ్యక్షులు సంపదరావు మురళీధర్, పిఎసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరువాడలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

సంతబొమ్మాళి, జూన్ 1 ప్రభాతవార్త :

సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీలో ఎం.మరువాడ యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నిని జిల్లా తెలుగు యువత కార్యదర్శి మరువాడ మాజీ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి, దాసురాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వహణ కోసం దాసురాజు రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారులి. తీర ప్రాంత యువతలో క్రీడా నైపుణ్యాలు అధికంగా ఉన్నాయని, వారికి తన వంతు ప్రోత్సాహం అందిస్తానని తెలిపారు. ఇటువంటి క్రీడా పోటీలు యువతలో స్నేహపూర్వక వాతావరణం పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పిళ్లై సూరాడ నిరాకరి, గంట ఈశ్వరరావు, మత్స్యకార జిల్లా డైరెక్టర్ గంట లోకేష్, ఎంపీటీసీ రాజారావు, మాజీ సర్పంచ్ శ్రీరాములు, క్రీడాకారులు, యువత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం, గ్రామాల పురోగతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం

సంతబొమ్మాళి, జూన్ 1, ప్రభాతవార్త:

రాష్ట్రంలో పేద ప్రజలు సంక్షేమం, గ్రామాల పురోగతే కూటమి ప్రభుత్వం లక్ష్యమని రెవిన్యూ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. సంతబొమ్మాళి మండలం తోటాడ గ్రామంలో సోమవారం పర్యటించిన మంత్రి, లబ్ధిదారుల ఇళ్ల వద్దకు స్వయంగా వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వైకాపా పాలన అసమర్థత, మోసపూరిత హామీలు, అభివృద్ధి నిర్లక్ష్యానికి ప్రతీకగా నిలిచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు. గత 24 నెలల్లో 65 లక్షల మంది లబ్ధిదారులకు రూ.65 వేల కోట్ల మేర పింఛన్లు అందించామని తెలిపారు. మండల పరిధిలోని తోటాడ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీకారం చుట్టారు. గ్రామంలో దాదాపు రూ.47 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులను మంత్రి అధికారికంగా ప్రారంభించారు. టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, జనసేన పార్టీ టెక్కలి నియోజకవర్గం ఇంచార్జి కణితి కిరణ్ కుమార్ టీడీపీ మండల అధ్యక్షులు సుగ్గు శాంతి స్వరూప్ రెడ్డితో టాడ సర్పంచ్ యార్నగుల సునీత రామరాజు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి అప్పన్న, దుపాన రమణ రెడ్డి,పంగ ఆసిరినాయుడు, ముద్దపు రమణ మూర్తి, దుపాన కృష్ణ, పరపటి రాజు, మోడీ రామచంద్ర రావు, గొంటూనాగభూషణరావు,వజ్జప్రభాకరరావు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్సీ కమిషన్ సభ్యులు సీతారాం జన్మదిన వేడుకలు

రణస్థలం, జూన్ 1 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాం జన్మదిన సందర్భంగా సోమవారం ఎచ్చెర్ల నియోజకవర్గం దళిత నాయకులు విశాఖపట్నంలో ఆయన ఆఫీసు దగ్గర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యులు పదవీ బాధ్యతలు చేపట్టిన నుండి దళితుల సమస్యల పట్ల దళితువాడల్లో ఉన్న సమస్యల పట్ల అవగాహన ఉండి ఇంకా ఎక్కువగా తెలుసుకోవడానికి రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి జిల్లాలోనూ ప్రతి మండలంలోనూ ప్రతి గ్రామం తిరిగి దళితులకు ఉన్నటువంటి సమస్యలు, కొన్ని గ్రామాల్లో స్మశాన వాటికలు లేవు సరైన రోడ్లు లేవు, భూమి సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలన్నీ స్వయంగా తెలుసుకొని అక్కడ అధికారులతో మాట్లాడి ఎస్సీ కమిషన్ సభ్యులుగా జాతి కోసం కష్టపడుతున్న రావాడ సీతారాంకి మనస్పూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో దువ్వాన సంతోష్, దుంగ వెంకటరమణ, కుప్పిలి పోలయ్య,బాణాల ఉమామహేశ్వరరావు, కేత రామకృష్ణ, శంకర్, గండి సురేష్, నియోజకవర్గం దళిత నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే,ఎంపీ

రణస్థలం, జూన్ 1 ప్రభాతవార్త :

మండలంలోని ఎర్రవరం పంచాయతీ పరిధిలో గల పెద్ద యామలపేట, చిన్న యామలపేట గ్రామాల్లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వర రావు, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ముఖ్యఅతిథులుగా హాజరై లబ్ధిదారు లకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు లబ్ధిదారులతో మాట్లాడి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుల ఇంటికీ చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఈశ్వరరావు, కూటమి నాయకులు పిషిణి జగన్నాథం నాయుడు, పిన్నింటి వెంకట భానోజీనాయుడు, రౌతు శ్రీనివాసరావు, పిషిణి అసిరినాయుడు, పైడి అప్పుడుదొర, నడుపూరి శ్రీను, మండపాక కనకారావు, మాతా అప్పారావు, సుగ్గు సత్తిబాబు, గొర్లె అప్పలనాయుడు, కెల్ల హేమంత్ కుమార్‌తో పాటు సచివాలయ సిబ్బంది, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

దోనుబాయిలో మలేరియా నివారణ వారోత్సవాలు

సీతంపేట, జూన్ 1 ప్రభాతవార్త :

మలేరియా నివారణ వారోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. దోనుబాయిలో జరిగే వారోత్సవాలలో డిప్యూటీ డీఎంహెచఓ డాక్టర్ కె.విజయ పార్వతి మాట్లాడుతూ ప్రజలలో మలేరియా గురించి చైతన్యం కలిగించాలనే ఉద్దేశంతో మలేరియా వారోత్సవాలు నిర్వహించడం జరిగిందన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు. ధోనుబాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివశంకర్ జిల్లా కన్సల్టెంట్ శ్రీకాంత్. సబ్ యూనిట్ అధికారి జె.మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

నూతన పెన్షన్ అందజేత

సంతకవిటి, జూన్ 1 ప్రభాతవార్త :

సంతకవిటి మండలం కాకరాపల్లి గ్రామంకు చెందిన కిడ్నీ బాధితుడు వావిలపల్లి చిన్నారావుకు కొత్తగా పెన్షన్ రూ.10వేలు ప్రభుత్వం మంజూరు చేసింది. సోమవారం మండల తెలుగు యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాస్ ఆద్వర్యంలో కూటమి నాయకులతో కలిసి వావిలపల్లి చిన్నారావుకు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్‌కు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొల్ల అప్పలనాయుడుకు వావిలపల్లి చిన్నారావు మరియు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకరాపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ బందారు రామకృష్ణ, నీటి సంఘం అధ్యక్షులు వావిలపల్లి సింహాచలం, దన్నాన భవనారాయణ, పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడిలో వైద్యుని కుమార్తె

కంచిలి, జూన్ 1 ప్రభాతవార్త:

స్థానిక వైద్యులు డాక్టర్ నర్తు కృష్ణంరాజు కుమార్తె నర్తు జెస్సికా రాజును అడ్మిషన్ డ్రైవ్‌లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ఎంఈఓ సప్పటి శివరాం ప్రసాద్, డాక్టర్ కృష్ణంరాజును కలవడంతో ఆయన తన కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఇటీవల ప్రభుత్వ బడుల్లో చదువుకున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించి ఉన్నత స్థానంలో నిలుస్తుండడంతో ప్రభుత్వ బడులపై విద్యార్థుల తల్లిదండ్రుల ఆకర్షితులు అవుతున్నారు. ఇంకా కంచిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో గల పాఠశాలకు ఓ ప్రత్యేకత ఉంది. అందులో పని చేస్తున్న ఉపాధ్యాయుడు నల్లాన రవి విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో పాఠాలను బోధించడమే కాకుండా వారిని నవోదయ, కోసం ప్రత్యేక క్లాసులు తీసుకొని బోధించడంతో కంచిలితోపాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఆ పాఠశాలపై చిన్నారులను చేర్పించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పటికే ఆ ఉపాధ్యాయుడు వలన ఎంతో మంది చిన్నారులు నవోదయకు ఎంపికై మంచి మార్కులతో ఉన్నత స్థానంలో నిలుస్తున్నారు. వైద్యులు కూడా తమ చిన్నారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు సిద్ధమయ్యారు. కార్యక్రమంలో సింహ బట్ల శారద, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శమళ్ల వెంకటరావు, సిఆరఎంటి వజ్జ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

దంతలో విష సంస్కృతి

కోటబొమ్మాళి, జూన్ 1 ప్రభాతవార్త :

ప్రశాంతంగా ఉండే పల్లెలో ఒక్క సారిగా విషసంస్కృతి జడలు విప్పింది. ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గరీబుల గెడ్డ సమీపంలో ఉన్న శిలాఫలకానికి అతికించి ఉన్న కేంద్ర, రాష్ట్రమంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడుల పేరుతో కూడిన ప్లేటును తీసివేశారు. గతంలో కూడా తెలుగుదేశం పార్టీకి చెందిన పలు ఫ్లెక్సీలను చింపివేశారు. ఈ విషయం తెలుసుకన్న తెలుగుదేశం కార్యకర్తలు స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ధర్యాప్తు చేస్తామని ఎసఐ వి. సత్యన్నారాయణ టిడిపి కార్యకర్తలకు తెలిపారు. ఇలాంటి సంస్కృతి ఈ ప్రాంతాల్లో జరగటం ఇదే మొదటి సారి.

యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన

ఆముదాలవలస, జూన్ 1 ప్రభాతవార్త:

యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం టి20 జిల్లా స్థాయి, ఎమ్మెల్యే కప్పు 2026 క్రికెట్ టోర్నమెంటును గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతోపాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, సమయ భావన పెరగడానికి క్రీడలో ఎంతో దోహదపడతాయని అన్నారు. యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయస్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలికి తీయడం కోసం ఇలాంటి టోర్నమెంట్లు యువతకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.

ఎమ్మెల్యే కప్ 2026 విజేత మకరాంపురం

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన టి 20 ఎమ్మెల్యే కప్ 2026 ఫైనల్‌లో మకరాంపురం క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది. ఈ మ్యాచ్లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మకరంపురం జట్టు నిర్నేత 20 ఓవర్లలో 153 పరుగులు చేసి అవుట్ అయ్యారు. అనంతరం 154 పరుగులు విజయ లక్ష్యంతో బరిలో దిగిన ఇచ్ఛాపురం ఎఫ్ సి సి జట్టు 149 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యారు. మకరాంపురం జట్టు విజేతగా నాలుగు బరువులు ఆధిక్యతతో నిలిచిందని నిర్వాహకులు ప్రకటించారు. విజేతగా నిలిచిన మకరంపురం జట్టుకు ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ రవికుమార్ చేతుల మీదుగా విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. అనంతరం క్రికెట్ నిర్వహకులు తమ్మినేని విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రవికుమార్ కు జ్ఞాపికను అందజేసి సన్మానం చేశారు. కార్యక్రమంలో క్రికెట్ నిర్వహకులు తమ్మినేని విద్యాసాగర్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, పిఏసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి, నాగళ్ళ మురళీధర్, అంపైర్ కిల్లి సుదర్శన్ రావు, స్కోరర్ నారా ఈశ్వరరావు, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

కోటబొమ్మాళి, జూన్ 1 ప్రభాతవార్త :

మండలం జాతీయ రహదారి పొడుగుపాడు గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పిఠాపురం మండలం హిరవ గ్రామానికి చెందిన పిడుగు సుబ్రహ్మణ్యం, అర్జునపూడి వీర సతీష్, కంగు చరణ్ గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే కోళ్లు తెచ్చేందుకు వ్యాను పైన పిఠాపురం నుంచి బరంపూర్ వెలుతుండగా పొడుగుపాడు గ్రామ సమీపంలోకి వచ్చేసరికి డ్రైవర్ నిర్లక్ష్యంతో వ్యాన్ అదుపుతప్పి పక్కన ఉన్న ఖాళీ స్థలంలోకి వెళ్ళి బోల్తా పడింది. దీంతో వ్యానులో ఉన్న ముగ్గురు గాయపడ్డారు. గాయపడిన వీరిని స్థానిక 108 సహాయంలో స్థానిక ప్రభుత్వ అసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

శ్రీకాకుళం వార్త

ఇచ్ఛాపురంలో రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జ్ నిర్మించే బాధ్యత మాదే

కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు

ఇచ్ఛాపురం, జూన్ 1 ప్రభాతవార్త :

ఇచ్ఛాపురంలో సుధీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జ్ నిర్మించే బాధ్యత మా కూటమి ప్రభుత్వానిదేనని కేంద్ర, పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఆయన సౌత్ కోస్ట్ జోన్ ప్రారంభం సందర్భంగా ఇచ్ఛాపురంలో సరిహద్దు బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో 330 కోట్ల రూపాయలతో 50కి పైగా ఆరఓబిల నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా ఇచ్ఛాపురంలో కూడా రైల్వే బ్రిడ్జి నిర్మాణం కృషి చేసి తీరుతామని దీనిపై ఎవరికి ఎటువంటి అనుమానాలు వద్దని అపోహలను ఖండిస్తూ కుండ బద్దలు కొట్టేలా చెప్పారు. ఎం.తోటూరు వద్ద అండర్ పాసెజ్ నిర్మాణం కూడా నిర్మించి తీరుతామని అన్నారు. సాంకేతిక కారణాల వల్ల డిజైన్లలో మార్పు చేసి నిర్మాణం చేసేందుకు ఇప్పటికే నిధులు కూడా మంజూరయ్యాయని అన్నారు. ఇచ్ఛాపురంలో వందేభారత్, పూరి–అహమ్మదాబాద్‌తో పాటు మదు అమృత్ భారత్ రైళ్లకు హాల్టులు కల్పించామని అన్నారు. రానున్న రోజుల్లో విశాఖ జోన్ పరిధిలోకి రావడంతో ఇచ్ఛాపురం కేంద్రంగా అన్ని రైళ్లు ప్రారంభమయ్యేలా ప్రయత్నిస్తానని చెప్పారు. స్వేచ్ఛావతి ఆలయ కమిటీ సభ్యులు ఇచ్ఛాపురం నుంచి గుంటూరునకు రైళ్లు ఏర్పాటు చేసి స్వేచ్ఛావతి ఎక్స్‌ప్రెస్‌గా నామకరణం చేయాలని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. రైల్వేస్టేషన్‌లో స్వేచ్ఛావతి అమ్మవారి నిలువెత్తు చిత్రపటం, హుండీని ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించాలని చెప్పారు. ఎల్‌మ్యాక్స్ ఎదురుగా రైల్వే ట్రాక్‌పై సరిహద్దు బోర్డును ఆవిష్కరించారు. అంతకు ముందు 22వ వార్డు మాజీ కౌన్సిలర్ కాళ్ల దిలీప్ ఇంటికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు. 22వ వార్డులో కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేశారు. జనసేన నేత దాసరి రాజు ఇంటికి వెళ్లి అతిథ్యం స్వీకరించారు. రైల్వే ప్రయాణీకులతో మాట్లాడి విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో పలాస వరకు పయనమయ్యారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్, రాష్ట్ర రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ కొండ శంకర్‌రెడ్డి, జెడఆర్‌యుసిసి సభ్యులు శ్రీనివాస్ రౌళో, పట్టణ అధ్యక్షులు పత్రి తవిటయ్య, ఆశి లీలారాణి, కాళ్ల జయదేవ్, దక్కత ఢిల్లీరావు, పెద్దిని బాబ్జీ, మేరుగు సూర్యనారాయణరెడ్డి, ఎఎంసి చైర్మన్ మణిచంద్ర ప్రకాష్, దక్కత ఏకాంబరిదేవి, జన్నెల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

నెరవేరిన దశాబ్దాల కల

కోటబొమ్మాళి, జూన్ 1 ప్రభాతవార్త :

కొన్ని దశాబ్ధాలుగా ఎదురు చూసిన దక్షిణ కోస్తా రేల్వే జోన్ విశాఖపట్నం కేంద్రంగా అధికారికంగా ప్రారంభవం కావడ చారిత్మాకంమని రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. సోమవారం స్థానిక విలేకర్లుతో ఆయన మాట్లాడుతూ నూతన రైల్వే జోన్ ఉత్తరాంధ్ర రవాణ, ముఖ చిత్రాన్ని సములంగా మురుస్తుందని ఆయన అశాభావం వ్యక్తం చేశారు. ఫలితంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, పారిశ్రామిక అభివృద్ధి మన రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ హబ్ మార్చేందుకు ఇది ఒక కీలక మైలురాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల అంక్షలను నెరవేర్చిన ప్రధాని నరేంద్రమోదీకి, కేంద్రరైల్వేశాఖమంత్రి అశ్వీన్ వైష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, పౌరవిమానయానశాఖమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు, రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

కలమట చేత పింఛన్ల పంపిణీ

కొత్తూరు, జూన్ 1 ప్రభాతవార్త :

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పాతపట్నం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ మూర్తి అన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కొత్తూరు మండలం మాతల గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్లను ఆయన లబ్ధిదారుల ఇంటి దగ్గరకు వెళ్లి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కలమట మాట్లాడుతూ, ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. నూతన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని, పేద, వృద్ధ, వితంతు, దివ్యాంగులకు ఎన్టీఆర్ భరోసా పథకం కొండంత అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఫించన్లు పొందిన లబ్ధిదారులు మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, పింఛనుదారులు పాల్గొన్నారు.

కొత్త రైల్వే స్టేషన్లు విశాఖ జోన్‌లో విలీనం

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే గౌతు శిరీష హర్షం!

పలాస, జూన్ 1 ప్రభాతవార్త :

నూతనంగా ఏర్పడిన సౌత్ కోస్ట్ రైల్వే (విశాఖపట్నం) జోన్ పరిధిలోకి పలాస, ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్లను చేరుస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై ఉత్తరాంధ్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష పలాస రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను వారు స్వయంగా పరిశీలించి, అధికారులకు తగిన సూచనలు చేశారు. పలాస నుంచి ఇచ్ఛాపురం వరకు స్టేషన్లు విశాఖ జోన్‌లో చేరడంపై రైల్వే అధికారులు, స్థానిక నేతలు, ప్రజలతో కలిసి కేంద్రమంత్రి, ఎమ్మెల్యే కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ నిర్ణయంతో ఈ ప్రాంత రైల్వే ప్రయాణికులకు మెరుగైన వసతులు, కొత్త రైళు అందుబాటులోకి వస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో గిరిజన విద్యార్థి ప్రతిభ

సీతంపేట, జూన్ 1 ప్రభాతవార్త :

ఐ టి డి ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సూపర్ 60లో చదువుతున్న గిరిజన విద్యార్థి సవర వెంకటరావు మంచి ప్రతిభ కనబరిచారు. సోమవారం వెలువడిన జేఈ అడ్వాన్స్ ఫలితాల్లో జాతీయస్థాయిలో ఎస్టీ కేటగిరిలో 473 ర్యాంకు సాధించాడు. ఈ ర్యాంకు సాధించడం పట్ల ఐటీడీఏ పీవో పవర్ స్వప్నిల్ జగన్నాథ్ గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అన్నదొర. ఐటీడీఏ ఉప విద్యాశాఖ అధికారి పి .నారాయడు విద్యార్థికి అభినందించారు.

గోనెపాడులో ఇంటింటికీ భరోసా పెన్షన్ పంపిణీ

సరుబుజ్జిలి, జూన్ 1,ప్రభాతవార్త:

గోనెపాడులో ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఇంటింటికీ పెన్షన్ పంపిణీ కార్యక్రమం సోమవారం ఉదయం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు ఇంటి వద్దకే వెళ్ళి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన మరుసటి రోజు నుండే వృద్ధులకి 4000, దివ్యాంగులకు 6000, శాశ్వత దివ్యాంగులకు 15000 రూపాయలు ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివాల సూర్యనారాయణ, మండల అధ్యక్షులు అంబాల రాంబాబు, కిల్లి సిద్ధార్థ, తాడేల రమణ, స్థానిక కూటమి ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు , ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో పెన్షన్ అందుకున్న వృద్ధులు, మహిళలు ఎమ్మెల్యేకు కూటమి ప్రభుత్వానికి , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు.

జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన వీరఘట్టం కుర్రోడు

వీరఘట్టం జూన్ 1 ప్రభాతవార్త :

వీరఘట్టంలోని ప్రముఖ వ్యాపారి భోగి శ్రీధర్ , సుజాత దంపతుల కుమారుడు భోగి శ్రీకర్ జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో సత్తా చాటాడు . సోమవారం వెలువడిన ఫలితాలలో ఆల్ ఇండియాలో 5446వ ర్యాంకు ఈ బీసీ కోటాలో 644వ ర్యాంకు సాధించాడు. తమ కుమారుడు జేఈఈ అడ్వాన్సులో ర్యాంకు సాధించడంతో తల్లిదండ్రుల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీకర్‌కు గ్రామస్తులతో పాటు , విద్యావేత్తలు పలువురు అభినందనలతో ముంచెత్తారు.

2vzm15:2vzm15.qxd 01-06-2026 21:30 Page 1

పారిశ్రామిక పార్కుల్లో మౌలిక సదుపాయాలు

రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, జూన్ 1, ప్రభాతవార్త :

పరిశ్రమల స్థాపన, మనుగడకు అనుగుణంగా మౌలిక వసతులను కల్పించి జిల్లాలోని పారిశ్రామిక పార్కులను తీర్చిదిద్దాలని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారతా సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ఆయన ముందుగా బొండపల్లి మండలం కొండకిండాంలో నిర్మితమవుతున్న ఎంఎస్ఎంఈ పార్కును సందర్శించారు. అక్కడి పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్లాన్‌లో కొద్దిపాటి మార్పులు చేయాలని సూచించారు. అనంతరం విజయనగరంలోని తమ క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని పారిశ్రామిక పార్కుల పరిస్థితి, ఎంఎస్ఎంఈ పార్కుల పురోగతిపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. విటి అగ్రహారం, నెల్లిమర్ల, కంటకాపల్లి, బొబ్బిలి పారిశ్రామిక పార్కుల వారీగా ప్రస్తుతం నడుస్తున్న యూనిట్లు, అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. విటి అగ్రహారం పార్కులో విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, నెల్లిమర్ల పార్కులో విద్యుత్ ఓల్టేజ్ సమస్య, అప్రోచ్ రోడ్డును విస్తరణ, కంటకాపల్లి పార్కుకు రహదారి, బొబ్బిలి పార్కులో ఓల్టేజి సమస్య, మూతపడ్డ పరిశ్రమలు తదితర అంశాలపై చర్చించారుఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ పారిశ్రామిక అభివృద్దిలో ఇండస్ట్రియల్ పార్కులు, ఎంఎస్ఎంఈ పార్కులు ఎంతో కీలకమన్నారు. వీటిద్వారానే ఎక్కువమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. భారీ పరిశ్రమలతో పాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి కూడా ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత నిస్తోందని చెప్పారు. చిన్న పరిశ్రమలు ఏర్పాటు కావాలంటే, పారిశ్రామిక పార్కుల్లో తగిన వసతులు ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రహదారులు, విద్యుత్, కాలువలు, డ్రైన్లు తగిన వసతులను కల్పించాలని సూచించారు. జిల్లాలోని నాలుగు పారిశ్రామిక పార్కులను పరిశీలించి సమగ్ర నివేదికను తయారు చేయాలని ఆదేశించారు. చెత్తను ప్రాసెసింగ్ చేసే పరిశ్రమలన్నీ ఒకే చోట ఏర్పాటు చేస్తే, క్లష్టర్‌గా ఏర్పాటు చేస్తామని చెప్పారు. మామిడి పళ్లను ఎక్కువ రోజులు నిల్వ ఉండేవి ధంగా ఒక ప్రత్యేక పద్దతిలో ప్రాసెసింగ్ చేసి విదేశాలకు ఎగుమతి చేసేందుకు భోగాపురం ప్రాంతంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఒక యూనిట్ ఏర్పాటు కానుందని వెల్లడించారు. పిపిపి విధానంలో జిల్లా పరిశ్రమల కేంద్రం కార్యాలయాల నిర్మాణానికి ప్రభుత్వం ఒక కొత్త పాలసీని రూపొందిస్తోందని మంత్రి తెలిపారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కరుణాకర్, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ వి.కృష్ణప్రసాద్, జెఇఇ రాజేష్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రియల్ పార్కుల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వంజరాపు సాయి కీర్తన కు జేఈఈ ఓబీసీలో 1002 ర్యాంక్

బొబ్బిలి, జూన్ 1 ప్రభాతవార్త:

దేశ వ్యాప్తంగా విడుదల చేసిన జేఈఈ అడ్వాన్స్ లో ఓబీసీ కోట 1002 లో వంజరాపు సాయి కీర్తన సాధించింది. బొబ్బిలికి చెందిన వంజరాపు అనంతరావు'గౌరీ వరలక్ష్మి లకు చెందిన అమ్మాయి. ఈ ర్యాంకు సాధించడం పై కుటుంబ సభ్యులు. ఉపాధ్యాయులు అభినందించారు. మొదటి తరగతి నుంచి శ్రీ చైతన్య స్కూలు కళాశాలలో చదివి పట్టుదలతో ఈ ర్యాంకు సాధించిందని వారంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బొబ్బిలి గాయత్రి జూనియర్ కాలేజ్ ప్రభంజనం

జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో బొబ్బిలి గాయత్రీ జూనియర్ కాలేజ్ విద్యార్థి అత్యుత్తమ ర్యాంక్ సాధించి కళాశాలకు పేరు తెచ్చారు. ఎంపీసీ గ్రూప్ విద్యార్థి ద్వారాపు ప్రేమ్ కుమార్ ర్యాంక్ నెంబర్ 23 67 ఏఐఆర్ సాధించారని కళాశాల యాజమాన్యం అధ్యాపక బృందం తల్లిదండ్రులు ప్రేమ్ కుమార్ దీవించి అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు తనదైన కృషితో అధ్యాపకుల బోధన తల్లిదండ్రులు ప్రోత్సాహం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ పొట్లూరు మహేశ్వర రావు తెలియజేశారు. ఈ అబ్బాయిని పూర్తిగా చేసుకొని మరికొన్ని ర్యాంకులు తెచ్చేందుకు మా ప్రయత్నం చేస్తామని అన్నారు.

పండుటాకుల ముఖాల్లో ఆనందం నింపడమే సర్కారు ధ్యేయం

గరివిడి, జూన్ 1, ప్రభాత వార్త:

పండుటాకుల ముఖాల్లో ఆనందం నింపడమే కూటమి సర్కారు ధ్యేయమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో అవ్వాతాతలతోపాటు ఏ ఆసరా లేని వితంతువులు, వికలాంగులు కి ఒకటో తేదీన ఇంటి వద్దనే పింఛన్లు అందించి వారికి ఆసరా కల్పిస్తున్న ఏకైక సర్కారు కూటమి సర్కారు అని ఆయన పేర్కొన్నారు. సోమవారం మండలం లోని అర్తమూరు గ్రామంలో291 మందికి 12 లక్షల 47 వేల రూపాయల పింఛన్లు పైకాన్ని ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వం అని ఆయన పేర్కొన్నారు. పింఛన్లు పొందిన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి పైల బలరాం, అర్తమూరు మాజీ సర్పంచ్ మహంతి రమణ మూర్తి, మండల టిడిపి అధ్యక్షుడు ఎస్.సురేష్, ఎంపిడిఓ ఎంవిబి సుబ్రహ్మణ్యం, డెప్యూటీ ఎంపిడిఓ(గ్రామ,వార్డు సచివాలయాలు) ఎస్.నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

డెంకాడ, జూన్ 1, ప్రభాతవార్త :

మండలంలోని మోధవలస పంచాయతీలో రెండు చోట్ల నిర్మించిన హుదుద్ గృహ సముదాయాలు నిరుపయోగంగా ఉన్నాయి. రూ. లక్షల వ్యయంతో నిర్మించిన ఈ గృహాలను ఇప్పటికీ లబ్ధిదారులకు అందజేయలేదు. దాదాపు పూర్తయినప్పటికీ సకాలంలో నిధులు రాకపోవడంతో గుత్తేదారుడు పనులు నిలిపివేశారు. వినియోగంలో లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయి. అధికారులు స్పందించి కేటాయించాలని కోరుతున్నారు. సమస్యను గృహ నిర్మాణ శాఖ పిడి మురళీధర్ రావు వద్ద ప్రస్తావించగా గుత్తేదారులతో మాట్లాడి వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

ఘనంగా డీసీఎంఎస్ గొంప జన్మదిన వేడుకలు

శృంగవరపుకోట, జూన్ 1, ప్రభాతవార్త :

డీసీఎంఎస్ చైర్మన్ గొంప క్రిష్ణ జన్మదిన వేడుకలు సోమవారం ఎస్.కోటలో ఘనంగా జరిగాయి.స్థానిక సుబ్బ రామిరెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన జన్మదిన వేడుకలు నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు కార్యకర్తలు ఆధ్వ ర్యంలో భారీ కేక్‌ను ఏర్పాటు చేశారు.అనంతరం గొంపకు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు,వ్యాపార వేత్తలు,అభిమానులు శాలువా కప్పి పూలమాలలు వేసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఇటీవల నియోజకవర్గంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభను చాటిన 25మంది విద్యార్థినీ విద్యార్థులకు గొంప సొంత నిధులతో నగదు పురస్కారాలు అందజేశారు.అలాగే మంచి ర్యాంకులు సాధించి మంచి చదువులు చదువుకుంటాను అంటే నేను అండగా ఉంటానని గొంప విద్యార్థులకు బరోసా ఇచ్చారు.విద్యార్థులకు చదువులో మంచి శిక్షణ ఇచ్చి ప్రోత్సాహించి నందుకు నియోజకవర్గ మండల విద్యాశాఖాధికారులు,హెచ్ ఎంలకు గొంప శాలువా కప్పి అభినందనలు తెలిపారు.జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నియోజకవర్గంలో ఉన్న టీడీపీ శ్రేణులకు అభిమానులకు పేరుపేరునా గొంప క్రిష్ణ ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ముందుగా దుర్గాదేవి ఆలయంలో గొంప ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు.అలాగే నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.అలాగే రక్తదానం శిబిరం మధ్యాహ్నం భారీ ఎత్తున భోజనం కార్యక్రమం ఏర్పాటు చేశారు.మొత్తం మీద గొంప క్రిష్ణ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.

ముగిసిన సుపథ జ్ఞానయజ్ఞం ఉచిత వేసవి తరగతులు

లక్కవరపు కోట, జూన్ 1, ప్రభాత వార్త :

లక్క వరపు కోట మండల కేంద్రం లో మే 15 నుంచి సుపథ ఆశ్రమం లో ప్రారంభించిన ఉచిత వేసవి జ్ఞాన యజ్ఞ సంస్కార తరగతులు సోమవారం తో ముగిసాయి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం లో సుపథ వ్యవస్థాపకులు యూ వి ఏ ఎన్ రాజు మాస్టర్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు లక్కవరపుకోట గ్రామం శ్రీ సీతారామస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో 18 రోజులు పాటు సుపథ వేసవి శిక్షణా తరగతులు నిర్వహించగా ఇందులో 5 సం. నుండి 16 సం.ల విద్యార్థులు 160 మంది పాల్గొని యోగాసనములు, ప్రార్థనా శ్లోకాలు, శతక పద్యములు -భాగవత పద్యములు, తెలుగు నేర్చుకుందాం, మానవతా విలువలు, శ్రీమద్రామాయణం మొదలగు అంశములు పై తర్ఫీదు పొందినట్లు ఎల్ కోట ఆశ్రమ నిర్వాహకులు వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ తెలిపారు ముగింపు సమావేశంలో పాల్గొన్న యు. వి. ఏ. ఎన్. రాజు బి. శేషగిరిరావు ఏ. ఎస్. ప్రకాశం విద్యార్థుల ప్రతిభను పరిశీలించి బహుమతుల ప్రధానం చేసారు ఈ సందర్భంగా వ్యవస్థపకులు యూ వి ఏ ఎన్ రాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పిల్లలకు భా రతీయ సంస్కృతి సంప్రదాయం పట్ల అలాగే ధర్మ బద్దంగా మానవత్వంతో ఎలా జీవించాలో అవగాహన కల్పించి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలిచేలా తీర్చి దిద్దే ఉద్దేశంతో ఈ సుపథఆశ్రమం పని చేస్తుంది అని ఈ కార్యక్రమం ఇలా నిర్విఘ్నంగా కొనసాగేందుకు సహకరిస్తున్న శ్రీ గురు బృందం సభ్యులు పండితులకు ఉపాధ్యాయ బృందానికి రాజు మాస్టర్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు .

మలేరియా వ్యతిరేక మాసోత్సవ అవగాహన ర్యాలీ

కొత్తవలస , జూన్ 1(ప్రభాతవార్త):

వియ్యంపేట పిహెచ్సిలో సిబ్బంది, వైద్యాధికారి డా శీతల వర్మ, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మలేరియా నివారణ మసోత్సవాల అవగాహన ర్యాలీని సోమవారం నిర్వహించినట్లు ఈఓ. నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫ్రైడే డ్రై డేతో, పరిసరాలు పరిశుభ్రత మనందరి బాధ్యత అని ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పి. హెచ్. ఎన్. జగదాంబ, హెచ్. ఎస్. ఈశ్వరరావు, ఫార్మసీ ఆఫీసర్ ఆశ జ్యోతి, సీనియర్ అసిస్టెంట్ సురేష్,హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఏ.ఎన్ఎమ్స్ , ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

మంత్రి సంధ్యారాణికి బ్రహ్మరథం

పాచిపెంట, జూన్ 1, ప్రభాతవార్త

రాష్ట్ర గిరిజన మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి మోసూరు పంచాయతీ జి.కొనవలస గిరిజన మహిళలు పురుషులు పూల హారతులతో బ్రహ్మరథం పట్టి స్వాగతం పలికారు. సోమవారం మంత్రి ఎన్టీఆర్ భరోసా కింద పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆమె గిరిజన గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెకు గిరిజనులు చూపిన ఆధర అభిమానాలుకు ఫిదా అయ్యారు. ఈ సందర్భంగా ఆమె స్వయంగా పెన్షన్లను ఇంటింటికి వెళ్లి అందజేశారు.గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో అనేక సంక్షేమ పథకాలు తో పాటు అభివృద్ధి పను లు చేయుటంలో కూటమి ప్రభుత్వ ముందుందని ఆమన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గూడెపు యుగంధర్ , ఏఎంసి చైర్మన్ ముఖి సూర్యనారాయణ మండల్ టిడిపి యువత అధ్యక్షుడు చల్ల కనక బాబు ఎంపీడీవో బివిజే పాత్రో ఏఎంసి డైరెక్టర్ పూసర్ల నరసింగరావు, పాచిపెంట ఎంపీటీసీ సభ్యులు పి. ఉమా పాచిపెంట మోసూరు పిఏసిఎస్ అధ్యక్షులు ఎం ఎం రావు, సింహాచలం సాలూరు టిడిపి మండల అధ్యక్షులు ఆమదాల పరమేశ్వర రావు, సీనియర్ టిడిపి నాయకులు వై. శివ అలజంగి సీతారాం, గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ అండ్ కో బ్యాచ్‌వి సిగ్గులేని విమర్శలు : మంత్రి

సాలూరు, జూన్1, ప్రభాతవార్త :

సాలూరు మండలం దుగ్ధసాగరం గ్రామం నుంచి పుల్లేరు గుడ్డివలస ఇంకా వంగరగుడ్డివలస వరకు 4.13 కోట్ల వ్యయంతో రహదారి నిర్మాణంలో భాగంగా బీటీరోడ్డు కోసం సోమవారం మంత్రి సంధ్యారాణి చేతులు మీదుగా శంకుస్థాపన చేసారు.అనంతరం మీడియాతో మాట్లాడుతు కూటమి ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలపై వైసీపీ రాష్ట్ర ఇంకా ఇక్కడ నాయకుల మీద మండిపడ్డారు.గత వైసీపీ పాలనలో ఒక్క టీచర్ పోస్టు తీయలేదని కానీ 16వేల టీచర్ పోస్టులు ఇంకా 6వేలు కానిస్టేబుల్ అలాగే 5వేలు అంగన్వాడీ పోస్టులు తీసిన మా ప్రభుత్వంపై మాట్లాడడానికి మీకు ఏ విధమైన అర్హత లేదన్నారు.అంతేకాకుండా మీలాగా అధికారులను బెదిరించడం అలాగే ఎవరైనా విమర్శలు చేస్తే అరెస్టులు చేయడం మాకు అలవాటు లేదని ఎందుకంటే మీ ప్రభుత్వానికి మా ప్రభుత్వానికి నక్కకి నాగ లోకానికి ఉన్న తేడా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇంకా మాట్లాడుతు గిరిజన గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అలాగే గ్రామాలమధ్య అనుసంధానం చేస్తున్నామని స్పష్టం చేశారు. అంతేకాకుండా విద్య,వైద్యంఉపాధి అవకాశాలకు సులభంగా రాకపోకలు జరిగే విధంగా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి సంధ్యారాణి క్లారిటీ ఇచ్చారు.టీడీపీ నాయకులు పరమేష్,యుగంధర్, గణపతి,గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకొన్న గంగన్న దొర కోనవలస గిరిజనులు

పాచిపెంట, జూన్ 1, ప్రభాతవార్త:

మండలం మోసూరు పంచాయతీ మదురై గ్రామమైన గంగన్నదొరకొనవలస గ్రామానికి చెందిన 100 గిరిజన కుటుంబాలు మంత్రి సంధ్యారాణి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మండల టిడిపి అధ్యక్షుడు గూడెపు యుగంధర్ ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న కుటుంబాలకు మంత్రి కండువా వేసి స్వాగతించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధిని చూసి అధిక సంఖ్యలో ప్రజలు పార్టీలోకి స్వచ్ఛందంగా చేరుతున్నారని ఆమె అన్నారు. అలాగే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అదేవిధంగా మండల టిడిపి యువత అధ్యక్షుడు చల్లా కనక బాబు మాట్లాడుతూపార్టీ మరింత బలోపేతం కావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాల్లో మెరిసిన మణికంఠ

దత్తిరాజేరు, జూన్ 1 ప్రభాతవార్త :

జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాలును సోమవారం విడుదల చేశారు ఈ పరీక్షఫలితాలలో దత్తిరాజేరు మండలం వి కృష్ణాపురం గ్రామానికి చెందిన మార్పిన మణికంఠ ఓబీసీ కేటగిరిలో 335 ర్యాంకు సెంట్రల్ ఆల్ ఇండియాలో 1835 ర్యాంకు సాధించి సత్తా చాటాడు జేఈఈ మెయిన్స్ లో 99.57 పర్సంటైల్ వచ్చిందని 8 నుండి ఇంటర్ వరకు విశాఖపట్నం నారాయణ కాలేజీలో చదివి పదోతరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు 597 మార్కులు వచ్చాయని ఇంటర్.ఫలితాల్లో 1000 మార్కులకు 985 మార్కులు వచ్చాయన్నారు మంచి ర్యాంకు సాధించినందుకు కాలేజీ ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు తల్లిదండ్రులు తండ్రి శంకర్రావు తల్లి పార్వతి తమిళనాడు లో కూలి పని చేసి నన్ను చదివిస్తున్నారని మణికంఠ అన్నారు తల్లిదండ్రులు కష్టపడి చదివించడంతో వారి పడిన కష్టాన్ని చూసి మరెంత బాధ్యత పెరిగి కష్టపడి చదివానని మణికంఠ తెలిపారు కొడుకు మంచి ర్యాంకు సాధించాడని గ్రామస్తులు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు

జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో భరత్ కుమార్‌కు 79 వ ర్యాంక్

తెర్లాం, జూన్ 1, (ప్రభాత వార్త):

ఆల్ ఇండియా జేఈఈ అడ్వాన్సుడ్ ఫలితాల్లో భరత మార్ కు 79 వ ర్యాంకు సాధించాడు. ఈతను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాగాశీ గ్రామంలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రేగిడి అరుణ కుమార్ కుమారుడు భరత్ కుమార్ ర్యాంకు సాధించడం పట్ల మండలంలో పలువురు పలువురు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు . జేఈఈ అడ్వాన్సుడ్ ఫలితాల్లో సత్తా చాటిన భరత్ కుమార్ ని మండలంలో గల విద్యార్థులు యువత ఆదర్శంగా తీసుకోవాలని అతనే వలె ఉన్నత విద్యలో రాణించాలని పలువురు తమ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి మండల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

మాజీ డిసీఎం రాజన్నదొర అభిమానుల అన్నదానం

సాలూరు, జూన్1, ప్రభాతవార్త :

మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్న పుట్టినరోజు సందర్భంగా పట్టణ బంగారమ్మకాలనీ వైయస్సార్సీపి కార్యకర్తలు ఇంకా అభిమానులు అన్నదానం చేసారు. సోమవారం ఈ మేరకు వైసీపీ మహిళ నాయకురాలు రాంబాయి ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద పేషెంట్లకు ఇంకా సహాయకులకు భోజన కార్యక్రమం నిర్వహించారు.మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర పుట్టినరోజున అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.పార్టీ కార్యకర్తలు బాలి వెంకటేష్,లక్ష్మణరావు, పట్నాల శంకర్రావు,వంగపండు వంశీ, చరణ్,చందు,సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తవ్వకాలకు బ్రేకులు వేసిన కోర్టు...!

కొమరాడ , జూన్ 1, ప్రభాతవార్త :

మండలంలో కూనేరు రామభద్రపురం గ్రామ సమీపంలో త్రిలోక్ మైన్స్ కు నాగావళి నదిలో ఇసుక తవ్వకాలకు డిఎల్ఎస్సి ఇచ్చిన అనుమతుల పై హైకోర్టు స్టే మంజూరు చేసినట్లు గిరిజన సంఘం నాయకులు, మాజీ ఎంపీటీసీ బలరాం తెలిపారు. కొరిశీల గ్రామ రెవెన్యూ లోని సర్వేనెంబర్ 54- 2ఎ ,54 -2 ఈ ,54 -2 హెచ్ లలో కొండగోరి కంబ,పువ్వుల లక్ష్మి, పువ్వుల ఆదయ్య అనే రైతులకు చెందిన భూమి.ఈ రైతుల అనుమతులు లేకుండా ఆ భూములలో ఉన్న ఇసుకను తరలించుకునేందుకు త్రిలోక్ మైన్స్ అనుమతులు పొందడంతో బాధిత రైతులు జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేశారు.అయినప్పటికీ ఇసుక తవ్వకాలు యధావిధిగా జరుగుతుండడంతో హైకోర్టును ఆశ్రయించవలసి వచ్చినట్లు ఆయన చెప్పారు. హైకోర్టులో ఇసుక తవ్వకాలకు ఇచ్చిన అనుమతులను నిలుపుదల చేయాలంటూ గిరిజనులు పిటిషన్ వేయడంతో హైకోర్టు స్టే మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25

ప్రైవేటు బడి నుంచి ప్రభుత్వ బడిలో విద్యార్థులు చేరిక

గరివిడి, జూన్ 1, ప్రభాత వార్త:

మండలలోని డిఎఫ్ఎన్ ప్రాంతం, కోడూరు పంచాయతీలో విద్యాశాఖ అధికారులు ప్రత్యేక ఎన్ రోల్ మెంట్ కార్యక్రమం నిర్వహించారు. డిఎఫ్ఎన్ ప్రాంతానికి చెందిన నలుగురు ప్రైవేటు పాఠశాల విద్యార్థులను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయించారు. అలాగే కోడూరులో నలుగురు విద్యార్థులు ప్రభుత్వ బడిలో విద్యార్జన చేసేందుకు గాను వారు తల్లిదండ్రులు అంగీకారాన్ని తెలిపారు. స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్‌లో జిల్లా ఎన్రోల్మెంట్ మోనటరింగ్ అధికారి,డైట్ అధ్యాపకులు 3ఎం.మురళి,డి.శ్రీనివాసరావు, జి.సురేష్,ఎస్. ఉమామహేశ్వరరావు, మండల విద్యాశాఖాధికారి 2 డి.అప్పన్న,తొండ్రంగి క్లస్టర్ ఎన్రోల్మెంట్ టీం సభ్యులు, తొండ్రంగి ఉన్నత పాఠశాల హెచ్ ఎం ఎం. శ్రీనివాసరావు, ఎం.సూర్యనారాయణ వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు చైతన్య పరిచారు. ప్రభుత్వ బడి విద్యార్థులకు మెరుగైన విద్య నందిస్తుందని వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచనలో మార్పు రావాలన్నారు. అనుభవజ్ఞులైన, అర్హులైన ఉపాధ్యాయులు ఒక్క ప్రభుత్వ పాఠశాల సొంతమన్నారు.

భూసేకరణకు వ్యతిరేకంగా రైతుల నిరసన

భోగాపురం, జూన్ 1, ప్రభాత వార్త :

మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు రిలయన్స్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం చేపడుతున్న భూసేకరణకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. భూములు కోల్పోతున్న రైతుల తరఫున జేసీ కి వినతిపత్రం సమర్పిస్తూ తమ ఆందోళనలను వెల్లడించారు.ఈ సందర్భంగా రైతుల ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రభుత్వం భూసేకరణ చేపట్టే ముందు రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. రైతులు మాట్లాడుతూ, “మా భూములు మా జీవనాధారం. తరతరాలుగా మా కుటుంబాలు ఈ భూములపై ఆధారపడి జీవిస్తున్నాయి. ప్రస్తుతం ఐటీ డేటా సెంటర్ పార్కులు మరియు ఇతర పారిశ్రామిక ప్రాజెక్టుల కోసం మా భూములను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. మాకు ఈ ఐటీ డేటా సెంటర్ పార్కులు అవసరం లేదు. ఈ ప్రాజెక్టుల వల్ల వ్యవసాయం, పర్యావరణం, భూగర్భ జలాల స్థాయి, గ్రామీణ జీవన విధానం తీవ్రంగా దెబ్బతింటాయని ఆందోళన చెందుతున్నాం” అని పేర్కొన్నారు.అలాగే, భూసేకరణకు సంబంధించిన జీవో నెం.30ను వెంటనే రద్దు చేయాలని గ్రామ ప్రజల తరఫున ప్రభుత్వాన్ని కోరారు. రైతుల అభిప్రాయాలను గౌరవించి వ్యవసాయ భూములను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తమ సమస్యను గుర్తించి రైతులకు న్యాయం చేయాలని వినమ్రంగా కోరారు. కార్యక్రమంలో భోగాపురం మండలంలోని పలు గ్రామాల రైతులు, రైతు సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పదవీ విరమణ చేసిన ఎంపీడీవో పైడితల్లి సేవలు ఆదర్శప్రాయం

గరుగుబిల్లి, జూన్ 1, ప్రభాతవార్త:

ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదని అయితే వారు పనిచేసే సమయంలో చేసిన సేవలే చిరస్థాయిగా నిలుస్తాయని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పని చేస్తూ పదవీ విరమణ చేసిన మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి పైడితల్లిని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ఆవరణలో ఆదివారం ప్రజా ప్రతినిధులు అధికారులు ఘనం గా సన్మానించారు. ఈసందర్భంగా పదవీ విరమణ చేసిన మండల పరి షత్ అభివృద్ధి అధికారి జి. పైడితల్లికి మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తము నాయుడు, మరణాన తవిటి నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మరడాన నారాయణస్వామి, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటి నాయుడు (రాంబాబు), ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్య నారాయణ (సత్తిబాబు), గరుగుబిల్లి పిఏసిఎస్ అధ్యక్షులు పెద్దింటి పూర్ణ చంద్రరావు, చింతల మల్లినాయుడు, వేమల శ్రీనివాసరావు, గొట్టాపు తేజేశ్వరరావు, గుంట్రెడ్డి లక్ష్మీశ నాయుడు శాలువ కప్పి సత్కరించారు. కురుపాం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఈఓపిఆర్ డి. గోర్జి రమేష్ బాబు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో గ్లోబల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

రామభద్రపురం, జూన్ 1, ప్రభాత వార్త

ఈ ఏడాది జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో గ్లోబల్ వ్యూ సీబీఎస్ఈ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 2024-25 సంవత్సరంలో గ్లోబల్ వ్యూ స్కూల్లో సీబీఎస్ఈ పదో తరగతి చదివిన విద్యార్థులు మండలానికి చెందిన దుప్పలపూడి విద్యార్థి జి. భరత్ 2174వ ర్యాంకు, సాలూరుకు చెందిన కే. నవదీప్ 3986 ర్యాంకు సాధిం చారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ పోల చంద్రమోహన్, ప్రిన్సిపాల్ సంధ్య అభినందించారు.

ఈ - నారీలకు శిక్షణ కార్యక్రమం

నెల్లిమర్ల , జూన్ 1 ప్రభాతవార్త :

వెలుగు ఆధ్వర్యంలో నియమితులైన ఈ నారీలకు పలు అంశాలపై శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ నారీల విధులకు సంబంధించి ఆన్లైన్లో నమోదు చేసే విధానంపై వెలుగు ఏపిఎం సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతున్నది. మొబైలు బుక్ కీపింగ్ లో వి.ఓ.ఎ ఎంట్రీ చేసే అంశములు, మొబైలులో “మన డబ్బులు మన లెక్కలు” యాప్ ను ఎలా డౌన్లోడ్ చేయాలన్న అంశాలపై శిక్షణ ఇచ్చారు.“మన డబ్బులు మన లెక్కలు”లో వున్న సభ్యురాలి సమాచారం,సభ్యురాలి వివిధ రకాల అప్పులు, చెల్లింపులు (అంతర్గత, బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి, ‘ఉన్నతి ఇతరములు పై వివరించారు. సంఘానికి సంబంధించి వివిధ రకాల అప్పులు, చెల్లింపులు,జీవనోపాధులకు సంబందించిన ప్రాడక్ట్ రిజిస్టర్ గురించి తెలుసుకునే విధానంపై శిక్షణ ఇచ్చారు.ఫిర్యాదుల గురించి. వాయిస్ ఫిర్యాదుల గురించి ,వివిధ రకాల కార్యక్రమాలకు సంబందించిన వీడియోలు చూసుకొనుట గురించి శిక్షణ ఇచ్చారు.ప్రతి నెల ఈ - నారీ చేయవలసిన పనుల పైన శిక్షణ ఇచ్చారు.మన డబ్బులు మన లెక్కలు యాప్ ఉపయోగించే విధానము పై పి పి టి, వీడియో క్లిప్పింగ్స్ అందరు ఈ -నారీలు, అందరు సభ్యులు డౌన్ లోడ్ చేసుకుని చూడాలని శిక్షకులు తెలిపారు. సోమవారం మధుపాడ, జోగిరాజుపేట, బొప్పడాం గ్రామాల్లో ప్రారంభమైంది.

సమయపాలన పాటించని సాంకేతిక ప్రదర్శన గృహం

దత్తిరాజేరు, జూన్ 1, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో ఉన్న సాంకేతిక ప్రదర్శన గృహ కార్యాలయం సమయపాలన పాటించడం లేదని గృహ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎప్పుడు కార్యాలయానికి వచ్చిన అధికారులు ఉండడం లేదని గ్రామాల్లో గుసగుసలు సోమవారం ఉదయం 10:30 దాటుతున్న కార్యాలయం తాళాలు వేసే ఉన్నాయన్నారు.హౌసింగ్ ఏఈ కి వివాహం సందర్భంగా సెలవు పెట్టారని నేను ఫీల్డ్ వెళ్లి వచ్చానని వర్క్ ఇన్స్పెక్టర్ సత్యారావు తెలిపారు గృహ నిర్మాణాలు పూర్తియా రెండు సంవత్సరాలు దాటుతున్న కనీసం ఒక్క పైసా కూడా బిల్ ఇవ్వలేదని బాధితులు లబోదిబోమంటున్నారు ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసి తాసిల్దార్ తో పొజిషన్ పట్టా కూడా ఇచ్చారని అప్పు చేసి ఇల్లు పూర్తి చేసాం కానీ ప్రభుత్వం ఒక దఫా అయిన బిల్లు ఇవ్వలేదని బాధితులు కోట గణపతి సుంకరి త్రినాధ సైలాడ సింహాచలం ఇల్లు బిల్లులు అవ్వని బాధితులు చాలా గ్రామాల్లో ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తయి గృహాలకు బిల్లు మంజూరు చేయాలని బాధితులుకోరుతున్నారు.

నేడు జిల్లాలో రాష్ట్ర ఎస్‌సి కమిషన్ గౌరవ సభ్యుల పర్యటన

విజయనగరం, జూన్ 1,ప్రభాతవార్త :

రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ గౌరవ సభ్యులు శ్రీ రావాడ సీతరాం జూన్ 2, 3 తేదీలలో విజయనగరం జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. కొత్తవలస మండలం సంతపాలెం గ్రామం భోగాపురం మండలం చెరుకుపల్లి గ్రామం, గంట్యాడ మండలం కొండ తామరాపల్లి గ్రామం లకు చెందిన ఎస్సీ రైతులు తమ భూములకు సంబంధించి ఎందర్కోంటున్న ఆక్రమణలు మరియు రీ సర్వే వంటి సమస్యలపై వాస్తవాలను తెలుసుకునేందుకు కమీషన్ సభ్యులు స్వయంగా పర్యటించి, క్షేత్ర సాయిలో ఎస్.సి. కమీషన్ విచారణ చేయనున్నదని కలక్టరు తెలిపారు.

2-6Pg9exHMNWJQE.qxd OK:2-6Pg9exHMNWJQE.qxd 1/1/02 7:46 AM Page 1

డిసిపల్లిలో పెన్షన్లు పంపిణీ చేస్తున్న మంత్రి ఆనం

డిసిపల్లిలో మంత్రి ఆనం పెన్షన్ల పంపిణి

మర్రిపాడు (నెల్లూరు), జూన్ 1 ప్రభాతవార్త: ప్రతి నెల 1వ తేదీ రాష్ట్రంలో పింఛన్ల పండుగగా మారిపోయిందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మర్రిపాడు మండలం డిసిపల్లి గ్రామంలో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్ల లబ్ధిదారుల ఇంటివద్దకు వెళ్ళి మంత్రి ఆనం పంపిణీ చేశారు. పండుగ వాతావరణంలో సాగిన కార్యక్రమంలో మంత్రి స్వయంగా లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్ళి పెన్షన్లు అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందనే భరోసా కల్పించేందుకు ప్రతి నెల ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్ళి పెన్షన్లు పంపిణీ విధానంపై లబ్ధిదారులు పూర్తి సంతృప్తి వ్యక్తంచేస్తున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ డి.గంగాధర్, జనరల్ సెక్రటరీ బి.వెంకటనారాయణరెడ్డి, భీమవరం పిఎసిఎస్ అధ్యక్షుడు యర్రమల చిన్నారెడ్డి, డిఆర్‌డిఎ పిడి నాగరాజ కుమారి, ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావని, మర్రిపాడు మండల ఐకెపి ఎపిఎం బుజ్జమ్మ, సిసి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇటు సంక్షేమం.. అటు అభివృద్ధి

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

కొడవలూరు (నెల్లూరు), జూన్ 1 ప్రభాతవార్త: కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలోని చంద్రబాబు నాయుడు కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న పైప్‌లైన్ పనులకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతోందన్నారు. మెగా డిఎస్సీని పారదర్శకంగా నిర్వహించి అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించామని, ప్రస్తుతం వారు ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్నారని చెప్పారు. డిఎస్సీ నిర్వహణపై వైఎస్సార్సీపీ నాయకులు అనవసర విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలపార్టీ అధ్యక్షుడు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, తహాశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, ఎంపిడిఒ వెంకట సుబ్బారావు, తువ్వర ప్రవీణ్ కుమార్, కరకటి మల్లికార్జున్, మంది రమణారెడ్డి, మయూరి సిద్ధార్థ, బండి కిరణ్‌కుమార్, బాబి యోగానంద రెడ్డి, గరికపాటి రాజేంద్ర, బండి ప్రవీణ్‌కుమార్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పొగాకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

పొగాకు బేళ్ళను పరిశీలిస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

మర్రిపాడు (నెల్లూరు), జూన్ 1 ప్రభాతవార్త: పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ధరల సమస్యలు, మార్కెటింగ్ ఇబ్బందులు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మర్రిపాడు మండలం డిసిపల్లి పొగాకు వేలం కేంద్రాన్ని స్థానిక రైతులతో కలిసి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సందర్శించారు. రైతుల సమస్యలను తెలుసుకున్నారు.
పొగాకు రైతు లందరూ తమ ఇబ్బందులను మంత్రికి వివరించి గిట్టుబాటు ధర కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా మంత్రి ఆనం మాట్లా డుతూ పొగాకు రైతుల సమస్యలను ముఖ్య మంత్రి, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. ఇప్పటికే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ వ్రాసినట్లు తెలిపారు. త్వరలో ఢిల్లీలో జరిగే సమావేశాల్లో పాల్గొని రైతుల సమస్యలను నేరుగా కేంద్ర ప్రభుత్వానికి వివరిస్తామన్నారు.
పొగాకు కొనుగోళ్ళలో రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని కంపెనీలను కోరుతామన్నారు.
పొగాకు బోర్డు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రైతుల సమస్యలపై చర్చిస్తామన్నారు.
పొగాకు నిల్వ, మార్కెటింగ్, ధరల స్థిరీకరణ అంశాలపై సమగ్ర నివేదిక రూపొం దించి ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. రైతులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం తరపున అన్ని విధాల కృషి చేసి మంచి ధర కల్పించి రైతులు నష్టపోకుండా ఆదుకుంటామని మంత్రి ఆనం రామానారాయణరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎఎంసి చైర్మెన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు, పొగాకు బోర్డు ఎఎస్ ఎం.సునీల్ కుమార్, పొగాకు రైతు సంఘాల ప్రతినిధులు, రైతులు, వేలం కేంద్ర నిర్వహణాధికారి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజధాని అమరావతి కోసం పెదమద్దూరులో 12 మంది రైతుల భూముల అప్పగింత

విజయవాడ, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి రైతులు మరోసారి తమ అంకితభావాన్ని చాటారు. పెదమద్దూరు గ్రామానికి చెందిన 12 మంది రైతులు స్వచ్ఛందంగా మొత్తం 11.34 ఎకరాల భూమిని రాజధాని అభివృద్ధి కోసం సోమవారం సీఆర్డీఏ అధికారులకు అప్పగించారు. భూములు సమర్పించిన రైతుల్లో ఈసంపాటి వేణుగోపాలాచార్యులు 4.07 ఎకరాలు, మేకా సుష్మ 1.90 ఎకరాలు, బొంత వీరయ్య 2.05 ఎకరాలు, గుమ్మ మోనిక 0.72 ఎకరాలు, నల్లిబోయిన వీరయ్య 0.50 ఎకరాలు, జాస్తి వెంకటేశ్వరరావు 0.48 ఎకరాలు, వడ్లమూడి వెంకట్రావు 0.34 ఎకరాలు, రాయపూడి శ్రీహరి 0.24 ఎకరాలు, మీసాల జనార్ధన్ 0.24 ఎకరాలు తదితర రైతులు ఉన్నారు. పెదమద్దూరు సీఆర్డీఏ యూనిట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రైతులు తమ భూమి సమర్పణకు సంబంధించిన అంగీకార పత్రాలను సిఆర్‌డిఎ డిప్యూటీ కలెక్టర్లు రత్నకుమార్, ఎన్. యేసు రత్నంకు అందజేశారు. అనంతరం అధికారులు భూ సమీకరణ ప్రక్రియలో భాగంగా ఫారం2 పత్రాలను అందజేసి రసీదులను జారీ చేశారు.
ఈ సందర్భంగా రైతు మేకా సుష్మ, వేణుగోపాలచార్యులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి, అమరావతి నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన నాయకత్వంపై పూర్తి విశ్వాసం ఉందని, అమరావతి ప్రపంచస్థాయి రాజధానిగా రూపుదిద్దుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ, భూ సమీకరణలో భాగంగా రైతులకు ఎకరానికి రూ.40 వేల కౌలు జమ అయ్యేలా సీఆర్డీఏ అధికారులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పురపాలక శాఖ మంత్రి నారాయణతో నిరంతరం చర్చలు జరిపి కృషి చేసిన స్థానిక శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాజధాని అమరావతి నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భూములు ఇవ్వటం రాష్ట్రాభివృద్ధిపై వారి నమ్మకానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రైతుల సహకారంతో అమరావతి నిర్మాణం మరింత వేగవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌డిఎ డిప్యూటీ కలెక్టర్లు రత్నకుమార్, ఎన్.యేసు రత్నం, పెదమద్దూరు గ్రామ టిడిపి అధ్యక్షులు పొదిలె శ్రీనివాసరావు, తాడికొండ మాజీ ఎంపిడిఒ మేకా సుబ్బారావు, ఎన్. సాంబశివరావు, సిఆర్‌డిఎ అధికారులు, సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మెగా డిఎస్సీలో అక్రమాలు.. రద్దు చేయాలి

- జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట వైసిపి ధర్నాలు

విజయవాడ, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: మెగా డిఎస్సీలో అక్రమాలు జరిగాయని పేర్కొంటూ రాష్ట్రవ్యాప్తంగా వైసిపి విభజన విభాగం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించారు. వైసిపి ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రకటించిన డిఎస్సీ నిర్వహించకుండా రద్దు చేసి మెగా డిఎస్సీ అంటూ చంద్రబాబు ప్రభుత్వం నిరుద్యోగ ఉపాధ్యాయులను మోసగించిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన డిఎస్సీలో అన్ని అక్రమాలేనన్నారు. క్రీడా కోటాలో అర్హత లేని వారికి ఉద్యోగాలు ఇచ్చారని వైసిపి యువజన నాయకులు ఆరోపించారు. ఈ అంశంపై ఆయా జిల్లా కలెక్టరేట్‌లో విజ్ఞాపన పత్రాలు అందజేసారు.

లింగ నిర్ధారణ పరీక్షల కేసులో మరో ఇద్దరు అరెస్టు

బంగారుపాళ్యం(చిత్తూరు జిల్లా), జూన్ 1 ప్రభాతవార్త: లింగ నిర్ధారణ కేసులో మరో ఇద్దరు నిందితులను పోలీసులు సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న ముఠాపై పోలీసులు దాడి చేసి నలుగురిని అరెస్టు చేయగా మరో ఇద్దరు పరారు అయ్యారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన చిత్తూరు మిట్టూరుకు చెందిన బి.సుధాకర్‌రెడ్డి, కెజి సత్రంకు చెంది నాగరాజులను సోమవారం అరెస్టు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ కత్తి నరసింహులు తెలిపారు. ముఠాగా ఏర్పడిన సభ్యులు గుట్టు చప్పుడు కాకుండా రాగిమానుపెంట పంచాయతీ చంద్రశేఖరపురం గ్రామ సమీపంలోని ఓ మామిడి తోటలో నిర్మాణంలో వున్న నివాస గృహంలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తు పట్టుబడ్డారు. ఈ కేసులో ఇప్పటికే చిత్తూరు నగరానికి చెందిన బి.పద్మావతి, చిత్తూరు ఎస్టేట్‌కు చెందిన జ్యోతి, కెజి సత్రంకు చెందిన ఆటోడ్రైవర్ జ్యోతీష్, బిఎల్ కండ్రిగ గ్రామంకు చెందిన పవన్‌కుమార్‌లను అరెస్టు చేయడం జరిగిందన్నారు. పరారీలో వున్న ప్రధాన నిందితుడు సుధాకర్‌రెడ్డి, నాగరాజులను సోమవారం కాటప్పగారిపల్లి బస్టాప్ వద్ద అరెస్టు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్ఐ ప్రసాద్, హెడ్‌కానిస్టేబుల్ రెడ్డప్ప ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట దివ్యాంగురాలు ఆత్మహత్యాయత్నం

- అర్హత ఉన్నప్పటికీ ఎఎన్ఎం ఉద్యోగం ఇవ్వలేదని మనస్తాపం

చిత్తూరు, జూన్ 1 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా వైద్యఆరోగ్యశాఖలో తనకు అర్హత వున్నప్పటికీ ఉద్యోగం ఇవ్వకుండా వైద్యశాఖ అధికారులు వేధిస్తున్నారని మనస్థాపం చెందిన ఓ దివ్యాంగురాలు సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరై ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరిస్తున్న సమయంలో కిరోసిన్ క్యాను పట్టుకొని ఓ దివ్యాంగురాలైన మహిళ అక్కడికి వచ్చింది. అలా వచ్చిన మహిళ తన శరీరంపై కిరోసిన్ పోసుకోవడంతో అక్కడే సొమ్మసిల్లి పడిపోయింది. అప్పటికే అక్కడికి చేరుకున్న పోలీసులను ఆమె నుండి కిరోసిన్ క్యాన్‌ను లాక్కొని ఆమెను చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఆర్ పురం మండలం ఉప్పరపల్లి గ్రామంకు చెందిన మనెమ్మ శ్రీకాకుళం జిల్లాకు చెందిన మహిళ. ఈమె ఎస్ఆర్ పురం మండలం ఉప్పరపల్లి గ్రామంకు చెందిన మహేష్ అనే వ్యక్తిని ప్రేమించి పెళ్ళి చేసుకుంది. ఈ క్రమంలో ఆమె వైద్య ఆరోగ్యశాఖలో నాన్ లోకల్ కేటగిరిలో ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకుంది. అయితే తనకు రావాల్సిన ఉద్యోగంను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఇతరులకు ఇచ్చి తనకు తీరని అన్యాయం చేశారని, తాను ఉద్యోగం కోసం పలుమార్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం చుట్టూ ప్రదిక్షిణలు చేసినా తనను ఎవరు పట్టించుకోవడం లేదని ఆమె వాపోయారు. తనకు ఉద్యోగానికి అన్ని అర్హతలు వున్నప్పటికీ వైద్య శాఖ అధికారులు ఇవ్వకపోవడంతో మనస్థాపం చెంది తాను ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డానని ఇకనైనా వైద్యశాఖ అధికారులకు తనకు న్యాయం చేసేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

జెఇఇ అడ్వాన్స్డ్ 2026 ఫలితాలలో ఆలిండియా 100లోపు 9 ర్యాంకులతో భాష్యం

జాతీయ స్థాయి ఓపెన్ కేటగిరి ర్యాంకులతో అగ్రస్థానంలో భాష్యం

గుంటూరు, జూన్ 1 ప్రభాతవార్త: జెఇఇ అడ్వాన్స్డ్ 2026 ఫలితాలలో భాష్యం ఐఐటి జెఇఇ అకాడమీ విద్యార్థులు ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులతో సంచలనం సృష్టించారని భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. సోమవారం విడుదలైన ఫలితాలలో భాష్యం ఐఐటి జెఇఇ అకాడమీ విద్యార్థి వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ఓపెన్ కేటగిరిలో అలిండియా 34వ ర్యాంకు సాధించి జాతీయ స్థాయిలో విజయకేతనం ఎగురవేశారన్నారు. ప్రవీణ్ కుమార్ రెడ్డి 6వ తరగతి నుండి భాష్యం ఐఐటి ఫౌండేషన్ తో ఈ ఘన విజయాన్ని కైవసం చేసుకున్నట్లు రామకృష్ణ తెలిపారు. అదేవిధంగా వివిధ కేటగిరిలలో జె. చాము వర్షిత్ ఆలిండియా 3వ ర్యాంకు, సిహెచ్. సాహిల్ ఆలిండియా 6వ ర్యాంకు, డి.పవన్ ఆలిండియా 16వ ర్యాంకు, కె.రామకృష్ణారెడ్డి ఆలిండియా 23వ ర్యాంకు, వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆలిండియా 34వ ర్యాంకు, హాఫీజ్ నూర్ బాషా ఆలిండియా 42వ ర్యాంకు, వై.ప్రవచన ఆలిండియా 54వ ర్యాంకు, ఆర్.బాలానాయక్ ఆలిండియా 76వ ర్యాంకు, సిహెచ్.వెంకట నాగపవన్ ఆలిండియా 82వ ర్యాంకు వంటి 100లోపు 9 ఆలిండియా ర్యాంకులు, 200లోపు 21 ర్యాంకులు, 500లోపు 53 ర్యాంకులు, 1000లోపు 93 ర్యాంకులు, 2000లోపు 126 ర్యాంకులు మరియు 5000లోపు 235 ఆలిండియా ర్యాంకులు సాధించడంతో పాటు ఐఐటి సెలెక్షన్స్‌లో ఆలిండియా అల్ టైం ది బెస్ట్‌గా నిలిచిందన్నారు. అన్ని పోటీ పరీక్షా ఫలితాలలో ఆల్ రౌండర్స్ గా నిలుస్తున్న భాష్యం ఐఐటి అకాడమీ విద్యార్థులను చూస్తే గర్వంగా ఉందని, ఈ అద్భుత ఫలితాలకు పక్కా ప్రణాళికతో కూడిన మా భాష్యం ఐఐటి ఫౌండేషన్ కరిక్యులమే ముఖ్య కారణమన్నారు. ఇటీవల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ జెఇఇ మెయిన్స్‌లో ఓపెన్ కేటగిరిలో 100 పర్సంటైల్‌తో పాటు ఆలిండియా 11వ ర్యాంకు సాధించిన టి.దుర్గా సుప్రభాత్‌కు రూ.10 లక్షల చొప్పున ఉన్నత చదువు నిమిత్తం నగదు ప్రోత్సాహక చెక్కును అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులను ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్, భాష్యం ఐఐటి ప్రోగ్రామర్ ఆనందకుమార్‌లు అభినందించారు.

ఇఎపిసెట్ ఫలితాలు వాయిదా

విజయవాడ, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశం కల్పించే ఏపీ ఈఏపీసెట్ ఫలితాలపై కీలక ప్రకటన వెలువడింది. జూన్ మూడో వారంలో ఫలితాలు వెల్లడించేందుకు అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇప్పటికే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ ఫలితాల కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో రిజల్ట్స్ వాయిదా పడటంతో మరికొంత కాలం ఎదురుచూడక తప్పేలా లేదు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఏపీ ఈఏపీసెట్ 2026 ఫలితాలు జూన్ 1న విడుదల చేస్తామని గతంలో ప్రకటించారు. కానీ తాజా సమాచారం ప్రకారం జూన్ మూడో వారంలో ఈ ఫలితాలు వెలువడనున్నాయి. ఇంటర్మీడియట్ ఇంప్రూవ్‌మెంట్, సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ. ఆంధ్రప్రదేశ్ ప్రవేశ పరీక్షల నిబంధనల ప్రకారం, ఈఏపీసెట్ ర్యాంకును కేటాయించేటప్పుడు కేవలం ప్రవేశ పరీక్ష మార్కులను మాత్రమే కాకుండా, ఇంటర్మీడియట్‌లో వచ్చిన మార్కులకు 25 శాతం వెయిటేజీ కేటాయిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ఇంప్రూవ్‌మెంట్, సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతున్నాయి. వీటి ఫలితాలు రాకుండా ఈఏపీసెట్ ర్యాంకులు ప్రకటిస్తే.. ఇంప్రూవ్‌మెంట్ రాసే లక్షలాది మంది విద్యార్థులకు ఈ ర్యాంకుల కేటాయింపులో అన్యాయం జరుగుతుందని భావించిన అధికారులు ఫలితాల విడుదలను వాయిదా వేశారు. ఒకవేళ ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 1న ఫలితాలు ప్రకటిస్తే, ఇంప్రూవ్‌మెంట్, సప్లిమెంటరీ ఫలితాల తర్వాత మార్కులు పెరిగితే ప్రస్తుతం విద్యార్థులకు కేటాయించిన ర్యాంకుల్లో భారీ మార్పులు చోటుచేసుకుంటాయి. ఇదే జరిగితే కౌన్సెలింగ్ ప్రక్రియలో తీవ్ర గందరగోళం తలెత్తుతుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకున్న ఉన్నత విద్యామండలి అధికారులు.. విద్యార్థులలో ఎవరికీ అన్యాయం జరగకుండా, సమానంగా, పారదర్శకంగా అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈఏపీసెట్ ఫలితాల విడుదలను వాయిదా వేశారు. ప్రభుత్వం ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదలయ్యాకే ఈఏపీసెట్ ర్యాంకులను వెల్లడించాలని నిర్ణయించింది.

జెఇఇ అడ్వాన్స్డ్- 2026లో డాక్టర్ కెకెఆర్ గౌతమ్ పూర్వ విద్యార్థికి ఆలిండియా 9వ ర్యాంకు

హైదరాబాద్, జూన్ 1 ప్రభాతవార్త: ఐఐటి జెఇఇ అడ్వాన్స్డ్- 2026లో డాక్టర్ కెకెఆర్ గౌతమ్ పూర్వ విద్యార్థికి ఆలిండియా 9వ ర్యాంకు సాధించాడు. సోమవారం విడుదలైన జెఇఇ అడ్వాన్స్డ్- 2026 పోటీ పరీక్ష ఫలితాలలో డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు వివిధ కేటగిరీలలో మొదటి 100లోపు 16 ర్యాంకులు సాధించారు. ఆలిండియా ఓపెన్ కేటగిరిలో పసల మోహిత్ 26వ ర్యాంకు, బిజ్జం వెంకట చంద్రశేఖర్ రెడ్డి 38వ ర్యాంకు, చిన్న పవన్ తేజ 56వ ర్యాంకులతో పాటు 9, 22, 22, 24, 26, 31, 35, 38, 46, 49, 55, 56, 74, 79, 80, 80 సాధించారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి సంస్థ యాజమాన్యం అభినందనలు తెలిపింది.

జెఇఇ అడ్వాన్స్‌డ్ 2026 ఫలితాల్లో ఆలిండియా టాప్ 20లో 6 ర్యాంక్‌లతో నారాయణ డామినేషన్!

హైదరాబాద్, జూన్ 1 ప్రభాతవార్త: సోమవారం ప్రకటించిన జెఇఇ అడ్వాన్స్‌డ్-2026 ఫలితాలలో నారాయణ విద్యార్థులు టాప్ ర్యాంకులతో మరోసారి సత్తాచాటారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో కుచి సందీప్ 5 వ ర్యాంక్, మను పరమేశ్వరన్ 13 వ ర్యాంకు, ప్రిన్స్ చౌదరి 14 వ ర్యాంక్, వెల్దుర్తి హర్షిత్ 15 వ ర్యాంక్, తనయ్ అగర్వాల్ 16 వ ర్యాంకు, అనీష్ ముప్పాల 20వ ర్యాంక్‌తో టాప్ 20 ర్యాంకుల్లో 6 ర్యాంకులు నారాయణ కైవశం చేసుకుంది. అలాగే ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 22, 23, 24, 27, 35, 39, 41, 44, 51, 54, 57, 58, 60, 61, 63, 71, 72, 75, 78, 79, 80, 83, 84, 89, 98, 99, 100 100 5 35, 500 5 133 ర్యాంకులు, 1000 లోపు 217 ర్యాంకులు నారాయణ విద్యార్థులు కైవసం చేసుకున్నారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూర నారాయణ, పి. శరణి నారాయణ తెలిపారు. అలాగే ఆలిండియా అన్ని కేటగిరీల్లో ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 2, 4, 5, 6, 6, 7, 9 వంటి 10లోపు 16 ర్యాంకులు, 50లోపు 69 ర్యాంకులు, 100లోపు 147, 500లోపు 540, 100లోపు 894 ర్యాంకులను కైవసం చేసుకుని ఐఐటి ఆశయాలను సాకారం చేయటంలో వేరెవ్వరూ నారాయణకు సాటిలేరని, సాటిరారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా దాదాపు 190000 మందికి పైగా విద్యార్థులు పోటీపడిన ఈ పరీక్షా ఫలితాలలో అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మ్రోగించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.సింధూర నారాయణ మాట్లాడుతూ ఈ అద్భుతమైన విజయానికి కుచి సందీప్ నాయకత్వం వహించాడని పేర్కొన్నారు. కుచి సందీప్ ఓపెన్ కేటగిరీలో ఆల్ ఇండియా 5వ ర్యాంక్ సాధించాడని తెలిపారు. హైదరాబాద్‌కి చెందిన సందీప్, నారాయణ స్కూల్స్‌లో 10వ తరగతి, నారాయణ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివినట్లు చెప్పారు. అతను ఒలింపియాడ్ స్వర్ణ పతక విజేత కూడా. అంతర్జాతీయ రసాయన శాస్త్ర ఒలింపియాడ్ 2025లో స్వర్ణ పతకం గెలిచి దేశానికి గర్వకారణంగా నిలిచాడు. ఇప్పుడు ఉజ్బెకిస్తాన్‌లో జరగనున్న అంతర్జాతీయ రసాయన శాస్త్ర ఒలింపియాడ్ 2026లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడానికి మరోసారి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.
నారాయణలో అనితర సాధ్యమైన శిక్షణ, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్‌లు, మైక్రోషెడ్యూల్, బెస్ట్ స్టడీమెటీరియల్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్, టాప్ ఫ్యాకల్టీతోనే ఇంతటి ఘనవిజయానికి కారణాలని తెలిపారు.
8వ తరగతి నుండే జేఈఈకి అవసరమైన శిక్షణ అందించటం తోపాటు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తా మన్నారు. ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లోనూ నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. పరీక్షల్లో ఎలాంటి క్లిష్టమైన ప్రశ్నలు వచ్చిన తక్కువ సమయంలో సరైన సమాధానం గుర్తించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నా మన్నారు.
డైరెక్టర్ శరణి నారాయణ మాట్లాడుతూ ఎన్‌లెర్న్ యాప్ ద్వారా ఛాప్టర్ వైజ్ ప్రాక్టీస్ టెస్టులు, ఆన్‌లైన్ మాక్ టెస్టులు నిర్వహించటం వల్లనే నారాయణ విద్యార్థులు ఇంతటి ప్రతిభాపాటవాలను ప్రదర్శించగలిగారని తెలిపారు. ఈ విధానాల వల్లే తెలుగు రాష్ట్రాల నుండి అత్యధిక విద్యార్థులు, జాతీయస్థాయిలో నారాయణ నుండి ఎక్కువ మంది విద్యార్థులు ఐఐటిల్లోకి ప్రవేశిస్తున్నట్లు పేర్కొన్నారు. టాప్ ర్యాంకులు సాధించిన వారికి అత్యధిక సంఖ్యలో నారాయణ స్కూల్స్ చదివిన విద్యార్థులే ఉన్నారన్నారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పునీత్ కొత్తప అభినందనలు తెలిపారు.

జెఇఇ అడ్వాన్స్‌డ్ 2026లో తిరుగులేని శక్తిగా శ్రీచైతన్య

హైదరాబాద్, జూన్ 1 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 పరీక్షలో శ్రీచైతన్య విద్యాసంస్థలు మరోసారి తమ అపూర్వ ప్రతిభను చాటుకున్నాయి. సోమవారం విడుదలైన జెఇఇ అడ్వాన్స్‌డ్- 2026 ఫలితాల్లో సౌతిండియా నెం.1 శ్రీచైతన్యయే. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 4వ ర్యాంక్ మోహిత్ ఎస్ఎస్, తెలంగాణ బెస్ట్ ర్యాంక్ శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థిదే. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 9వ ర్యాంక్ ఎం నాగ సహర్ష, ఆంధ్రప్రదేశ్ బెస్ట్ ర్యాంక్ శ్రీచైతన్య విద్యార్థిదే. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 10వ ర్యాంక్ దర్శ్ సిక్కాతోపాటు టాప్10లోపు 3 ర్యాంకులు. టాప్100లోపు 4, 9, 10, 17. 21, 26, 28, 30, 31, 36, 37, 38, 40, 41, 44, 45, 52, 56, 59, 62, 64, 66, 67, 72, 73, 74, , 79, 81, 87, 91, 92, 93, 95, 98, 99 ర్యాంకులతో టాప్ 100లో 35కు పైగా ర్యాంకులు, అలాగే టాప్ 1000లో 196కు పైగా ర్యాంకులు సాధించి తమ ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించారు. ఇదే విజయ పరంపరను కొనసాగిస్తూ, జెఇఇ మెయిన్ 2026లో కూడా శ్రీచైతన్య విద్యార్థులు 300/300 పరిపూర్ణ మార్కులతో రెండు ఆలిండియా ఫస్ట్ ర్యాంకులను సాధించారు. అదేవిధంగా టాప్ 100లో 27 ర్యాంకులు, టాప్ 1000లో 166 ర్యాంకులు సాధించి అసాధారణ ప్రతిభను కనబరిచారు. ఈ అద్భుత విజయాల సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకాడెమిక్ డైరెక్టర్ సిఇఒ సుష్మ బొప్పన విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, పరిపాలనా సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "శ్రీచైతన్యలో అమలు చేస్తున్న వినూత్నమైన పరిశోధనాధారిత శాస్త్రీయ విద్యా కార్యక్రమాలు, అత్యున్నత స్థాయి అకాడెమిక్ ప్రణాళికలు, విద్యార్థుల కృషి, అధ్యాపకుల అంకితభావం, పరిపాలనా బృందం సమిష్టి కృషి ఫలితంగానే ఈ అద్భుత విజయాలు సాధ్యమయ్యాయి.
జెఇఇ మెయిన్, జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో వరుసగా సాధిస్తున్న ఈ అసాధారణ ఫలితాలు మా విద్యా విధానాల ప్రభావాన్ని, నాణ్యతను, నిరంతర శ్రేష్ఠత సాధనను ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. ఐఐటీ మద్రాస్ జోన్‌లో టాప్ 500 లోపు 50 పైగా ర్యాంకులు శ్రీ చైతన్యనే కైవశం చేసుకుందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. భారతదేశంలో ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల రంగంలో శ్రీచైతన్య మరోసారి తన అగ్రస్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ, అత్యుత్తమ ఫలితాలతో విజయపథంలో ముందుకు సాగుతోందని ఆమె తెలిపారు.

జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో రెసోనెన్స్ విజయ కేతనం

వందలాది మంది విద్యార్థులకు ఐఐటీ సీట్లు

హైదరాబాద్, జూన్ 1 ప్రభాతవార్త: జెఇఇ అడ్వాన్స్‌డ్- 2026 ఫలితాలలో రెసోనెన్స్ జూనియర్ కాలేజీలు విజయ కేతనం ఎగురవేశాయి. ఓపెన్, ఇతర కేటగిరీలలో పదిహేడు మంది విద్యార్థులు వెయ్యి లోపు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. రెసోనెన్స్ వివిధ క్యాంపస్‌ల నుంచి 185 మందికి పైగా విద్యార్థులు దేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటీలలో ప్రవేశాలు పొందనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెసోనెన్స్ విద్యా సంస్థల డైరెక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో తమ విద్యార్థుల ప్రదర్శన అద్భుతమన్నారు. ఇది వారి కష్టాన్ని, సబ్జెక్టుపై ఉన్న స్పష్టతను, రాణించాలన్న పట్టుదలను ప్రతిబింబిస్తుందన్నారు. ఈ విజయానికి కారణమైన ప్రతి విద్యార్థికి అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లో ఉన్న ఫ్యాకల్టీ, అకడమిక్ బృందాలు విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, ప్రాక్టీస్, ప్రేరణను అందించాయన్నారు. భవిష్యత్తు ఐఐటియన్లను తీర్చిదిద్దేలా ప్రయాణాన్ని కొనసాగించడానికి ఈ ఫలితాలు మాకు మరింత స్ఫూర్తిని ఇచ్చాయన్నారు. జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాలలో మరొక విజయవంతమైన సంవత్సరంతో, ఐఐటీ జెఇఇ కోచింగ్‌లో అగ్రగామి సంస్థలలో ఒకటిగా తన ఖ్యాతిని మరింత బలోపేతం చేసిందన్నారు. ఓపెన్ కేటగిరీ, వెయ్యి లోపు టాప్ ర్యాంకర్లు అభినవ్ చిట్టూరి 11వ ర్యాంకు, గంటా ప్రవేష్ 94వ ర్యాంకు, సపవత్ పావన సమీక్ష 105వ ర్యాంకు, శెట్టిపల్లి అన్వితరెడ్డి 190వ ర్యాంకు, చీర మనస్విని 273వ ర్యాంకు, బదావత్ అక్షిత్ 315వ ర్యాంకు, బోర్నెల్ హర్షిత్ కుమార్ 397వ ర్యాంకు, బునేటి ఆదిత్యరెడ్డి 435వ ర్యాంకు, పవార్ కరణ్ పాండు 602వ ర్యాంకు, ఆదిత్య కృష్ణ వర్రే 790వ ర్యాంకు, మంద సాత్విక్ 803వ ర్యాంకు, తిష్య ఈశ్వర్ కొంకటి 804వ ర్యాంకు, సమృద్ధ్ భట్టాచార్య 889వ ర్యాంకు, రేవంత్ వంగాల 956వ ర్యాంకు, ప్రేమ్ కుమార్ కే 959వ ర్యాంకు, బోడ ప్రీతం 960వ ర్యాంకు, సాకేత్ రెడ్డి బొమ్మడి 990వ ర్యాంకు.